జనం గుండె చప్పుడు


# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || గురువారం 01, ఆగస్టు 2024 || ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం

## దళితులకు ఆర్థిక భరోసా కల్పించాలి

- ఆ దిశగా కార్యక్రమాలు రూపొందించండి
- అధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశం



అమరావతి,మహానాడు:
ఆర్థికంగా అత్యంత వెనకబడి ఉండే దళిత వర్గాలకు ఆర్థిక భద్రత కల్పించే కార్యక్రమాలు రూపొందించాలని అధికారులను ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. అత్యంత పేదరికంతో ఉండే ఈ వర్గానికి మళ్లీ ఊతంగా నిలవాల్సిన అవసరముందని.. వారికి పేదరికం నుంచి బయటపడేందుకు అవసరమైన కార్యక్రమాలను తయారుచేయాలని సూచించారు.

విద్య, ఉపాధి అవకాశాల ద్వారా వారి జీవితాల్లో మార్పులు మిగతా.. 2లో






# కుప్ప(o)కూలిన వైసీపీ

- కుప్పంలో వైసీపీ జెండా పీకేశారు!
- హోటల్ మారిన వైసీపీ ఆఫీస్
- టీడీపీలో చేరిన వైసీపీ కౌన్సిలర్లు, ఎంపీటీసీలు
- మరో వారంలో కుప్పంలో వైసీపీ దుకాణం బంద్
- పత్తాలేని వైసీపీ ఎమ్మెల్సీ భరత్
- కేసుల పంచాయితీలో పెద్దిరెడ్డి
- అధికారంలో ఉండగా రెచ్చిపోయిన పెద్దిరెడ్డి, భరత్
- బాబు సహా నేతలపై కేసుల పరంపర
- టీడీపీ నేతల వ్యాపారాలు స్వాధీనం
- ఇప్పుడు కుప్పంలో ఫ్యాను ఉక్కిరిబిక్కిరి
- భువనేశ్వరి పర్యటనతో కుప్పకూలిన వైసీపీ

(మార్తి సుబ్రహ్మణ్యం)



అధికారంలో ఉండగా వైనాట్ 175?.. వైనాట్ కుప్పం? నినాదంతో హోరెత్తించిన వైసీపీ, ఇప్పుడు కుప్పంలో కుప్పకూలి పోయింది. ఎంతగా అంటే.. చివరాఖరకు నియోజకవర్గ పార్టీ ఆఫీసు కూడా ఎత్తేసి, హోటల్ పెట్టుకునేంతలా! ఎన్నికల్లో ఓటమి తర్వాత, చెట్టుకొకరు పుట్టకొకరుగా మారిన కుప్పం వైసీపీని పట్టించుకునే దిక్కులేకుండా పోయింది.

మొన్నటివరకూ టీడీపీ అధినేత, కుప్పం ఎమ్మెల్యే చంద్రబాబు నాయుడుపై తొడగొట్టి సవాళ్లు విసిరిన ఎమ్మెల్సీ భరత్ పత్తాలేరు. కుప్పంలో వైసీపీ శ్రేణులను చంద్రబాబుపై రెచ్చగొట్టి, ఇక బాబు జీవితంలో గెలవరంటూ ఎద్దేవా చేసిన మాజీ మంత్రి పెద్దిరెడ్డి.. ఇప్పుడు కేసుల్లో పీకల్లోతు మునిగిపోయారు. చివరకు ఆయన తన సొంత పుంగనూరులోనే అడుగుపెట్టలేని దయ నీయం. తనకు సెక్యూరిటీ పెంచాలని కోర్టును ప్రాధేయపడుతున్న దుస్థితి.

దానితో కుప్పంలో ఫ్యానుకు చెమటలు పడుతున్న పరిస్థితి. చివరాఖరకు తత్వం తెలుసుకున్న వైసీపీ నేతలు, టీడీపీలో చేరుతున్న దృశ్యాలు మొదలయ్యాయి. అంటే మొత్తంగా కుప్పంలో వైసీపీ కుప్పకూలిందన్నమాట. అదికూడా భువనేశ్వరి పర్యటన తర్వాత!

టీడీపీ అధినేత, సీఎం చంద్రబాబునాయుడు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పంలో ఆయన సతీమణి భువనేశ్వరి తాజా పర్యటన వైసీపీలో తుపాను రేపింది. ఇటీవల మూడురోజులు కుప్పంలో పర్యటించిన భువనేశ్వరి, పార్టీ నేతలతో సమన్వయ సమావేశం నిర్వహించారు. నియోజక వర్గంలో పార్టీకి భవిష్యత్తులో ఎదురు ఉండవద్దని, కుప్పం అభివృద్ధి రాష్ట్రానికి రోల్‌మోడల్‌గా ఉండా లంటే.. పార్టీకి అడ్డంకులు ఉండవద్దని దిశానిర్దేశం చేశారు. విచిత్రంగా ఆమె పర్యటన ముగిసిన కొద్దిరోజులకే, కుప్పంలో వైసీపీ కుప్పకూలి పోయింది. నియోజకవర్గంలో ఉన్న వైసీపీ కార్యా లయం కూడా ఎత్తేశారు. ప్రస్తుతం వైసీపీ ఆఫీసు హోటల్‌గా దర్శనమిస్తోంది.

చంద్రబాబునాయుడు రాజకీయ జీవితం ఈ ఎన్నికలతో ముగుస్తుందని, నాటి ఇన్చార్జి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. సీఎం జగన్ అయితే.. వై నాట్ కుప్పం అని పిలుపు నిచ్చారు. చంద్రబాబుకు విశ్రాంతి ఇవ్వాలని వ్యంగ్యాస్త్రః సంధిం చారు. కుప్పం ఇన్చార్జిగా ఉన్న ఎమ్మెల్సీ భరత్ రెచ్చిపోయారు. చివ రకు చంద్రబాబునాయుడుపై కేసులు కూడా పెట్టి వేధించారు. కార్యకర్తలపై లెక్కలేనన్ని కేసులు పెట్టారు. మిగతా.. 2లో



## మైనింగ్ మాఫియా భరతం పట్టండి

మైనింగ్‌లో గత 5 ఏళ్ల అక్రమాలను తవ్వి తీయండి : సీఎం చంద్రబాబు

- ఇసుక, సిలికా, క్వార్ట్జ్ తవ్వకాల్లో అక్రమాలపై ఆధారాలు పక్కాగా సేకరించండి
- 2014-19 మధ్య మైనింగ్ ఆదాయంలో 24 శాతం గ్రోత్ ఉంటే...గత ప్రభుత్వంలో 7 శాతానికి పడిపోయింది
- ఉచితఇసుక పాలసీకి కట్టుబడి ఉన్నాం... రవాణా భారం తగ్గించే అంశంపై దృష్టి పెట్టండి
- రీచ్ నుంచి నేరుగా వినియోగదారుడికి ఇసుక అందించడంపై కసరత్తు
- గనుల శాఖలో అస్తవ్యస్థ విధానాలు, అవినీతి వల్ల ప్రభుత్వం రూ.9,750 కోట్లు నష్టపోయిందని వివరించిన అధికారులు
- మైనింగ్ శాఖ సమీక్షలో సీఎం చంద్రబాబు నాయుడు వ్యాఖ్యలు

అమరావతి,
మైనింగ్ శాఖపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్ష చేశారు. గత 5 ఏళ్లలో మైనింగ్ శాఖ కార్యకలాపాలు, ఆదాయ వ్యవహారాలపై సమీక్షించారు. మైనింగ్ శాఖ మిగతా.. 2లో

## ఉద్యోగులకు చంద్రబాబు శుభవార్త

- 8 హెచ్‌ఆర్‌ఏ శాతం పెంపు

గుంటూరు,
ఏపీ సచివాలయ, హెచ్‌వోడీ కార్యాలయ ఉద్యోగులకు చంద్రబాబు సర్కార్ గుడ్ న్యూస్ చెప్పింది. 16 శాతం హెచ్‌ఆర్‌ఏను 24శాతానికి పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసింది. ఇది రూ.25 వేలకు మించకుండా వర్తింపజేయాలని ఆర్థికశాఖ కార్యదర్శి అధికారులకు సూచించారు.

ప్రభుత్వ ఉద్యోగులకు చంద్రబాబు సర్కార్ తీపి కబురు అందించింది. సచివాలయం, హెచ్‌వోడీ కార్యాలయ ఉద్యోగులకు హెచ్‌ఆర్‌ఏను పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం ఉన్న 16 శాతం హెచ్‌ఆర్‌ఏను 24శాతానికి పెంచినట్లు తెలిపింది. అయితే ఇది రూ.25 వేలకు మించకుండా వర్తింపజేయాలని ఆర్థికశాఖ కార్యదర్శి అధికారులకు సూచించారు.

## పిఠాపురంలో వృద్ధురాలి ఆవేదనపై స్పందించిన ఉప ముఖ్యమంత్రి

- విచారణ చేపట్టిన కాకినాడ ఆర్డీవో

పిఠాపురం,
పిఠాపురం పట్టణానికి చెందిన వృద్ధురాలు విన్నపాల చంద్రలేఖ తన ఇంటిని ఆక్రమించుకోవాలని చూస్తున్నారు అని ఆవేదన చెందుతూ, తమను కాపాడాలని ప్రసార మాధ్యమాలు ద్వారా చేసిన విజ్ఞప్తి - రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి వెళ్లింది. తక్షణమే స్పందించి వృద్ధురాలి ప్రస్తావించిన సమస్యపై తగిన విచారణ చేయాలని జిల్లా యంత్రాంగానికి స్పష్టం చేశారు. కాకినాడ ఆర్డీవో పిఠాపురంలోని చంద్రలేఖ ఇంటికి వెళ్లి వివరాలు సేకరిం చారు. ఇంటికి సంబంధించిన వివాదం పిఠాపురం జూనియర్ సివిల్ కోర్టులో ఉన్నందున చంద్ర లేఖ కుటుంబాన్ని ఇబ్బందిపెట్టరాదని



అవతలి పక్షానికి అధికారులు స్పష్టం చేశారు.

## తెలంగాణ గవర్నర్‌గా ప్రమాణం చేసిన జిష్ణుదేవ్ వర్మ

హైదరాబాద్,
తెలంగాణ గవర్నర్‌గా జిష్ణుదేవ్ వర్మ బుధవారం ప్రమాణం చేశారు.. రాజ్‌భవన్‌లో ఏర్పాటు చేసిన కార్య క్రమంలో తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే ఆయనతో ప్రమాణ స్వీకారం చేయించారు. ప్రమాణ స్వీకారం అనంతరం సీఎం రేవంత్ రెడ్డి, హైకోర్టు సీజే జస్టిస్ అలోక్ అరాధే, పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.. ప్రమాణ స్వీకార కార్యక్రమానికి కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి, మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో పాటు పలువురు మంత్రులు కార్యక్రమానికి హాజరయ్యారు.



అనంతరం కిషన్ రెడ్డి సహా మంత్రులు గవర్నర్‌కు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఆ తర్వాత పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరిం చారు. గవర్నర్‌గా ప్రమాణ మిగతా.. 2లో

## సూరత్ నుంచి కిలోల చొప్పున చీరలు తెచ్చి కమీషన్ కొట్టేశారు

- బతుకమ్మ చీరల కాంట్రాక్ట్ బినామీలకు అప్పగించారు
- టూరిజం హబ్ క్రియేట్ చేస్తామంటున్నాం
- స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తున్నాం
- హైదరాబాద్‌లో స్టేడియమ్స్ అన్నీ తాగుబోతుల అడ్డాగా మారాయి
- సీఎం రేవంత్‌రెడ్డి



హైదరాబాద్,మహానాడు:
సభను తప్పుదోవ పట్టించ టానికి కేటీఆర్‌కు ఇచ్చిన సమయాన్ని వినియోగించు కోవడానికి చూస్తున్నారు. సూచన అనే ముసుగులో మోసం అనే ప్రణాళికను ప్రజల మెదళ్లలో చొప్పిస్తు న్నారు. పదేళ్ల మీ పాలనలో మీ అనుభవాలు మీకు ఉన్నాయి.. ప్రజలకు అనుభవాలు ఉన్నాయి.

మీ పాలన అనుభవాలతో ప్రజలు మాకు అధికారం ఇచ్చారు. పదేళ్లు పాలన చేసినవారు పదినెలలు పూర్తిచేసుకొని ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారు. బతుకమ్మ మిగతా.. 2లో




## మహిళల అదృశ్యంపై మళ్లీ రచ్చ

- ఎన్నికల ముందు పవన్ ఆరోపణలు
- 30 వేల మంది ఏపీ మహిళలు చిన్నారులు అదృశ్యమయ్యారన్న పవన్
- మళ్లీ ఇప్పుడు దానిని తెరపైకి తెచ్చిన వైసీపీ

అమరావతి,మహానాడు:
వైసీపీ పాలనలో 30 వేల మంది ఏపీ మహిళలు చిన్నారులు అదృశ్యమయ్యారని ఎన్నికల ముందు పవన్ పదే పదే ప్రచారం చేశారు. మహిళల మిస్సింగ్ వెనుక వలంటీర్ల పాత్ర ఉందని ఆరోపించారు. ఇంటింటికీ తిరిగే కొందరు వలంటీర్లు మహిళల, యువతుల వివరాలు సేకరించారని అన్నారు. మిగతా.. 2లో

- ఒక్క ఈ జనవరిలోనే పనులు చేయకుండా రూ.18.70 కోట్లకు బిల్లులు
- అధికారులు చేసినట్టు చెబుతున్న పనుల వివరాలు రైతులకు వివరిస్తే ఎప్పుడు జరిగాయని విస్తుపోతున్నారు
- వైసీపీ ఐదేళ్ల పాలనలో సర్వేపల్లిలోనే రూ.150 కోట్ల నుంచి రూ.200 కోట్లు స్వాహా
- ఓ&ఎం పనుల మెయింటెనెన్స్ గడువును రెండేళ్ల నుంచి ఆర్నెళ్లకు తగ్గించి మరీ భోంచేశారు
- ప్యాకేజీలుగా విభజించి బినామీలకు పప్పుబెల్లంలా పంచిపెట్టిన కాకాణి గోవర్ధన్ రెడ్డి
- కాలువలపైకి వచ్చి ఈ పని చేశామని చూపించగలరా
- అక్రమాలను ఆధారాలతో సహా సీఎం నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లాను.. విజిలెన్స్ లేక సీఐడీతో విచారణ జరిపించమని కోరాను
- మనుబోలు మండలం అక్కంపేటలో ఇరిగేషన్ పనుల పరిశీలన సందర్భంగా సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి
- అక్కంపేట పెద్దచెరువు, పొట్టేళ్లకాలువ, బండేపల్లి బ్రాంచ్ కెనాల్‌ను రైతులతో కలిసి పరిశీలించిన సోమిరెడ్డి
- ఎమ్మెల్యే సోమిరెడ్డితో పాటు రైతులు వేసిన ప్రశ్నలకు నీళ్లు నమిలిన అధికారులు



## ఇరిగేషన్ పనుల్లో అడ్డూ అదుపు లేకుండా దోపిడీ

అక్కంపేట,
ఐదేళ్ల వైసీపీ పాలనలో సర్వేపల్లితో పాటు నెల్లూరు జిల్లా వ్యాప్తంగా ఇరిగేషన్ శాఖలో భారీ కుంభకోణాలు జరిగాయి. ఒక్క సర్వేపల్లి నియోజకవర్గంలోనే రూ.150 కోట్లు నుంచి రూ.200 కోట్లు దోపిడీ చేశారు. ఓ&ఎం, ఎఫ్.డీఆర్, ఎన్ఆర్ ఈజీఎస్, రెగ్యులర్ ఫండ్‌తో మిగతా.. 2లో

2

జనం గుండె చప్పుడు

మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || గురువారం 01, ఆగస్టు 2024

# మహిళల అదృశ్యంపై మళ్లీ రచ్చ

(మొదటిపేజీ తరువాయి..)

అయితే ఇప్పుడు కేంద్రమంత్రి ప్రకటనతో ఆయనపై వైసీపీ విమర్శలు ఎక్కుపెట్టింది రాజకీయ లబ్ధి కోసమే అబద్ధపు ప్రచారం చేశారని వైసీపీ నేతలు. ఆరోపిస్తున్నారు

పవన్ ట్వీట్‌కు వైసీపీ రీట్వీట్..

మహిళల అక్రమ రవాణా, అదృశ్యానికి సంబంధించి జులై 26, 2023న సోషల్ మీడియాలో పవన్ పెట్టిన పోస్టుకు కేంద్రమంత్రి పార్లమెంట్ స్టేట్‌మెంట్‌ను ట్యాగ్ చేసింది. దిశ యాప్ కారణంగా కనిపించకుండాపోయిన వారిని పోలీసులు తేలిగ్గా వెతికి పట్టుకోగలిగారని పేర్కొంది.

| సంవత్సరం | అదృశ్యమైనవారి సంఖ్య | దొరికిన వాళ్లు |
|---|---|---|
| 2019 | 6,896 మంది | 6,583 మంది |
| 2020 | 7,576 మంది | 7,189 మంది |
| 2021 | 10,085 మంది | 9,616 మంది |
| 2022 | 10,443 మంది | 10,994 మంది |
| 2023 | 9,695 మంది | 9,640 మంది |

అదృశ్యం కావడానికి ముఖ్యంగా ప్రేమ వ్యవహారాలు, పరీక్షల్లో తప్పడం, ఇంట్లో ఘర్షణలు, మానసిక రుగ్మతలే కారణమవుతాయనివైసీపీ వివరించింది. వాటిని రాజకీయంగా వాడుకుని తప్పుడు ప్రచారం చేయడంపై ఇప్పుడు ఏం సమాధానం చెప్తారని నిలదీసింది. 2015-18 మధ్య గత చంద్రబాబు ప్రభుత్వంలో ట్రేస్ కాని అదృశ్యం అయిన మహి ళలు 1,542 మంది ఉన్నారని పేర్కొంది. వారంతా కూడా అక్రమ రవాణాకు గురైనట్టేనా చెప్పాలని డిమాండ్ చేసింది.

### 30 వేల మందిని తీసుకురావాలని కోరిన కేఏ పాల్

కూటమి విజయం సాధించిన వెంటనే ప్రెస్‌మీట్ పెట్టిన కేఏ పాల్ ఈ విషయాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించారు. తమ్ముడూ పవన్ కల్యాణ్, నువ్వు ఆరోపించినట్టు ఏపీలో అదృశ్యమైన 30 వేల మంది చిన్నారులు, మహిళలను వెతికి కనిపెట్టి వారి ఫ్యామిలీలకు చేర్చే బాధ్యత తీసుకోవాలని సూచించారు. చేతిలో అధికారం ఉంది, డిప్యూటీ సీఎంగా ఉన్నావు కాబట్టి అదేమంత కష్టమైన పని కాదన్నారు.

# దళితులకు ఆర్థిక భరోసా కల్పించాలి

(మొదటిపేజీ తరువాయి..)

తీసుకురావచ్చని స్పష్టం చేశారు. సాంఘిక సంక్షేమ శాఖపై సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా శాఖ పనితీరు, వివిధ పథకాల అమలుపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రాయితీ రుణాల అందజేతపైనా చర్చ జరిగింది. 2014-19 మధ్య తెదేపా ప్రభుత్వ హయాంలో అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి, సివిల్ సర్వీసెస్ శిక్షణ కోసం ఎన్టీఆర్ విద్యోన్నతి, బెస్ట్ ఎవైలబుల్ స్కూల్స్, చంద్రన్న పెళ్లికానుక వంటి పథకాల ద్వారా వేల కుటుంబాలకు లబ్ధి చేకూరిందని తెలిపారు. బడుగు, బలహీనవర్గాలను ఆర్థికంగా నిలబెట్టేందుకు ఉపయోగపడే, వారిని పేదరికం నుంచి బయటపడేసే పథకాలను రద్దుచేయడం వల్ల ఆ వర్గానికి తీరని నష్టం జరిగిందని వెల్లడించారు.

తెదేపా ప్రభుత్వ హయాంలో సాంఘిక సంక్షేమశాఖకు కేటాయించిన నిధుల్లో 83% ఖర్చు చేస్తే.... వైకాపా ప్రభుత్వ హయాంలో 67 శాతమే వెచ్చించారని తెలిపారు. ఆయా పథకాల కారణంగా దళిత కుటుంబాలకు నిర్దిష్టంగా కలిగే ప్రయోజనంపై కచ్చితమైన ప్రణాళికను సిద్ధం చేసుకు రావాలని అధికారులకు సూచించారు.

## ఉదయం 6 గంటలకే
# పెన్షన్ల పంపిణీ

● జిల్లా కలెక్టర్లు పాల్గొనాలని సీఎస్ ఆదేశాలు

**అమరావతి, మహానాడు:** ఆగస్టు 1వ తేదీ ఉదయం 6 గంటలకే ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) నీరబ్ కుమార్ ప్రసాద్ ఆదేశించారు. ఆగస్టు నెలకు 64.82 లక్షల మంది లబ్ధిదారులకు పెన్షన్ల పంపిణీ కోసం రూ. 2,737 కోట్లు విడుదల చేశామని చెప్పారు. ఆగస్టు 1వ తేదీనే 96 శాతం, 2వ తేదీతో 100 శాతం పెన్షన్లు పంపిణీ పూర్తి చేయాలని సూచించారు. ఈసారి పెన్షన్ల పంపిణీలో జిల్లా కలెక్టర్లు పాల్గొనాలని నీరబ్ కుమార్ ప్రసాద్ ఆదేశాలు జారీ చేశారు. సీఎస్ ఆదేశాలకు అనుగుణంగా పెన్షన్ల పంపిణీకి అధికారులు సిద్ధమవుతున్నారు. పెన్షన్ల పంపిణీలో ఎవరైనా అక్రమాలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సీఎస్ స్పష్టం చేశారు. గత నెలలో పెన్షన్లు పంపిణీలో ఏర్పడిన సమస్యలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.


# మైనింగ్ మాఫియా భరతం పట్టండి

(మొదటిపేజీ తరువాయి..)

ఆదాయంలో 2014-19 మధ్య 24 శాతం వృద్ధి సాధించగా, 2019-24 మధ్య 7 శాతానికి పడిపోయిందని అధికారులు వివరించారు. మైనింగ్‌లో అస్తవ్యస్థ విధానాలు, అక్రమాల వల్ల ప్రభుత్వం రూ.9,750 కోట్ల ఆదాయం నష్టపోయిందని వివరించారు.

5 ఏళ్ల కాలంలో ఇసుక తవ్వకాల్లో ప్రైవేటు ఏజెన్సీలతో ఒప్పందాలు, తద్వారా జరిగిన అక్రమాలు, ప్రభుత్వానికి జరిగిన నష్టంపైనా సీఎం సమీక్షించారు. ఇసుక తవ్వకాల్లో ఒప్పందాల ప్రకారం ప్రైవేటు ఏజెన్సీలు ప్రభుత్వానికి రూ.1,025 కోట్లు చెల్లించలేదని అధికారులు సీఎం దృష్టికి తీసుకొచ్చారు.






దీనిపై కేసులు నమోదు చేశామని అన్నారు. మైనింగ్ లో గత ప్రభుత్వ అక్రమాలను పూర్తిగా తవ్వితీయాలని సీఎం అధికారులను ఆదేశించారు. ఇసుక, సిలికా, క్వార్ట్జ్ తవ్వకాల్లో అక్రమాలపై ఆధారాలు పక్కాగా సేకరించాలని సూచించారు.

### ఉచిత ఇసుక పాలసీకి కట్టుబడి ఉన్నాం...
### సమస్యలపై దృష్టి పెట్టండి

ఎన్నికల సమయంలో చెప్పినట్లుగానే ఉచిత ఇసుక పాలసీకి ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. తవ్వకం, సీనరేజ్, రవాణా చార్జీలు చెల్లించి ఇసుక తీసుకెళ్లొచ్చనేదే తమ విధానమని పేర్కొన్నారు. రవాణా ఖర్చుల కారణంగా కొన్ని చోట్ల అనుకున్నంత తక్కువ మొత్తానికి ఇసుక దొరకని అంశంపైనా సీఎం ప్రత్యేకంగా చర్చించారు. తవ్వకం, రవాణా ఖర్చులు భారం కాకుండా కొత్తగా ఏయే విధానాలు అవలంభించవచ్చు అనే అంశంపై అధికారులతో చర్చించారు.

రీచ్ నుంచే నేరుగా అవసరం ఉన్నవారికి ఇసుక తీసుకువెళ్లగలిగితే భారం ఉండదని అన్నారు. కొత్త ఆలోచనలు, ప్రతిపాదనలతో రావాలని అధికారులకు సూచించారు. ఇసుక వినియోగదారులకు భారం కాకుండా చూడాల్సిందేనని సీఎం స్పష్టం చేశారు. గ్రామ సచివాలయాలు, పంచాయతీ కార్యాలయ సిబ్బంది ద్వారా ఇసుక పాలసీ అమలుపై ఉన్న అవకాశాలను పరిశీలించాలన్నారు.

ప్రభుత్వం ఇసుక నుంచి ఎటువంటి ఆదాయం ఆశించడం లేదని....అక్రమాలు జరగకుండా వినియోగదారులకు ఇసుక చేర్చేందుకు అవసరమైన మెకానిజం చూడడం మాత్రమే ప్రభుత్వ బాధ్యత అని అన్నారు. ముఖ్యంగా సామాన్యుల ఇళ్ల నిర్మాణాలకు ఇబ్బందులు కలిగించవద్దు సూచించారు. పట్టాల్యాండ్స్ లో సీనరేజ్ కట్టి అమ్ముకునే అవకాశం కల్పిద్దాం అన్న అధికారుల సూచనలకు సీఎం ఆమోదం తెలిపారు. కొన్ని చోట్ల టన్ను రూ.150లకే లభిస్తున్నా...కొన్ని చోట్ల స్టాక్ పాయింట్ల వద్ద అంతే ధరకు లభించడం లేదని....దూర ప్రాంతాల నుంచి రవాణా చేయడం వల్లనే ఈ సమస్య ఉందని అధికారులు తెలిపారు.

నేరుగా రీచ్ నుంచి వినియోగదారుడికి ఇసుక చేరే విధానాలపై ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సీఎం సూచించారు. ప్రస్తుత సీజన్లో కొరత లేకపోయినా...ధర విషయంలో అక్కడక్కడా ఉన్న ఇబ్బందులు పరిష్కారం కావాలని సీఎం అన్నారు. రోజుకు 45 వేల మెట్రిక్ టన్నుల ఇసుక ప్రస్తుతం సరఫరా అవుతుందని అధికారులు తెలిపారు. ఎపిఎండిసి ద్వారా ఈ ఏడాది అదనంగా 500 కోట్ల ఆదాయం లక్ష్యంగా పెట్టుకున్నట్లు అధికారులు తెలిపారు.

రాష్ట్రంలో లభ్యమవుతున్న ఖనిజాల ద్వారా వాల్యూ ఎడిషన్ ఎలా చేయవచ్చునోమ చూడాలని సీఎం అన్నారు. మన వద్ద లభించే మినరల్స్ ను మెరుగుపరిచే పరిశ్రమలపై దృష్టి పెట్టాలని సూచించారు. ఉమ్మడి నెల్లూరు జిల్లాలో జరిగిన సిలికా, క్వార్ట్జ్ అక్రమ తవ్వకాలపై ఇప్పటి వరకు జరిపిన విచారణ వివరాలను అధికారులు సీఎంకు తెలియజేశారు. ఈ ప్రాంతంలో పెద్ద ఎత్తున అక్రమ తవ్వకాలు జరిగాయని....అనుమతి లేని చోట్ల, నిబంధనలకు విరుద్ధంగా ఇష్టారాజ్యంగా తవ్వకాలు జరిపినట్లు గుర్తించామని చెప్పారు. వీటిపై మరింత లోతుగా దర్యాప్తు చేసి, సాక్ష్యాధారాలు సేకరించాలని సీఎం సూచించారు.

# కుప్పం(ం)కూలిన వైసీపీ

(మొదటిపేజీ తరువాయి..)

టీడీపీ నేతల వ్యాపారాలు దెబ్బతీశారు. క్వారీలు స్వాధీనం చేసుకున్నారు. అయినా టీడీపీ శ్రేణులు చెక్కుచెదరలేదు. కేసులకు అదరలేదు. బెదరలేదు. బాబు వారికి ఆర్థికంగా, న్యాయపరంగా అండగా నిలిచారు. సామాన్య కార్యకర్తలను ఆదుకున్నారు.

ఇప్పుడు అధికారం మారిన తర్వాత సీన్ మారింది. వైసీపీ కార్యకర్తలకు పిలిస్తే పలికే దిక్కు లేదు. ఎమ్మెల్సీ భరత్ ఫోన్లు తీయరు. ఎన్నికల ముందు తమను రెచ్చగొట్టి, భరోసా ఇచ్చిన పెద్దిరెడ్డికే ఇప్పుడు దిక్కులేని పరిస్థితి. ఆయనే కేసులు-కోర్టులతో సతమతమవుతున్నారు. దానితో వైసీపీ కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు టీడీపీలోకి వరస కడుతున్నారు. బాబు సమక్షంలో ఐదుగురు కౌన్సిలర్లు, 4 మండలాల ఎంపీటీసీలు టీడీపీలో చేరారు. ఈ జోరు చూస్తుంటే.. మరో వారంలో కుప్పంలో వైసీపీ జెండా పట్టుకునే ఒదుకు కూడా, ఎవరూ ధైర్యం చేయని విషాదం




తప్పుదంటున్నారు. ఏం చేస్తాం?.. చేసుకున్న వారికి చేసుకున్నంత మహదేవ!

## సూరత్ నుంచి కిలోల చొప్పున చీరలు తెచ్చి
# కమీషన్ కొట్టేశారు

(మొదటిపేజీ తరువాయి..)

చీరల పథకంలో అవినీతి జరిగింది - నేత కార్మికులకు పని కల్పించామంటూ అబద్ధాలు చెప్పారు. బతుకమ్మ చీరల డబ్బులు బకాయి పెడితే మేం చెల్లించాం.

బతుకమ్మ చీరల కాంట్రాక్ట్ బినామీలకు అప్పగించారు. సూరత్ నుంచి కిలోల చొప్పున చీరలు తెచ్చి కమీషన్ కొట్టేశారు. ఎంఎంటీఎస్‌ను విమానాశ్రయం వరకు వేస్తామంటే అనుమతి ఎందుకివ్వలేదు? దీనివెనుక ఆర్థిక కుట్ర ఏంటో అందరికి తెలియాలి. మేమెప్పుడు మీలాగా పాతబస్తీని ఇస్తాంబుల్ చేస్తామని చెప్పలేదు. హుస్సేన్‌సాగర్ నీళ్లను కొబ్బరినీళ్లలాగా మార్చుతా మనలేదు. స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తున్నాం.

టూరిజం హబ్ క్రియేట్ చేస్తామంటున్నాం. ప్రపంచస్థాయి వైద్యం హైదరాబాద్ నగరంలో అందుబాటులోకి వచ్చేలా ప్రయత్నం చేస్తున్నాం. ఏషియన్ గేమ్స్ నిర్వహించిన హైదరాబాద్‌లో.. స్టేడియమ్స్ అన్నీ తాగుబోతుల అడ్డాగా మారాయి. ఒలింపిక్స్‌లో కాంస్యం వస్తేనే వందకోట్ల మంది సంబరపడే పరిస్థితి. నిఖత్ జరీన్‌కు ఉద్యోగం ఇస్తామని చెప్పి మీరు ఇవ్వలేదు.. మహమ్మద్ సిరాజ్‌కు గ్రూప్1 ఉద్యోగం ఇస్తున్నాం.

ఫార్మాసిటీ అని వాళ్లన్నారు, మేం ఫార్మా విలేజ్‌లు అంటున్నాం. వేల ఎకరాల్లో ఫార్మా కంపెనీలు పెడితే ఆ ప్రాంతమంతా కలుషితమవుతుంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను వ్యవసాయానికి అనుసంధానం చేసే ప్రయత్నం చేస్తున్నాం.

కేటీఆర్ 100శాతం ఆర్టిఫిషియల్, సున్నా శాతం ఇంటెలిజెన్స్. ముచ్చర్లలో గొప్ప నగరం సృష్టిస్తున్నాం. ముచ్చర్లలో నాలుగో నగరాన్ని నిర్మిస్తున్నాం-మన భవిష్యత్ నగరంగా ముచ్చర్ల కాబోతుంది. మెట్రో సౌకర్యం కూడా కల్పిస్తాం.

ఎన్నికల్కెపోయాయి, ప్రతిపక్షంగా మీ పాత్ర పోషించండి. కేసీఆర్ చీల్చి చెండాడుతా అంటే బుల్లెట్ ప్రూఫ్ జాకెట్ వేసుకొని వచ్చా. అగ్రికల్చర్, ఇండస్ట్రీ, ఐటీ, ఎక్సైజ్ పాలసీలు తీసుకొస్తాం.ప్రభుత్వం తో ప్రతిపక్షం కలిసి వస్తుందని నమ్మడం లేదు..2014 నుంచి 2019 వరకు ఐదేళ్లు ఒక్క మహిళకు మంత్రి ఇవ్వలేదు.

మైనార్టీకి మంత్రి పదవి ఇవ్వలేదని ముసలి కన్నీరు కారుస్తున్నారు. ప్రతిపక్ష నాయకుడు సభకు వచ్చి సహకరించాలి.

# తెలంగాణ గవర్నర్‌గా ప్రమాణం చేసిన జిష్ణుదేవ్ వర్మ

(మొదటిపేజీ తరువాయి..)

స్వీకారం చేసిన జిష్ణుదేవ్ వర్మ 2018 నుంచి 2023 వరకూ త్రిపుర రాష్ట్ర డిప్యూటీ సీఎంగా పని చేశారు.

గతంలో బాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ ఇండియాకు అధ్యక్షుడిగా సేవలందించారు.

ఈయన త్రిపుర రాజ కుటుంబానికి చెందిన వారు కాగా.. రామ జన్మభూమి ఉద్యమ సమయంలో పార్టీ క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న సమయంలో, 1990లో బీజేపీలో చేరారు. ఆయన అప్పటి నుంచి ఆ పార్టీలో కీలకంగా వ్యవహరిస్తూ వచ్చారు. త్రిపుర ప్రభుత్వంలో ఆయన మంత్రిగా విద్యుత్, గ్రామీణాభివృద్ధి, పంచాయితీ రాజ్, ఆర్థిక, ప్రణాళిక, సైన్స్ అండ్ టెక్నాలజీ, పర్యావరణ శాఖల బాధ్యతలను నిర్వర్తించారు.



అసెంబ్లీలో మహేశ్వరం ఎమ్మెల్యే మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వ్యాఖ్యలను ఖండిస్తూ దిష్టిబొమ్మ దగ్ధం చేసిన బిఆర్ఎస్ శ్రేణులు



ప్యారిస్‌లో మెగాస్టార్ చిరంజీవి సందడి చేస్తున్నారు. ఆయన ప్రముఖ క్రీడాకారిణి పివి సింధుతో కలసి ప్యారిస్ వీధుల్లో షికారు చేస్తున్న దృశ్యమిది. వెనుక కేంద్రహోంమంత్రి తనయుడు జైషా కూడా ఉన్నారు.

# ఇరిగేషన్ పనుల్లో అడ్డూ అదుపు లేకుండా దోపిడీ

(మొదటిపేజీ తరువాయి..)

పనులు చేసినట్లు నమోదు చేసి వందల కోట్లు ఎత్తేశారు.ఒకే పనిని వేర్వేరు హెడ్ల కింద చేసినట్లు చూపి కోట్లు భోంచేశారు.

మొన్న జనవరిలో పనులు చేసినట్లు చూపి ఫిబ్రవరిలో బిల్లులు చేసేశారు. ఆ వెంటనే పేమెంట్ల కోసం కోర్టుకెళ్లారు. పనులకు సంబంధించి రెండేళ్ల మెయింటెనెన్స్ పీరియడ్ ను నెల్లూరు ఎస్ఈ కృష్ణమోహన్ ఆర్నెళ్లకు తగ్గించి గొప్ప పని చేశారు. పనులు లేవు..మెయింటినెన్స్ లేదు. ఏ ఊళ్లో ఆ ఊరి రైతులు చేసుకోవాల్సిన పనులకు కూడా ప్యాకేజీలుగా మార్చి కాకాణి గోవర్ధన్ రెడ్డి లెప్ట్, రైట్లకు అప్పగించారు. ఊళ్లలో రైతులకు తెలియకుండానే పనులు చేసినట్టు చూపి అధికారులతో బిల్లులు పెట్టించుకున్నారు.

కాలువల్లో తట్ట మట్టి తీయకుండానే బురదలో నీళ్లు వదిలి సోమశిలలోని 30 టీఎంసీల నీటిని వృథా చేశారు.నెల్లూరు చరిత్రలో తొలిసారిగా నీళ్లున్నా 3 లక్షల ఎకరాల్లో మొదటి పంట పెట్టలేని పరిస్థితి తెచ్చారు.సర్వేపల్లి నియోజకవర్గంలో ఇరిగేషన్ పనుల పేరుతో మొత్తం దోచేశారని సీఎం నారా చంద్రబాబు నాయుడు దృష్టికి ఆధారాలతో సహా తీసుకెళ్లాను.విజిలెన్స్ లేక సీఐడీతో విచారణ జరిపించాలని కోరాను. అక్రమాలను రుజువు చేసే బాధ్యత మా ప్రజలది, రైతులదని చెప్పాను.

గత టీడీపీ ప్రభుత్వ పాలనలో రైతుల పర్యవేక్షణలో నీరు - చెట్టు పనులు చేస్తే ఘోరంగా మాట్లాడారు. బిల్లులు ఆపేసి పనులు చేసిన రైతు బిడ్డలను అప్పుల కొలిమిలోకి నెట్టేశారు.వైసీపీ పాలనలో ఇక్కడ అసలు పనులు చేయకుండానే దోచుకుంటుంటే అక్కడ జగన్మోహన్ రెడ్డి ఫిడేలు వాయించుకుంటూ కూర్చుకున్నాడు. శాండ్, వైన్, మైన్లలో ఆయన హెూల్ సేల్ దోపిడీకి పాల్పడి నియోజకవర్గాలను ఎమ్మెల్యేలు, మంత్రులకు వదిలేశాడు. మొత్తంగా ఐదేళ్ల పాలనలో వ్యవస్థలను కుప్పకూల్చి రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారు.

దమ్ముంటే ఈ కాలువపై నిలబడి చేసిన పనులు చూపించగలరా.. ఆర్నెళ్ల మెయింటినెన్స్ ఎక్కడ చేశారో చెప్పగలరా?అడ్డూ అదుపు లేకుండా దోపిడీకి పాల్పడ్డారు.రైతులు చేసుకున్న పనులకు కూడా బిల్లులు చేసుకోవడం వైసీపీ, అవినీతి అక్రమాలకు పరాకాష్ట.

రూ.18.70 కోట్ల పనులను ఐదు ప్యాకేజీలుగా విభజించి కాకాణి తన బినామీలకు అప్పగించి దోచుకున్నాడు. అక్రమాలకు పాల్పడిన ఏ ఒక్కరినీ వదిలే ప్రసక్తే లేదు. ప్రతి రూపాయి కక్కిస్తాం.



రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గన్నవరం విమానాశ్రయానికి బుధవారం సాయంత్రం చేరుకున్నప్పుడు ప్రయాణీకులు ఆనందోత్సాహాలతో పలకరించారు.



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రముఖ ప్రకృతి వ్యవసాయ నిపుణుడు పద్మశ్రీ సుభాష్ పాలేకర్ మర్యాదపూర్వకంగా కలిశారు. సహజ వ్యవసాయ విధానాలు, వాటిపై రైతులకు కల్పిస్తోన్న అవగాహన కార్యక్రమాల గురించి పాలేకర్‌ని అడిగి సీఎం వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గో ఆధారిత, సహజ వ్యవసాయ విధానాలపై తాను రాసిన పుస్తకాన్ని పాలేకర్ ముఖ్యమంత్రికి అందజేశారు.

3

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || గురువారం 01, ఆగస్టు 2024




## చంద్రబాబుతో అమెరికా ఆర్థికవేత్త భేటీ

- ఏపీ సీఎం చంద్రబాబుతో అమెరికాకు చెందిన ఆర్థిక వేత్త మైఖేల్ క్రేమర్ భేటీ
- ప్రొఫెసర్ మైఖేల్ క్రేమర్ ను సత్కరించిన సీఎం చంద్రబాబు నాయుడు..
- విద్య, వైద్యం, వ్యవసాయం.. నీటి పారుదల రంగాలపై ఇరువురి మధ్య చర్చ

అమరావతి,మహానాడు:

ఆంధ్రప్రదేశ్‌లోని సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడితో అమెరికాకు చెందిన నోబెల్ పురస్కార గ్రహీత, ఆర్థిక వేత్త ప్రొఫెసర్ మైఖేల్ క్రేమర్ భేటీ అయ్యారు. ప్రొఫెసర్ మైఖేల్ క్రేమర్‌ను ఏపీ సీఎం సత్కరించారు. విద్య, వైద్యం, వ్యవసాయం, నీటి పారుదల రంగాలపై ఇరువురి మధ్య చర్చ జరిగింది.

గ్రామీణ ప్రాంతాలకు సురక్షిత తాగునీటి సరఫరాపై ప్రొఫెసర్ మైఖేల్ క్రేమార్ అనుభవాన్ని వినియోగించుకోవాలని ఏపీ సర్కార్ భావిస్తుంది. గ్రామీణ ప్రాంతాల్లో క్లోరినేటెడ్ నీటి సరఫరాపై ఎవిడెన్స్ యాక్షన్ అనే సంస్థతో కలిసి పని చేయనున్న ఏపీ గ్రామీణ నీటి సరఫరా విభాగం.. పైలట్ ప్రాజెక్టుగా ఏపీలోని 500 గ్రామాల్లో అమలు చేయాలని నిర్ణయం తీసుకుంది.



## చైల్డ్ కేర్ లీవులను పొడిగించాలని వినతి

- ఏపీ జేఏసి అమరావతి స్టేట్ చైర్మన్

అమరావతి, మహానాడు :

మహిళా ఉద్యోగినులకు ప్రభుత్వం ఇచ్చిన చైల్డ్ కేర్ లీవ్ ఉత్తర్వులు అమలయ్యేలా చూడాలని ఏపిజేఏసి అమరావతి స్టేట్ చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు, స్టేట్ సెక్రటరీ జనరల్ పలిశెట్టి దామోదరరావు, ఏపీ జేఏసీ అమరావతి మహిళా విభాగం రాష్ట్ర చైర్ పర్సన్ పారే లక్ష్మి, సెక్రటరీ జనరల్ పొన్నూరు విజయ లక్ష్మిలు కోరారు. బుదవారం వెలగపూడి సచివాలయంలో ఆర్థిక శాఖ జాయింట్ సెక్రటరీ (హెచ్.ఆర్) అల్లాడి గౌతంని కలిసి విన్నవించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...

ప్రభుత్వ ఉద్యోగుల్లో అధికశాతం మహిళా ఉద్యోగులే పనిచేస్తున్నారు. గత ప్రభుత్వాల ఆదేశాల ప్రకారం చైల్డ్ కేర్ లీవును మహిళా ఉద్యోగినులు ఆరు మాసాల పాటు పది స్పెల్స్ లో వారి పిల్లల వయస్సు 18 సంవత్సరాలు నిండే లోపు పిల్లల అవసరాల కోసం ఉపయోగించుకోవచ్చని ఆదేశాలు ఉన్నాయి. ఆ నిబంధనల ప్రకారం మహిళా ఉద్యోగులు చైల్డ్ కేర్ లీవును వారి పిల్లలకు 18 సంవత్సరాలు వచ్చే లోపే వాడుకోవాలన్న నిబంధనల వలన మెజారిటీ మహిళా ఉద్యోగులు ఈ ప్రయోజనం పొందలేక పోతున్నారు. ఆ నిబంధనల్లో మార్పులు చేసి 18 సంవత్సరాలు సీలింగ్ ఎత్తివేసి, మహిళా ఉద్యోగినులు పదవీ విరమణ చేసే లోపు వారి పిల్లల అవసరాల నిమిత్తం ఉపయోగించుకునేలా ఉత్తర్వులు ఇవ్వమని ఉద్యోగ సంఘాలు కోరాయి. ప్రభుత్వం మార్చి 2024న సాధారణ పరిపాలన శాఖ ద్వారా ఉత్తర్వులు ఇస్తూ, తదుపరి గైడ్లైన్స్ ఆర్థిక శాఖ ఇవ్వాలని ఆదేశాలు ఇచ్చారు. మధ్య కాలంలో ఎన్నికల కోడ్ నేపథ్యంలో తదుపరి ఆదేశాలు ఇవ్వలేదు. గత ప్రభుత్వం ఇచ్చిన జీవో ఎంఎస్ 36 చైల్డ్ కేర్ లీవ్ కు సంబంధించి ఆర్థిక శాఖ ఉత్తర్వులు ఇవ్వాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు.



## చిత్తూరు వీరప్పన్ పెద్దిరెడ్డిని అరెస్టు చేయాలి

- తెలుగుదేశం పార్టీ జిల్లా బీసీ సెల్ అధికార ప్రతినిధి

చిత్తూరు, మహానాడు:

రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడం చేతకాని దద్దమ్మ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి..ఒక రాజధాని కట్టలేని పనికిమాలిన మంత్రి ముప్పై రాజధానులు కడతాను అని బడుగు బలహీన వర్గాల పేద ప్రజల భూములను అక్రమంగా దోచుకున్న పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని వెంటనే అరెస్టు చేయాలని తెలుగుదేశం పార్టీ జిల్లా బీసీ సెల్ అధికార ప్రతినిధి రాచకొండ లక్ష్మయ్య అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..




చిత్తూరు వీరప్పన్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కొడుకుతో కలిసి భూకబ్జాలు, అవినీతి, అక్రమాలకు పాల్పడ్డారు ఈ పెద్దిరెడ్డి కుటుంబం దాడులు, దారుణాలు అనేకం పెద్దిరెడ్డి కబ్జాలు, దోపిడీపై ఫిర్యాదులు వస్తున్నాయి పుంగనూరు కాకుండా జిల్లా అంతటా దోపిడీ చేశారు. చిత్తూరు జిల్లాలో రూ.వేల కోట్లు దోచుకున్నారు.

చిత్తూరు వీరప్పన్ పెద్దిరెడ్డిపై కేసులు పెట్టి అరెస్ట్ చేయాలి ...

ప్రజల ఫిర్యాదులను సుమోటోగా తీసుకుని పెద్దిరెడ్డి కి సంబంధించిన ఆస్తులను ఈడీ స్వాధీనం చేసుకోవాలి. చెవిరెడ్డికి చంద్రగిరి ఇసుకలో 1000 కోట్లు అక్రమ సంపా దన, భూమనకు తిరుపతి, రోజాకు నగరి వదిలి.మిగతా అన్ని ప్రాంతాల్లో వీరప్పన్ పెద్దిరెడ్డి అనుచరులు వారి బినామీలు దోచుకున్నారు. పెద్దిరెడ్డి దోచుకున్నభూములను బాధితులకు వెంటనే ఇవ్వాలని లక్ష్మయ్య డిమాండ్ చేశారు.

## మరోసారి తగ్గిన నిత్యావసరాల ధరలు



- పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్

అమరావతి, మహానాడు:

నిత్యావసరాలైన బియ్యం, కందిపప్పు, స్టీమ్డ్ బియ్యం ధరలను మరో దఫా తగ్గించాలని నిర్ణయించినట్లు పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రైతు బజార్లలో ఏర్పాటు చేసిన కౌంటర్లలో కందిపప్పు కిలో రూ.160 నుంచి రూ.150కి, బియ్యం రూ.48 నుంచి రూ.46కి, స్టీమ్డ్ బియ్యం రూ.49 నుంచి రూ.47కి తగ్గించామన్నారు. రైతు బజార్లలో ఉన్న ప్రత్యేక కౌంటర్లలో గురువారం నుంచి తగ్గింపు ధరల్లో విక్రయిస్తారు. ఇందుకు తగిన ఏర్పాట్లు చేయాలని జాయింట్ కలెక్టర్లకు ఆదేశించారు. రాష్ట్రంలోని ఎన్డీయే ప్రభుత్వం ఈ నెల రోజుల వ్యవధిలో బియ్యం, కంది పప్పు ధరలను రెండుసార్లు తగ్గించి ప్రజలకు అందుబాటులోకి తెచ్చిందని ఆయన అన్నారు.

## పోలీసుల అదుపులో ఎర్రచందనం స్మగ్లర్

## వైఎస్సార్సీపీ ఎంపీపీ బాబుల్‌రెడ్డి

అన్నమయ్య, మహానాడు:

అన్నమయ్య జిల్లా పుల్లంపేటకు చెందిన వైఎస్సార్సీపీ నేత ఎర్రచందన స్మగ్లర్ బాబుల్ రెడ్డిని టాస్క్‌ఫోర్స్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పుల్లంపేట ఎంపీపీగా ఉన్న బాబుల్ రెడ్డిని చాపాడు పోలీస్ స్టేషన్‌కు తరలించారు. గతంలో అనేక సార్లు ఎర్రచందనం కేసులో అరెస్ట్ అయిన బాబుల్ రెడ్డి వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో బయట తిరిగాడు.

గతంలో నమోదైన ఎర్రచందనం కేసులో నిందితుడిగా ఉన్న బాబుల్ రెడ్డిని టాస్క్‌ఫోర్స్ పోలీసులు అదుపులోకి తీసుకుని విచారణ చేస్తున్నారు. ఈయన పుల్లంపేటకు చెందిన అంతర్జాతీయ ఎర్రచందనం స్మగ్లర్ కొల్లం గంగిరెడ్డికి సమీప బంధువు కావడం విశేషం. గత ఐదేళ్లు భారీగా ఎర్రచందనాన్ని ఇతర ప్రాంతాలకు తరలించినట్లు బాబుల్ రెడ్డిపైన ఆరోపణలు ఉన్నాయి.





## గోబెల్స్ పత్రికలపై చర్యలు తీసుకుంటాం

- జగన్‌కు దమ్ముంటే అసెంబ్లీకి వచ్చి చర్చించాలి
- అగష్టు 1నే ప్రతి ఇంటికి పింఛన్ అందిస్తాం
- ఆరోగ్య శ్రీపై తప్పుడు రాతలు మానుకోవాలి
- గత ప్రభుత్వ చేతగానితనంతోనే అప్పుల ఊబిలో రాష్ట్రం
- బిల్లులు కట్టకపోవడంతో నాడు చాలా ఆసుపత్రులు ఆరోగ్య శ్రీని నిలిపేశాయి
- పేదలకు వైద్యం అందకుండా చేసిన చేతగాని పాలన జగన్‌ది
- మాపై ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటాం
- టీడీపీ అధినేత చంద్రబాబు, పవన్ కళ్యాణ్, మోదీలు ఈ రాష్ట్రాభివృద్ధికి, ప్రజా ఆరోగ్యానికి కట్టుబడి ఉన్నారు
- మంత్రి కొలుసు పార్థసారథి

మంగళగిరి,మహానాడు:


జగన్‌కు దమ్ముంటే అసెంబ్లీకి వచ్చి మాట్లాడాలని... వారు ప్రజలకు చేసిన మేలు ఏంటో చెప్పాలని... అసెంబ్లీకి రాకుండా అబద్ధపు పత్రిక, టీవీ పెట్టుకుని గోబెల్స్ ప్రచారం చేయిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. మంగళగిరి టీడీపీ జాతీయ ప్రధాన కార్యాలయంలో జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.

కొలుసు పార్థసారథి మాట్లాడుతూ..

ఎన్నికల హామీని అమలు చేస్తూ... ఇచ్చిన మాట ప్రకారం పెంచిన పింఛన్ ఇంటివద్దకే అందించిన ఘనత చంద్రబాబు ప్రభుత్వానిది. క్రమం తప్పకుండా ఆగష్టు 1నే పింఛన్ అందించేందుకు మా ప్రభుత్వం కట్టుబడి ఉంది. గత ప్రభుత్వం కుంటి సాకులతో పింఛన్ దారులను ఇబ్బంది పెట్టింది. నేడు సచివాలయ సిబ్బందితోనే ఇంటింటికి పింఛన్ అందిస్తున్నాం. చంద్రబాబు నాయకత్వంతోనే ఏదైనా సాధ్యం అవుతుంది. ఒకేరోజు అన్ని పింఛన్లు అందించేందుకు కృషి చేస్తున్నాం. గత నెలలో జరిగిన చిన్న చిన్న తప్పులు కూడా పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటాం.

గత ప్రభుత్వం చేతగాని తనం వలన రాష్ట్రం ఆర్థికంగా చితికిపోయింది.ఇటువంటి పరిస్థితిలో కూడా ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ.. పింఛన్ దారులందరికి రూ.2 వేల 737 కోట్లను ఒకే రోజు పంపిణీ చేయబోతున్నాం. పోయిన సారి సర్వర్ సమస్యలు వచ్చినా అధికారులు, సచివాలయ సిబ్బంది కమిట్ మెంట్ తో పింఛన్లను పంపిణీ చేశారు. ప్రజల ఉపాధిపట్ల విజన్ లేని వ్యక్తి వలన రాష్ట్రం అధోగతి పాలైంది. నేడు అటువంటి రాష్ట్రాన్ని గాడిలో పెట్టడానికి చంద్రబాబు ప్రయత్నిస్తున్నారు.

చంద్రబాబు మీద నమ్మకంతో ఇతర రాష్ట్రాల వారు పెట్టుబడలు పెట్టడానికి చూస్తున్నారు. అసెంబ్లీకి రాకుండా... తప్పించుకుంటున్న జగన్ ప్రభుత్వంపై అబద్ధపు బురద జల్లుతున్నారు. జగన్‌కు దమ్ముంటే రాష్ట్రానికి ఏమి మేలు చేశారో చెప్పాలి... మేము విడుదల చేస్తున్న శ్వేత పత్రాలు తప్పు అని అసెంబ్లీకి వచ్చి నిరూపించాలి.



వ్యక్తిగత గొడవలు, గంజాయికి అలవాటు పడిన మారణకాండపై ఢిల్లీకి వెళ్లి వైసీపీ ధర్నాచేయడం సిగ్గుచేటు. వైసీపీ నేతలు చెప్పేవి వాస్తవాలు అయితే అసెంబ్లీలో చర్చిం చాలి. దాన్ని వైసీపీ పాంప్లెంట్ పత్రికలో ప్రచురించుకోవాలి. ముఖ్యమంత్రి సవాల్ విసిరితే సవాల్ ను స్వీకరించలేని దౌర్భాగ్యదుస్తితిలో వైసీపీ నేతలు ఉన్నారు. పత్రిక, టీవీ ఉందని అబద్ధాలు ప్రచారం చేయడం కరెక్ట్ కాదు. ఆరోగ్య శ్రీలో కూడా రూ.1500 కోట్లు ప్రభుత్వం ఎగ్గొట్టిందని మాట్లాడుతున్నారు.

వైసీపీ దుర్మార్గాలు, దుష్ఫలితాల ప్రభావమే ... రాష్ట్రంలో నేడు ఈ పరిస్థితికి కారణం. వైసీపీ పాలనలో ఆసుపత్రులకు చెల్లించాల్సిన పేమెంట్ చెల్లించకపోవడంతో ఆరోగ్య శ్రీ సేవలు నిలిపేస్తూ ఎన్నో సార్లు ఆయా ఆసుపత్రులు ధర్నాకు దిగాయి. వైసీపీ నేతలు చేసిన ఆర్థిక అవకతకవల మూలంగా.. రాష్ట్రాన్ని ఆర్థికంగా కుదేలు చేయడం వలన ఆకరికి బోజనాలు సప్లై చేసే వారికి కూడా బిల్లులు ఇవ్వలేని దుస్థితి ఉంది.

రాష్ట్రాన్ని రూ.11 లక్షల కోట్ల అప్పుల ఊబిలోకి నెట్టి ఆరోగ్య శ్రీకి డబ్బులు చెల్లించలేదని చెప్పడం ఎంతవరకు సమంజసం.టీడీపీ అధినేత చంద్రబాబు, పవన్ కళ్యాణ్, మోదీలు ఈ రాష్ట్రంలో ఆరోగ్య పరిస్థితులను మెరుగు పరిచేందుకు కట్టుబడి ఉన్నారు. గతంలో బీపీఎల్ దిగువన ఉన్న కోటి 20 లక్షమందికి ఈ పథకానికి వర్తింప చేసి 12 లక్షల మందికి రూ .50 330 కోట్లు చెల్లించింది. 6 లక్షల మందికి మూత్రపిండాల మార్పిడి.... 3 లక్షల మందికి ఉచిత వైద్య సేవలు అందిచాం.

70 క్లైమ్స్‌ను వెంటన చెల్లించిన ఘనత టీడీపీ ప్రభుత్వానిది. జగన్ పాలనలో ఎన్నోసార్లు ఆరోగ్య శ్రీ సేవలను కొనసాగించలేమని ఆసుపత్రులు చెప్పాయి. దీంతో ఎంతో మంది పేదలకు ఆరోగ్యం అందలేదు. పత్రిక ఉందని గోబెల్స్ ప్రచారం చేస్తే చూస్తూ ఊరుకునేది లేదు. అబద్ధాలు ప్రచారం చేయడం మాని అసెంబ్లీకి వచ్చి వైసీపీ నేతలు చేసిన మేలు ఏదైనా ఉంటే చెప్పుకోవాలి.

ప్రజలకు ఎంతో నమ్మకంతో ఇచ్చిన అవకాశాన్ని ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకునేలా మా ప్రభుత్వం ముందుకువెళ్తుంది. వైసీపీ నేతలు చేసిన కబ్జాలు, విధ్వంసం, అభివృద్ధిని విస్మరించినదాన్ని డైవర్ట్ చేయడానికి తప్పుడు ప్రచారం చేస్తున్నారు.రాష్ట్ర ఇమేజ్ ను డ్యామేజ్ చేయడానికి అబద్దాలు ప్రచారం చేస్తే మూల్యం చెల్లించుకుంటారు.

## ఎంపీ విజయసాయిరెడ్డి కుమార్తెకు

## హైకోర్టులో ఎదురుదెబ్బ

### భీమిలి బీచ్ వద్ద అక్రమ నిర్మాణాలు

విశాఖ,మహానాడు:

రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి కుమార్తె నేహారెడ్డికి హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. విశాఖ జిల్లా భీమిలి బీచ్ వద్ద సముద్రానికి అతి సమీపంలో నిర్మించిన కాంక్రీట్ ప్రహారీగోడ కూల్చివేత విషయంలో స్టేటస్ కో ఇవ్వాలంటూ ఆమె చేసిన అభ్యర్థనను న్యాయస్థానం తోసిపుచ్చింది.

ఈ దశలో మధ్యంతర ఉత్తర్వులివ్వలేమని తేల్చిచెప్పింది. అక్కడి నిర్మాణాలను నిలుపుదల చేస్తూ, అక్రమ కట్టడాలపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని సీజే నేతృత్వంలోని ధర్మాసనం ఇటీవల ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఉత్తర్వులు అమల్లో ఉన్నంత కాలం తాము మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయడం సాధ్యం కాదని సింగిల్ జడ్జి స్పష్టం చేశారు.

అవసరమైతే సీజే బెంచ్ వద్ద ఉన్న పిల్‌లో ప్రతివాదిగా చేరి గత ఉత్తర్వుల సవరణ కోసం అభ్యర్థన చేయవచ్చని పిటిషనర్‌కు సూచించారు. మరోవైపు నేహారెడ్డి వేసిన వ్యాజ్యంలో విశాఖ జనసేన కార్పొరేటర్ మూర్తియాదవ్ ప్రతివాదిగా చేరేందుకు అనుమతిచ్చారు. కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించారు. విచారణను వారం రోజులకు వాయిదా వేశారు. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి. కృష్ణమోహన్ సోమవారం ఈ మేరకు ఉత్తర్వులిచ్చారు.

భీమిలి (భీమునిపట్నం) బీచ్ వద్ద సముద్రానికి సమీపంలో సీఆర్‌జడ్ (కోస్టల్ రెగ్యులేషన్ జోన్) నిబంధనలను ఉల్లంఘించి శాశ్వత నిర్మాణం చేపట్టడాన్ని సవాలు చేస్తూ మూర్తియాదవ్ సీజే ధర్మాసనం ముందు గతంలో పిల్ దాఖలు చేశారు. విచారణ జరిపిన కోర్టు.. తక్షణం నిర్మాణ పనులను నిలిపి వేయాలని




ఉత్తర్వులిచ్చింది. యంత్రాలను సీజ్ చేయాలని అధికారులను ఆదేశించింది.

కట్టడాల విషయంలో చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని స్పష్టంచేసింది. దీంతో భీమిలి బీచ్కు సమీపంలో నిర్మించిన ప్రహరీగోడ కూల్చివేతకు విశాఖ జీవీఎంసీ సహాయ సిటీ ప్లానర్(జోన్-1) ఈ నెల 18న తుది ఉత్తర్వులు జారీ చేశారు.

ఈ ఉత్తర్వులను సవాలు చేస్తూ నేహారెడ్డి హైకోర్టు సింగిల్ జడ్జి వద్ద ఇటీవల వ్యాజ్యం వేశారు. సింగిల్ జడ్జి ఈ వ్యాజ్యాన్ని ఇదే వ్యవహారంతో ముడిపడి ఉన్న సీజే బెంచ్ వద్ద ఉన్న పిల్‌తో జత చేయాలని రిజిస్ట్రీని ఆదేశించారు. ఈ నేపథ్యంలో నేహారెడ్డి దాఖలు చేసిన వ్యాజ్యం, మూర్తియాదవ్ దాఖలు చేసిన పిల్పై సీజే బెంచ్ విచారణ జరిపింది.

నేహారెడ్డి వేసిన వ్యాజ్యాన్ని సింగిల్ జడ్జి విచారించడమే సబబు అని అభిప్రాయపడింది. వ్యాజ్యాన్ని సింగిల్ జడ్జి వద్దకు పంపింది. దీంతో హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి.కృష్ణమోహన్ సోమవారం ఈ వ్యాజ్యంపై విచారణ జరిపారు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || గురువారం 01, ఆగస్టు 2024




## నడి రోడ్డుపై చంపేస్తామంటూ నాడు బెదిరింపులు

- నేడు మంగళగిరి టీడీపీ కార్యాలయంలో ఫిర్యాదు
- వినతులతో తరలివచ్చిన అర్జీదారులు
- స్వీకరించి పరిష్కారానికి వెంటనే సంబంధిత అధికారులు, నాయకులకు ఫోన్లు చేసిన నేతలు

**మంగళగిరి,మహానాడు:**

మళ్లీ వైసీపీ అధికారంలోకి వస్తే నడిరోడ్డుపై చంపి కాలువలో పడివేస్తామని తనను బెదిరించారని.. తమ భూమి లాక్కుని ఇబ్బంది పెడుతున్నారని... నేడు కూటమి ప్రభుత్వం అధికారం లోకి రావడంతో భయం వీడి బయటకు వచ్చి ఫిర్యాదు చేస్తున్నానని.. ఆచంట నియోజకవర్గం పెనుమంట్ర మండలం వేలగలేరు గ్రామానికి చెందిన కొవ్వూరి భాస్కరరెడ్డి మంగళగిరి టీడీజీ జాతీయ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమంలో మంత్రి కొలుసు పార్థసారథి,



టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు తోట సీతారామాలక్ష్మిల ముందు అర్జీని అందిస్తూ వాపోయాడు.. తనకు న్యాయం చేయాలంటూ ఆవేదన వ్యక్తం చేశాడు. చిత్తూరు జిల్లా వేనుగోపాలపురం మండలం పెనమలూరు గ్రామం వడ్డెర కమ్యూనిటీకి చెందిన ఇంటర్ చదివే అమ్మాయిని మాజీ ఉపముఖ్యమంత్రి అయిన నారాయణ స్వామి బంధువులు బందించి అత్యాచారం చేసి అతి దారుణంగా 29/09/2.23న చంపారని... దాన్ని ఆత్మహత్యగా చిత్రీకరించి కేసును తప్పుదారి పట్టించారని...వడ్డెర సమాజిక వర్గముకు చెందిన భవ్యశ్రీకి జరిగిన అన్యాయంపై నేరస్తులను శిక్షించాలని... టీడీపీ రాష్ట్ర బీజీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పల్లెపు మునుస్వామి వినతి పత్రం అందించారు.

విజయనగరం జిల్లా నెల్లిమర్ల మండలం తంగుడుబిల్లి గ్రామానికి చెందిన పోతల రాజప్పన్న విజ్ఞప్తి చేస్తూ... రణస్థం నుండి రామ తీర్థం వరకు ఉన్న కేఆర్ రోడ్డు ఎప్పుడో 14 సంవత్సరాల క్రితం నిర్మించారని... నేడు ఆరోడ్డు గుంతలతో అధ్వానంగా ఉందని... ఆరోడ్డులో వెళ్లాలంటే ఎప్పుడు ఏం జరుగు



తుందోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారని. దయ ఉంచి రోడ్డు నిర్మాణం చేపట్టాలని గ్రీవెన్స్ వినతిపత్రం అందించారు.

పశ్చిమగోదావరి జిల్లా పాలకోడేరు మండలానికి చెందిన మహిళ పార్వతి పొట్టకూటికోసం 2013 లో దుబాయి వెళ్లిందని.. ఆమె ఏమైందో ఆమె జాడ తెలియలేదని.. దయ ఉంచి ఆమెను ఇండియాకు తిరిగి రప్పించగలరని ఆమె బందువు కోటేసు విజ్ఞప్తి చేశాడు.

తన భర్త జీవనోపాధికి ఇతర దేశాలకు వెళ్లి అక్కడ ప్రమాదవశాస్తు మరణించాడని... తనకు ఇద్దరు కుమారులు ఉన్నారని తనకు జీవనోపాధ లేదని కుమారుల విద్యభఇవృద్ధకి సాయం చేయాలని పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం మండలం గూట్లపాడు గ్రామానికి చెందిన తిరుమాని అనంత లక్ష్మి విన్నవించారు.

మాచర్ల నియోజకవర్గం కంభంపాడు గ్రామానికి చెందిన ఓ మహిళ తన భర్త మరో పెళ్లి చేసుకోవవడానికి తనను విడాకులు ఇవ్వాలని ఇబ్బంది పెడుతున్నాడని... దానిపై కేసు కోర్టులో ఉందని అధికారులు నాయకులకు డబ్బులు ఇచ్చి మేనేజ్ చేస్తున్నాడని... తనకు న్యాయం చేయాలని మహిళ ఆవేదన వ్యక్తం చేసింది.

టీడీపీ కేంద్ర కార్యాలయానికి పోటెత్తుతున్న అర్జీలను చూస్తుంటే గత ప్రభుత్వం ప్రజా సమస్యలను పూర్తిగా విస్మరించిందని స్పష్టం అవుతోంది. భూ సమస్యలు, పింఛన్ సమస్యలు, రోడ్ల సమస్యలు, నిరుద్యోగ సమస్యలు, అక్రమ కేసులు, బిల్లులు రాని వారు, ఆర్థిక ఇబ్బందులు, ఆరోగ్య సమస్యలు, ఆడబిడ్డలపై హత్యాచారాలు హత్యలు, ఇలా వందల సంఖ్యలో వినతులు వస్తుండటంతో టీడీపీ నేతలు వాటిని ఓపిగ్గా వింటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారు.

## రేవంతన్నా.. మోసం చేసిందెవరన్నా?

- రేవంత్ విమర్శలపై సబిత తనయుడు, బీఆర్ఎస్ యువనేత కార్తీక్‌రెడ్డి ట్వీట్

**హైదరాబాద్,మహానాడు:**

తనను సబితా ఇంద్రారెడ్డిమోసం చేశారంటూ తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి సభలో చేసిన ఆరోపణలకు సబిత స్పందించగా.. ఆ తర్వాత ఆమె తనయుడైన బీఆర్ఎస్ యువనేత కార్తీక్‌రెడ్డి కూడా ఎక్స్ వేదికగా రేవంత్ వ్యాఖ్యలకు స్పందించారు.కార్తీక్ ఏమన్నారంటే..

సరే రేవంత్ అన్న,

మీరు 2019 సంవత్సరంలో మేము నిన్ను వదిలి పార్టీ మారాము అనేది మీ బాధ అయితే ?..

ఆరోజు మీ కనుల ముందు కాంగ్రెస్ పార్టీలో కొంత మంది పెద్దలు మిమ్మల్ని మేము పార్టీలోకి తీసుకువచ్చాం అని అక్కసుతో నన్ను, మా అమ్మని నానా ఇబ్బందులు పెడుతున్నప్పుడు, వాళ్ళు నన్ను, మా కుటుంబాన్ని రాజకీయ సమాధి చేయాలి అని ప్రయత్నం చేసినప్పుడు, మీరు ఎక్కడికి పోయారు అన్నా ?

అందరికీ నోరారా 'మా అన్న రేవంత్ అన్న' అని చెప్పుకున్న నన్ను , నాకు అవసరం ఉన్నప్పుడు ఒక అండగా ఉండాల్సిన సమయంలో అనాధగా వదిలి వెళ్ళింది మీరు కాదా అన్నా ?

2018 సంవత్సరంలో నా రాజకీయ భవిష్యత్ కోసం ఒక మాట సహాయం చేయండి అన్నా అని వేడుకుంటే, "నా



చేతిలో ఏమి ఉంది" అని చెప్పి నాగుండెకు మానలేని గాయం చేసింది మీరు కాదా అన్న?

పార్టీలు మారిన ఎప్పుడూ మీరూ– వదినమ్మ బాగుండాలి అని కోరుకున్న వాళ్ళము మేము. మీ నాశనము ఎప్పుడు కోరుకోలేదు మేము. బాధ అనేది మీకు ఎంత కలిగిందో దానికి రెట్టింపు బాద నాకు కలిగింది అన్న. ఎవరికి ఎవరు మోసం చేశారు? ఎవరి వల్ల ఎవరికి లాభం జరిగింది అనేది ఆ దేవుడికి తెలుసు అన్న.

## తెలుగుదేశంతోనే అన్ని వర్గాల అభివృద్ధి

- పోలిట్ బ్యూరో సభ్యులు బక్కని నరసింహులు

**చేవెళ్ల,మహానాడు:**

తెలంగాణలో తెలుగుదేశం పార్టీ పునర్నిర్మాణమే ధ్యేయంగా పెట్టుకొని ప్రతి కార్యకర్త, ప్రతి నాయకుడు పార్టీ కోసం కష్టపడాలని పోలిట్ బ్యూరో సభ్యులు, జాతీయ ప్రధాన కార్యదర్శి, షాద్నగర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నరసింహులు పిలుపునిచ్చారు.

ఇందులో భాగంగా చేవెళ్ల పార్లమెంట్ పరిధిలోని వికారాబాద్ నియోజకవర్గంలోని నాయకులను, క్రియాశీల కార్యకర్తలను కలిసి వారిలో నూతన ఉత్సవం నింపారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో అన్ని ప్రాంతాలను, అన్ని వర్గాలను అభివృద్ధి చేసిన ఏకైక పార్టీ తెలుగుదేశం అన్నారు.

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు, జాతీయ పార్టీ అధ్యక్షులు , ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రతిక్షణం బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం, పేద ప్రజల సంక్షేమం కోసం, వెనకబడిన ప్రాంతాల అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడ్డారన్నారు. దేశంలో ఎక్కడా లేని ఎన్నో సంక్షేమ పథకాలను తీసుకువచ్చి పేద ప్రజలను ఆదుకోవడంతోపాటు వారికి ఉపాధి కల్పించి వారి కుటుంబాలకు అండగా నిలబడ్డారన్నారు.

### కార్యకర్తలే తెలుగుదేశం పార్టీ వెన్నుముక

ఎంతోమంది నాయకులు ఎన్నో ప్రయోజనాలు పొంది, పదవులు అనుభవించి పార్టీ మారినా, కార్యకర్తలు అహర్నిశలు పార్టీ కోసం కష్టపడి ఉభయ రాష్ట్రాల్లో తెలుగుదేశం పార్టీకి వెన్నుముకగా నిలిచారన్నారు. రాబోయే రోజుల్లో సీనియర్ నాయకులు, కార్యకర్తలను గుర్తించి వారిని



గౌరవించడంతోపాటు యువతను ప్రోత్సహించి పార్టీ పునర్నిర్మానంలో భాగం చేస్తామన్నారు.త్వరలో జరగబోయే సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు అన్ని విభాగాల నాయకులను ,కార్యకర్తలను యువతను కలుపుకొని ప్రజలలోకి వెళ్లి గతంలో తెలుగుదేశం పార్టీ తెలంగాణకు ఎటువంటి అభివృద్ధి చేసిందో వివరిస్తామన్నారు.

### కార్యకర్తకు సన్మానం

తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి ఎటువంటి పదవి, ప్రయోజనం ఆశించకుండా పార్టీ కోసం నిరంతరం కష్టపడుతున్న నియోజకవర్గంలోని రొంపల్లి గ్రామ అధ్యక్షుడు నరసింహా రెడ్డిని శాలువాతో బక్కని నరసింహులు ఘనంగా సత్కరించారు. నరసింహారెడ్డిని ఆదర్శంగా తీసుకొని నాయకులు, కార్యకర్తలు పార్టీ అభివృద్ధి కోసం కష్టపడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పరి ప్రసాద్, గొడుగు పండు, బంతారాం నరసింహులు, జంగయ్య, జకిల్, కుమార స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఫుడ్ కమిషన్ చైర్మన్, సభ్యులు
## రెండున్నరేళ్లు ఏం చేస్తున్నట్లు?

- ఏపీ ఫుడ్ కమిషన్ ను వర్క్ ఫ్రమ్ హోమ్ గా మార్చేసిన కమిషన్ చైర్మన్, సభ్యులు
- ఆఫీసుకు రాకుండానే లక్షల్లో జీతాలు తీసుకుంటున్న వైనం
- కేసులు ఉన్నవారికి సభ్యులుగా పదవులు
- రెండున్నరేళ్లలో ఒక్క కేసు కూడా నమోదు చేయని ఫుడ్ కమిషన్ చైర్మన్, సభ్యులు
- ఉత్తుత్తి తనిఖీలతో హంగామా చేసిన విజయ్ ప్రతాప్ రెడ్డి
- వేల టన్నులు కాకినాడ కేంద్రంగా రేషన్ బియ్యం అక్రమ రవాణా
- కూటమి ప్రభుత్వం వచ్చాక పట్టుకున్న మంత్రి నాదెండ్ల
- కూటమి ప్రభుత్వం ఇలాంటి కమిషన్ లను వెంటనే ప్రక్షాళన చేయాలి
- ప్రజల సొమ్ములను జీతాలుగా తింటూ... రాజకీయ తొత్తులగా వ్యవహరిస్తున్న వారిని తక్షణమే తొలగించాలి
- టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి నీలయపాలెం విజయ్ కుమార్



**మంగళగిరి,మహానాడు:**

సోషల్ మీడియాలో వీడియోల కోసం తూతూ మంత్రంగా తనిఖీలు చేస్తూ.. ఫుడ్ కమిషన్ చైర్మన్ విజయ్ ప్రతాప్ రెడ్డి హంగామా చేయడం తప్పా చేసింది ఏమీ లేదని.. ఆఫీసుకు రాకుండా... మీటింగ్‌లు లేకుండా లక్షలు జీతాలు తీసు కుంటూ.. రాష్ట్రంలో విచ్చలవిడిగా అక్ర మాలు జరుగుతున్నా రెండున్నరేళ్లలో ఒక్క కేసు కూడా నమోదు చేయకుండా. సభ్యులు, కమిషన్ చైర్మన్ ఫుడ్ కమిషన్ ను నిర్వీర్యం చేశారని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి నీలయపాలెం విజయ్ కుమార్ మండిపడ్డారు.

టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి నీలయపాలెం విజయ్ కుమార్ మట్లాడుతూ.. గత ఐదేళ్ల పాలనలో అన్ని వ్యవస్థలను నాశనం చేశారు. గత పాలనలో ఏపీ ఫుడ్ కమిషన్ తీవ్ర అధ్వాన స్థితికి చేరింది. ఫుడ్ కమిషన్ చైర్మన్, సభ్యులు ఏం చేశారో తెలియదు. ఆఫీసులకు రాకుండా వర్క్ ఫ్రమ్ హోం అనేలా నెలకు ఒకటి రెండు రెండు సార్లు వచ్చిపోయేవారు. ఫుడ్ కమిషన్ చైర్మన్ రూ. 5.35 లక్షలు జీతం తీసుకుంటూ రాజకీయాల్లో మునిగితేలారు.

2024 లో వైసీపీకి అనుకూలంగా ప్రచారం చేశారు. కాంతారావు, జక్కంపూడి కిరణ్, లక్షారెడ్డి, మిగిలిన సభ్యులు అసలు ఆఫీసుకు రాకుండా ఒక్కోక్కరు నెలకు రూ. 4.58 లక్షలు జీతం తీసుకున్నారు. ఈ రెండున్నర సంవత్సరాల్లో ఫుడ్ కమిషన్ ఎవరి మీదా ఒక్కటంటే ఒక్క కేసు కూడా పెట్టలేదు. చైర్మన్ మాత్రం తన ఫీల్డ్ విజిట్స్ ని 500 లకు పైగా వీడియోలు చేసి యూట్యూబ్‌లో పెట్టుకున్నాడు. విజయవాడ ఆఫీసులో ఫుడ్ కమిషన్ మీటింగ్ పెట్టి ఆరునెలలు పైనే అయింది. ఒక్క మాటలో చెప్పాలంటే జీతాలు ఫుల్ పని నిల్ అన్నట్లుగా వారి పని ఉంది.

ఫుడ్ కమిషన్ సభ్యులు, చైర్మెన్ రాజకీయాల నుంచి వచ్చి ఉండచ్చు.. కానీ నియమింపబడిన తర్వాత, రాజకీయాలు చేయకూడదు. ఎందుకంటే ఫుడ్ కమిషన్ ఒక చట్టబద్ధమైన ప్రత్యేక సంస్థ సమన్లు ఇచ్చే అధికారం కలిగిన ఒక పాక్షిక న్యాయవ్యవస్థ లాంటిది. సభ్యులకి చైర్మెన్ కి హై కోర్టు జడ్జికి ఉన్న అధికారాలు ఉంటాయి.

అంటే కమిషన్ సభ్యులు, చైర్మెన్ ఎటువంటి రాజకీయ కార్యకలాపాలు చేయకూడదు. కానీ చైర్మెన్ మాత్రం 2024లో కడప జిల్లాలో విస్తృతంగా వైసీపీ పార్టీ తరపున ఎన్నికల ప్రచారం లో పాల్గొన్నారు. ఇలా ఒక కమిషన్ చైర్మెన్ పదవిలో



ఉండి, వైసీపీ తరపున ఎన్నికల ప్రచారం చేయడం ఎంతవరకు నైతిక ధర్మమో చైర్మనే చెప్పాలి

విజయ్ ప్రతాప్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నట్లు పక్కా ఆధారాలు, ఫోటోలు ఉన్నాయి కమిషన్ చైర్మన్ గా ఉండి ఏవిధంగా రాజకీయ కార్యక్రమాల్లో విజయ్ ప్రతాప్ రెడ్డి పాల్గొంటారు? ఒక కమిషన్ చైర్మన్‌గా ఉండి ఇలా చేయవచ్చా? ఇలాంటి వ్యక్తులు కమిషన్ చైర్మన్‌గా ఉంటే పాలనలో పారదర్శకతం ఉంటుందా?



సమాజంలో అత్యున్నత స్థాయిలో ఉన్నవారిని కమిషన్ చైర్మన్ గా సభ్యులుగా నిమయమిస్తారు. కాని పోలీసులు కేసులు ఉన్న వ్యక్తులను ఫుడ్ కమిషన్ సభ్యులుగా ఎలా తీసుకున్నారు? జక్కంపూడి కృష్ణ కిరణ్ పై అమలాపురంలో కేసు నమోదైంది. కాంతారావుపై ఎన్ని కేసులు ఉన్నాయో



లెక్కలేదు. రెండు సంవత్సరాలుగా చైర్మన్ గా ఫీల్డ్ విజిట్ చేసి ఒక్క కేసు కూడా ఎందుకు పెట్టలేకపోయారు ?

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మంత్రి మనోహర్ నిర్వహించిన తనిఖీల్లో కొన్ని వేల టన్నుల అక్రమ బియ్యం నిల్వలు బయట పడ్డాయి. కాకినాడ పోర్టునుండి గత మూడేళ్లుగా రూ. 750 కోట్లు విలువ చేసే రేషన్ బియ్యం ఆఫ్రికాకు తరలిపోయిందని ఆ జిల్లా కలెక్టర్ తెలిపారు.

గత రెండున్నర సంత్సరాలుగా వైసీపీ వేసిన రాష్ట్ర ఆహార కమిషన్ దృష్టికి ఈ అక్రమ రవాణా ఎందుకు రాలేదు? ఇంత అక్రమ రవాణా జరుగుతున్నా ఆహారా కమిషన్ ఏం చేస్తోంది..? పనిచేస్తోందా లేదా? ఇంత అక్రమం జరుగుతుంటే ఒక్క కేసు కూడా ఎందుకు పెట్టలేదు? వైసీపీ ప్రభుత్వం ఉండగా బియ్యం అక్రమ నిల్వలు ఎందుకు బయట పడలేదు?

బియ్యం దారిమళ్లింపు, బియ్యం ఇవ్వడంలేదన్న ఫిర్యాదులు, బియ్యం రీ సైక్లింగ్, బియ్యం అక్రమ నిల్వలపై విజిలెన్స్ దాడుల్లో ఒక్కటి కూడా ఆహార కమిషన్ దృష్టికి రాలేదా? మీరు ఆడంబరంగా వీడియోల్లో చేసిన తనిఖీలు అన్నీ డమ్మీనేనా? ఒక్క కేసు కూడా పెట్టకుండా ఆహార కమిషన్ ఏం చేసింది?

ఆహార కమిషన్ అసలు వీడియోలు తీయవచ్చా? అలా చేయకూడదు కదా? చైర్మన్ సభ్యుల కమిటీ ఒక కోర్టు లాంటిది. ఎవరిపైన అయినా కేసు పెట్టవచ్చు. కేసు పెట్టాక సభ్యులను ఎంక్వైరికోసం పంపాలి. ముద్దాలు అనుకున్నవారికి సమన్లు జారీ చేసి విచారణకు పిలవాలి. క్రిమినల్ కేసులు అయితే దగ్గరలో ఉన్న మెజిస్ట్రేట్ కోర్టుకు పంపాలి. అలా ఒక్కటి కూడా చేయలేదు.

కొత్త గవర్నమెంట్ వచ్చాక కూడా ఫుడ్ కమిషన్ చైర్మన్, సభ్యులు నెలకు ఒక్కసారి వచ్చి లక్షల రూపాయాలు దండుకుంటున్నారు. గతంలో టీడీపీ హయాంలో అనేక మందిపై కేసులు నమోదు చేశారు. ప్రభుత్వం మారగానే ఆ కేసులను వైసీపీ పట్టించుకోలేదు. ఏపీలో ఫుడ్ కమిషన్ చైర్మన్ కు వచ్చే జీతం రాష్ట్రంలో నలుగురు ఐదురుగు తప్పా ఎవరికి రావడం లేదు.

అంత జీతం తీసుకుని పార్టీ కోసం పనిచేస్తున్నారా?. ఆహార కమిషన్ ప్రజలకోసం పెట్టబడిన కమిషన్.. ఆఫీసుకు రాకుండా ఆహార కమిషన్‌ను నిర్వీర్యం చేశారు. అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఇలాంటి కమిషన్ లను ప్రక్షాళన చేయాలి.

జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || గురువారం 01, ఆగస్టు 2024

# కీలక రంగాలకు కేటాయింపులేవి?

- సామాజిక రంగాలను పట్టించుకోని మోడీ ప్రభుత్వం

**న్యూఢిల్లీ,మహానాడు:**
నరేంద్ర మోడీ ప్రభుత్వం పేదలు, మధ్య తరగతి ప్రజల సంక్షేమాన్ని పట్టించుకోవడం లేదని కేంద్ర బడ్జెట్‌ను పరిశీలిస్తే అర్థమవుతుంది. వాస్తవానికి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టంతోపాటు ఇతర సామాజిక సంక్షేమ పథకాలైన ప్రధానమంత్రి మాతృ వందన యోజన (పీఎంఎంవీవై), జాతీయ సామాజిక సహాయ కార్యక్రమం (ఎన్‌ఎస్‌ఏపీ), మధ్యాహ్న భోజన పథకం, ఐసీడీఎస్ (సమీకృత శిశు అభివృద్ధి సేవలు)కు 2019–20 బడ్జెట్ నుండే కేటాయింపులు తగ్గిపోయాయి. ఆరోగ్యం, విద్య వంటి సామాజిక రంగాలకు జరిపిన కేటాయింపులను చూస్తుంటే ఆ రెండు రంగాలకు ప్రభుత్వం పెద్దగా ప్రాధాన్యత ఇవ్వడం లేదని బోధపడుతుంది.

భారత్‌ను సంపన్న దేశంగా అభివృద్ధి చేసే లక్ష్యంతో వికసిత్ భారత్ ఎజెండా కోసం కృషి చేస్తున్నామని ప్రభుత్వం చెప్పుకుంటున్నప్పటికీ పేదలు, మధ్య తరగతి ప్రజల అభ్యున్నతికి దోహదపడే కీలక రంగాలకు ఈ బడ్జెట్‌లో కేటాయించిన నిధులు నిరాశాజనకంగా ఉన్నాయి. ఉదాహరణకు గ్రామీణ ప్రజలకు జీవనోపాధి కల్పిస్తున్న ఉపాధి హామీ చట్టానికి బడ్జెట్‌లో రూ.86 వేల కోట్లు కేటాయించారు.

2022–23 బడ్జెట్‌లో సవరించిన అంచనాలు కూడా ఇంతే మొత్తంలో ఉన్నాయి. గ్రామీణ సమాజం నుండి డిమాండ్ అధికంగా ఉన్నప్పటికీ ఈ పథకానికి కేటాయింపులు పెద్దగా పెంచలేదు. ప్రధానమంత్రి పోషణ్ శక్తి నిర్మాణ్ (పీఎం పోషణ్)కు మాత్రం కేటాయింపులను స్వల్పంగా రూ.10,000 కోట్ల నుంచి రూ.12,467 కోట్లకు పెంచారు.



జాతీయ వృద్ధాప్య పెన్షన్ పథకం, ఇందిరాగాంధీ జాతీయ దివ్యాంగుల పెన్షన్ పథకం, జాతీయ కుటుంబ ప్రయోజన పథకం సహా జాతీయ సామాజిక సహాయ కార్యక్రమానికి మొత్తం బడ్జెట్‌లో కేటాయించింది కేవలం 0.2 శాతం మాత్రమే. ఐదు సంవత్సరాల లోపు వయసున్న చిన్నారులు, గర్భిణులు, పాలిచ్చే తల్లులు, కౌమార దశలో ఉన్న బాలికల కోసం ఉద్దేశించిన సాక్షం అంగన్‌వాడీ, పోషణ్ 2.0 పథకానికి కూడా కేటాయింపులు స్వల్పంగానే పెరిగాయి.

2023–24లో దీనికి రూ.20,544 కోట్లు కేటాయిస్తే ప్రస్తుత బడ్జెట్‌లో రూ.21,200 కోట్లు కేటాయించారు. రైతు కుటుంబాలకు ఆర్థిక సాయం అందించేందుకు ప్రారంభించిన ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి (పీఎం–కిసాన్)కి కేటాయింపులు పెంచలేదు. 2023–24లో రూ.60,000 కోట్లు కేటాయించగా ఇప్పుడు కూడా అంతే మొత్తాన్ని కేటాయించారు.

# అవనిగడ్డ గ్రామ ప్రధాన డ్రైనేజీ సమస్య పరిష్కారంపై దృష్టి

- అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్
- సీతాయమ్మ హొటల్ వద్ద డ్రైనేజీ పరిశీలించిన ఎమ్మెల్యే, అధికారులు

**అవనిగడ్డ, మహానాడు:**
అవనిగడ్డ గ్రామ ప్రధాన డ్రైనేజీ సమస్య పరిష్కారంపై దృష్టి సారించినట్లు అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తెలిపారు. బుధవారం స్థానిక సీతాయమ్మ హొటల్ వద్ద డ్రైనేజీని ఎమ్మెల్యే పరిశీలించారు. ఆర్.డబ్ల్యూ.ఎస్ డీఈఈ పాలచర్ల సత్యనారాయణతో కలిసి అవనిగడ్డ గ్రామ డ్రైనేజీ స్వరూప మ్యాప్ పరిశీలించారు.

కరకట్ట నుంచి మండపం మీదుగా మురుగు కాలువ వరకూ ఉన్న ప్రధాన డ్రైనేజీని సీతాయమ్మ హొటల్ వద్ద పరిశీలించారు. మురుగు ప్రవాహానికి అడ్డంకులు ఎదురవుతున్న ప్రదేశాలు మ్యాప్ ద్వారా సిబ్బంది వివరించారు.

డ్రైనేజీ అభివృద్ధికి ప్రతిపాదనలు రూపొందించాలని అధికారులకు ఎమ్మెల్యే సూచించారు.జాతీయ ఉపాధి హామీ పథకం నిధులు నియోజకవర్గానికి రూ.20 కోట్లు కేటాయించిన నేపథ్యంలో డ్రైనేజీల అభివృద్ధికి ఇరవై శాతం నిధులు కేటాయించినట్లు డీఈఈ సత్యనారాయణ వివరించారు.

అవనిగడ్డలోని కరకట్ట నుంచి సీతాయమ్మ హొటల్,



మండపం మీదుగా మురుగు కాలువ వరకు ఉన్న డ్రైనేజీ, సీతాయిలంక డ్రైనేజీలను అభివృద్ధి చేసేందుకు ఎమ్మెల్యే సూచనల మేరకు ప్రతిపాదనలు రూపొందిస్తున్నట్లు తెలిపారు.

కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ కొల్లూరి వెంకటేశ్వరరావు, ఏఈ భోగాది జగత్, పంచాయతీ ఈఓ తోట శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.

# మచిలీపట్నం బీచ్‌కి మహర్దశ

- ఐదేళ్ల జగన్ పాలనలో పర్యాటకాన్ని పడకేయించారు
- అర్బన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ అథారిటీతో కలిసి వసతులు కల్పిస్తాం
- దేశంలోని ప్రముఖ పర్యాటక ప్రాంతాలకు పోటీగా మంగినపూడి బీచ్ అభివృద్ధి చేస్తాం
- గనులు, భూగర్భ వనరులు & ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర

**మచిలీపట్నం,మహానాడు:**
బందరుకు మణిహారంలా నిలిచే మంగినపూడి తీరాన్ని దేశంలోని ప్రముఖ పర్యాటక ప్రాంతాలకు పోటీగా అభివృద్ధి చేస్తామని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు & ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. అర్బన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ అథారిటీ ప్రతినిధి కిరణ్‌తో కలిసి మంగినపూడి బీచ్ సందర్శించారు. వసతులు, రక్షణ చర్యలు గురించి పర్యాటకులను అడిగి తెలుసుకున్నారు.

గతంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో బీచ్ లో అనేక అభివృద్ధి పనులు చేశామని, తర్వాత అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి పనుల్ని పడకేయించారని మండి పడ్డారు. అభివృద్ధి పనులు చేయకపోగా ఉన్న పనుల్ని కూడా నాశనం చేశారు. మట్టి అమ్ముకుని బీచ్ పరిసరాలను నాశనం చేశారు. తీర ప్రాంతంలో విధ్వంసం సృష్టించారు. కూటమి



అధికారంలోకి వచ్చాక మంగినపూడి బీచ్ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్నాం అన్నారు.

త్వరలోనే ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యంతో బీచ్ పరిసరాల్లో సదుపాయాలు కల్పిస్తాం అన్నారు. అవసమైన మేరకు హొటల్స్, రిసార్ట్స్, బీచ్ డెవలప్మెంట్ కార్యక్రమాలకు శ్రీకారం చడతాం. భద్రతతో కూడిన ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పాటు చేస్తామని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.

# పేకాట క్లబ్‌లు తెరిపించేందుకు కృషి చేస్తా..

- అనంతపురం టిడిపి ఎమ్మెల్యే వెంకటేశ్వర ప్రసాద్

**అనంతపురం,మహానాడు:**
టీడీపీ ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. అనంతపురమే కాదు రాష్ట్రవ్యాప్తంగా పేకాట క్లబ్‌లు తెరిపించే అంశాన్ని సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్తానన్నారు. ఈ విషయంపై ఇప్పటికే కలెక్టర్‌తో మాట్లాడానని తెలిపారు. ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ పేకాట ఆడకపోవడం వల్ల మనిషి జీవితకాలం తగ్గిపోయిందని చెప్పారు.



# పార్టీలు మారి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారు

- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

**హైదరాబాద్,మహానాడు:**
పార్టీలు మారి, పరువు తీసి, మొత్తం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసి ఇంకా ఆవేదన చెందుతున్నాం బాధపడుతున్నాం అంటే ఎట్లా అధ్యక్ష అని ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డిని ఉద్దేశించి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఏ మొహం పెట్టుకొని ఇంకా మాట్లాడుతున్నారు అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

సబితా ఇంద్రా రెడ్డిని 2004 ముందు కాంగ్రెస్ పార్టీలో చేర్చుకొని ఎమ్మెల్యేగా టికెట్ ఇచ్చారు. ఆ తర్వాత పార్టీ అధికారంలోకి రాగా ఆమెకు మంత్రి పదవిని ఇచ్చారు. 2009లో మళ్లీ టికెట్ ఇచ్చి మంచి పోర్ట్ పోలియోతో మంత్రిగా గౌరవించారు. దశాబ్ద కాలం పాటు అత్యంత ముఖ్యమైన మంత్రి పదవులు వారు అనుభవించారు. 2014లో కూడా వారికి కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇచ్చింది. అదృష్టమో దురదృష్టమో 2014లో కాంగ్రెస్ పార్టీ అధికారాన్ని కోల్పోయింది.

ఆ సమయంలో అఖిల భారత కాంగ్రెస్ కమిటీ పెద్ద హృదయంతో నన్ను ప్రతిపక్ష నేతగా నిర్ణయించింది. ఒక దళితుడిని ప్రతిపక్ష నేతగా ఈ రాష్ట్ర చరిత్రలో ఏ పార్టీ చేయలేదు.. మొట్టమొదటిసారి కాంగ్రెస్ పార్టీ చేసి అక్కడ కూర్చోబెట్టింది. దశాబ్దకాలం మంత్రి పదవులు అనుభవించిన సబితా ఇంద్రారెడ్డి నా వెనుక ఉండి నన్ను ఎల్‌ఓపిగా నిలబెట్టాల్సింది పోయి .. అధికారం కోసం పార్టీ మారారు.

అప్పుడు నాతో సహా పలువురు నాయకులు వారి ఇంటికి వెళ్లి పోవద్దు అమ్మ అని అడిగాం. మీరు పోతే ఎల్‌ఓపి



హోదా పోతుంది కాంగ్రెస్ పార్టీ పరువు పోతుంది కాంగ్రెస్ పార్టీలో అన్ని పదవులు అనుభవించారు ఇప్పుడు ఎమ్మెల్యేగా ఉన్నారు పార్టీ మీకు ఏం తక్కువ చేసింది కావాలంటే భవిష్యత్తులో ఇంకా చేస్తుంది మీ అబ్బాయికి కాంగ్రెస్ పార్టీ ఎంపీ టికెట్ ఇచ్చింది ఆలోచన చేయండి అని పదే పదే బతిమిలాడితే ఒక్కసారి అయినా ఆలోచన చేశారా.. ఏం ఆలోచన చేశారు.

నీ అధికారం కోసం మీ స్వార్థం కోసం నాకు ఎల్‌ఓపి లేకుండా చేయడం కోసం టిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఇవాళ మీరు ఆందోళన చెందుతున్నారు ఆవేదన చెందుతున్నారంటే అర్థం లేదు.. ఆవేదన చెందాల్సింది ఆందోళన చెందాల్సింది ఎవరు అధ్యక్ష?

# ప్రజా సమస్యల పరిష్కారానికి పెద్దపీట

- రెండవ రోజు “ప్రజాదర్బార్”
- సమస్యల పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలి
- రాష్ట్ర ఆర్థిక & ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్

**అనంతపురం, జులై 31,మహానాడు:**
ఆర్థిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ వరుసగా రెండవ రోజు “ప్రజా దర్బార్” కార్యక్రమాన్ని నిర్వహించారు. బుధవారం అనంతపురం ఆర్.అండ్.బి అతిథి గృహంలో మంత్రి పయ్యావుల కేశవ్ ప్రజలు, నాయకుల నుంచి అర్జీలను స్వీకరించడం జరిగింది. ఇందులో భాగంగా ప్రజల సమస్యలను మంత్రి



క్షుణ్ణంగా అడిగి తెలుసుకోవడం జరిగింది. సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని ప్రజలకు మంత్రి భరోసా కల్పించారు.

ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని





రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి పెద్దపీట వేస్తోందన్నారు. ప్రజాదర్బార్ నిర్వహించడం ద్వారా ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకునే అవకాశం ఉంటుందని ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు.

ప్రజాదర్బార్‌లో వచ్చిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలని మంత్రి సూచించారు. తక్షణమే సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.

# ఒక్క ఏడాదిలోనే 30లక్షల మంది కుక్క కాటుకు గురి

**న్యూఢిల్లీ,మహానాడు:**
ఒక్క 2023లోనే దేశ వ్యాప్తంగా 30.5 లక్షల కుక్కకాటు కేసులు నమోదయ్యాయని కేంద్ర ప్రభుత్వం మంగళవారం పార్లమెంటుకు తెలియజేసింది.ఇది మాత్రమే కాదు, 2860 మంది మరణించారు.



ఫిషరీస్, పశుసంవర్ధక మరియు పాడి పరిశ్రమల శాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ అలియాస్ లలన్ సింగ్ లోక్ సభలో లేవనెత్తిన ఒక ప్రశ్నకు సమాధానంగా లిఖితపూర్వక సమాధానంలో ఆయన ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ అమలు చేసిన సమీకృత వ్యాధి నిఘా కార్యక్రమం (ఐడిఎస్‌పి)లో వచ్చిన డేటా ప్రకారం, 2023లో కుక్క కాటు కేసుల సంఖ్య మొత్తం 30,43,339 కేసులు నమోదయ్యాయి. ఈ క్రమంలో కుక్కకాటుతో 2860 మంది చనిపోయారని తెలియచేశారు.

నేషనల్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్, ఆరోగ్య మంత్రిత్వ శాఖ 12వ పంచవర్ష ప్రణాళిక నుండి వచ్చిన నివేదిక ప్రకారం, 2023 సంవత్సరంలో దేశంలో రేబిస్ నివారణ మరియు నియంత్రణ కోసం అండమాన్ మరియు నికోబార్ దీవులు మరియు లక్షద్వీప్ మినహా అన్ని రాష్ట్రాలు మరియు కేంద్ర పాలిత ప్రాంతాలలో జాతీయ రేబిస్ నియంత్రణ కార్యక్రమాన్ని అమలు చేసింది.ఇందులో భాగంగా యాంటీ రేబిస్ వ్యాక్సిన్‌ల సంఖ్య 46,54,398 ఇచ్చినట్లు సమాచారం.

అంతేకాకుండా, కుక్క కాటు కేసులను నియంత్రించ డానికి కుక్కల జనాభా నిర్వహణ ఒక ముఖ్యమైన పని అని సింగ్ చెప్పారు. ఈ విషయంలో, అనేక స్థానిక సంస్థలు యానిమల్ బర్త్ కంట్రోల్ ప్రోగ్రామ్ మరియు యాంటీ రేబిస్ వ్యాక్సినేషన్‌ను అమలు చేస్తున్నాయి, దీని కోసం కేంద్ర ప్రభుత్వం యానిమల్ బర్త్ కంట్రోల్ రూల్స్, 2023ని రూపొందించిందని సభకు తెలియచేశారు.

ప్రతి రాష్ట్రానికి జంతు వ్యాధుల నివారణకు కేంద్రం ప్రత్యేక నిధులుకూడా ఇస్తోందని తెలియచేశారు. జంతు వ్యాధుల నియంత్రణకు రాష్ట్ర సహాయం కింద కేంద్ర ప్రభుత్వం కూడా నిధులు ఇస్తోందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా రేబిస్ వ్యాక్సినేషన్ కోసం నిధులను ఉపయోగించుకోవచ్చు.

# ఐదుగురు ఆలయ ఈఓల సస్పెన్షన్

**నెల్లూరు,మహానాడు:**
వైకాపా పాలనాకాలంలో ఆలయాల్లో ఇష్టానుసారంగా వ్యవహరించిన ఈఓలను ప్రభుత్వం సస్పెండ్ చేసింది. శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలోని పలు ఆలయాల్లో పని చేసిన ఐదుగురు ఈఓలు అధికార దుర్వినియోగం చేసినట్లు తేలడంతో వారిని సస్పెండ్ చేస్తూ దేవాదాయ, ధర్మాదాయ శాఖ కమిషనర్ ఎస్.సత్యనారాయణ మంగళవారం ఉత్తర్వులు జారీచేశారు. ఈఓలు డి.వెంకటేశ్వర్లు, వి.గిరికృష్ణ, బి.మల్లికార్జునరెడ్డి, యు. జానకమ్మ, కె.పి.వి.ప్రసాద్ లపై చర్యలు తీసుకున్నారు.

తిరుపతి జిల్లా సూళ్లూరుపేటలోని చెంగాళమ్మ పరమేశ్వరి ఆలయ ఈఓగా పనిచేస్తున్న డి.వెంకటేశ్వర్లు.. నెల్లూరు జిల్లా జొన్నవాడలోని మల్లికార్జునస్వామి కామాక్షితాయి అమ్మవారి దేవస్థానంలో ఈఓగా పనిచేసినప్పుడు పాల్పడిన అక్రమాలపై చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు.

ప్రస్తుతం నెల్లూరులోని శ్రీ వేదగిరి లక్ష్మీ నరసింహస్వామి ఆలయ ఈఓగా పనిచేస్తున్న వి.గిరికృష్ణ.. గతంలో జొన్నవాడలోని శ్రీ మల్లికార్జునస్వామి కామాక్షితాయి అమ్మవారి దేవస్థానంలో ఈఓగా పనిచేసినప్పుడు పాల్పడిన అక్రమాలపై చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు.

ప్రస్తుతం నెల్లూరు గ్రామ దేవత ఆలయంలో ఈఓగా పనిచేస్తున్న మల్లికార్జునరెడ్డి గతంలో వింజమూరు మండలం నల్లగొండ్లలోని శ్రీ గృహమల్లేశ్వర, నరసింహస్వామి ఆలయంలో పనిచేసినప్పుడు పాల్పడిన అక్రమాలపై సస్పెండ్ చేశారు.

ఉలవపాడు మండలంలోని శ్రీ నీలకంఠేశ్వరస్వామి ఆలయ ఈఓలుగా పనిచేసిన కె.పి.వి. ప్రసాద్, జానకమ్మ ఆలయ భూముల్లో అక్రమంగా మైనింగ్ జరుగుతున్నా అడ్డుకోకపోవడంతో పాటు.. వారికి సహకరించారని నిర్ధారణ కావడంతో సస్పెన్షన్ వేటు పడింది.

జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || గురువారం 01, ఆగస్టు 2024

# చావడం కాదు.. బతకడం ముద్దు..

- ఆత్మహత్యలు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దుతాం
- గీతన్న, నేతన్న వేరు కాదు
- రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్, మహానాడు :**

చేనేత కార్మికుల సమస్యలను పరిష్కరించి ఆత్మహత్యలు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దుతామని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ శాసనసభలో అన్నారు. సిరిసిల్ల చేనేత కార్మికుల ఆత్మహత్యలు జరుగుతున్నాయని రాజకీయాలకు అతీతంగా చావడం కాదు బతకడం ముద్దు అని, పోరాడడం ముఖ్యం అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ...

సిరిసిల్ల చేనేత మంత్రులుగా నేను, శ్రీధర్ బాబు, విప్ ఆది శ్రీనివాస్ ప్రభుత్వం వచ్చిన తరువాత చేనేత కార్మికుల పక్షాన అన్ని చర్యలు తీసుకుంటున్నాం. గత ప్రభుత్వం చేసిన కార్యక్రమాలు కంటిన్యూ చేయాలని అనుకున్నప్పటికీ ప్రత్యామ్నాయ పనులు ఇవ్వాలని నిర్ణయించాం. ప్రభుత్వం వచ్చాక అంత్యోదయ కార్డులు తీయలేదు. 2014 కి ముందు సిరిసిల్లలో 12 వేల అంత్యోదయ కార్డులున్నాయి. తెలంగాణ వచ్చిన తరువాత ప్రభుత్వం మారగానే అంత్యోదయ కార్డులు ఎత్తేశారు.

### మారనున్న చేనేత కార్మికుల జీవన శైలి

తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు రాష్ట్రం వచ్చిన తరువాత, ఇప్పుడు కూడా చేనేత కార్మికులకు ఇబ్బందులు ఉన్నాయి. రాష్ట్రంలో దాదాపు 45 వేల పవర్ లూమ్స్ ఉంటే సిరిసిల్లలోనే 35 వేల పవర్ లూమ్స్ ఉన్నాయి. మహదేవ్ పూర్ మా జిల్లాలోనే ఉంది ఓ దగ్గర ఇక్కత్ చీరలు, గద్వాల్ చీరలు, నారాయణపేటలో మరో రకమైన చీరలు తయారవుతాయి. సిద్దిపేటలో గొల్లభామ చీరలు ఇలా డిఫరెంట్‌గా తయారవు తాయి. క్వాలిటీ ఆఫ్ ప్రొడక్షన్స్‌కి సంబంధించి ప్రభుత్వాన్ని కూడా కోరుతున్న.

సిరిసిల్ల చేనేత కార్మికులకు సంబంధించిన జీవన శైలిని మార్చడానికి నేను పార్లమెంట్ సభ్యుడిగా ఉన్నప్పుడు విద్య వ్యవస్థ పెరగాలని కేంద్రీయ విద్యాలయాలు తెచ్చిన, బీడీ కార్మికులకు, చేనేత కార్మికులకు ఈఎస్ఐ హాస్పిటల్ తెచ్చాం. సిరిసిల్ల చేనేత కార్మికుల ఆత్మహత్యలు జరుగుతున్నాయని రాజకీయాలకు అతీతంగా చావడం కాదు బతకడం ముద్దు అని పోరాడడం ముఖ్యం అని చెప్పినం. సిరిసిల్ల చేనేత కార్మికులకు పైసలు ఇవ్వలేదని అంటున్నారు. గతంలో ఉన్న అప్పులు ప్రభుత్వాలు మారుతూ ఉంటే అప్పులు కట్టుకుంటూ పోవాల్సిందే. గత ప్రభుత్వం చేసిన బకాయిలు చెల్లించుకుంటుపోతున్నాం. చేనేత కార్మికులపై రాజకీయంగా శ్రీధర్ బాబు, నేను జిల్లా మంత్రులుగా విప్ ఆది శ్రీనివాస్ సెక్రటరీనీ కలిసి సమస్య పరిష్కారంపై



చర్చించాం.

### టెక్స్ టైల్ పార్క్ మేమే తెచ్చాం

ఆనాడు నేను పార్లమెంట్ సభ్యుడిగా, శాసనసభ్యులు, కావూరి సాంబశివరావు మీరు టెక్స్ టైల్ మంత్రిగా తెచ్చాం. టెక్స్ టైల్ పార్క్ సిరిసిల్ల అంత పెద్దది ఉండగా వరంగల్ కి ఇవ్వడాన్ని నేను వ్యతిరేకిస్తలెను. కానీ సిరిసిల్ల వదిలిపెట్టి వరంగల్ కి పోయి సూరత్ లో ఉన్నవాళ్ళకి ఇవ్వాలని ప్రయత్నం చేస్తున్నారు. నా సిరిసిల్ల జిల్లా నేతన్నలకు తీసుకోవాలి. సిరిసిల్ల టెక్స్ టైల్ పార్క్‌కి, సిరిసిల్ల చేనేత కార్మికుల కోసం చేనేత వర్గాలకు న్యాయం చేయండి. గౌరవ పార్లమెంట్ సభ్యులు కేంద్రమంత్రి సిరిసిల్లకు టెక్స్ టైల్ పార్క్ తేవాలని విజ్ఞప్తి చేస్తున్నా. కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు ఒకటి టెక్స్ టైల్ పార్క్ ఇస్తే దానిని సిరిసిల్లకు తేవాలని సభ ద్వారా విజ్ఞప్తి చేస్తున్న. సిరిసిల్ల శాసన సభ్యులతో జిల్లా నేతలకు రాజకీయాలకు సంబంధం లేదు మేమంతా వస్తాం.

### గీతన్న నేతన్న వేరు కాదు

గీతన్న నేతన్న ఒకటే తాను మీద నడిచే వ్యక్తులుగా అడుగుతున్న. తప్పకుండా వాళ్ల బాధ్యత మా మీద ఉంటుంది. చేనేత కార్మికులకు జీవో నెంబర్ 1 తెచ్చి ప్రభుత్వం అవసరమైన వస్త్రం కొనుగోలు చేయాలని నిర్ణయించింది. ముఖ్యమంత్రి సూచన మేరకు సిరిసిల్ల చేనేత కార్మిక వర్గానికి ఆనాటి నుండి ఉన్న సమస్యలపై చర్చ చేసి మార్గదర్శకత్వం ఇచ్చి ఆత్మహత్యలు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దుతాం. అందరూ భాగస్వామ్యం కావాలి. కేంద్రం కూడా సహకరించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

# సక్సెస్ అయిందని కళ్లమంట!

- బస్సుల్లో మహిళల ఉచిత ప్రయాణాలపై వీడియోలు
- అవమాన పరిచే విధంగా తీసిన వారిపై చర్యలు
- రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్, మహానాడు:**

కళ్ల మంటతోనే... ఆర్టీసి బస్సుల్లో మహిళల ఉచిత ప్రయాణాలపై కావాలని కొన్ని వీడియోలు సోషల్ మీడియాలో వస్తున్నాయని, వాటి మీద చర్యలు తీసుకోనున్నట్లు రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. అసెంబ్లీలో జరిగిన చర్చలో ఆయన మాట్లాడుతూ..

హుజురాబాద్ నుండి జమ్మికుంట వెళ్తున్న బస్సులో ఊరికే వెళ్లి పాయలు తీసుకుంటూ వెళ్తున్నారని వీడియోలు వచ్చాయి. రవాణా శాఖ మంత్రిగా డిసెంబర్ 9 నుంచి మహిళలకు ప్రవేశపెట్టిన ఉచిత బస్సు సౌకర్యం పై స్కీమ్ సక్సెస్ అయిందని మొదటి నుండి కల్ల మంట జరుగుతుంది. ఆటో కార్మికుల పేరు మీద మాట తెస్తున్నారు. మీకు మహిళలు బస్సుల్లో ఉచితంగా ప్రయాణం చేయడం ఇష్టం లేదా? వాళ్ళని అవమానపరిచే విధంగా మాట్లాడుతున్నారు. ఇప్పటి వరకు ఆర్టీసీలో 70 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం చేశారు.

మహిళలను అవమాన పరిచే విధంగా ఏం పని లేక తిరుగుతున్నారనీ అవహేళన గా వస్తున్న వీడియోల మీద చర్యలు




తీసుకోవాలి. మెట్రో వచ్చిన తరువాత 5 లక్షల మంది ప్రయాణికులు వెళ్తున్నారు. అప్పుడు ఆటోల మీద ప్రభావం పడలేదా...? ఓల ,ఉబర్ వాళ్ళు తరువాత ప్రభావం పడలేదా..? ఒక పరిణామం జరిగినప్పుడు ఇంకో పరిణామం మీద ప్రభావం పడుతుంది.

ఆ ప్రభావం పడకుండా సూచనలు చేయాలి. అవహేళనగా వీడియోలు ఎవరు సృష్టిస్తే వారి మీద చర్యలు తీసుకోవాలి. షూటింగ్‌లు చేసి పెట్టే వీడియోలపై చర్యలు తీసుకుంటామని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.

# గొంతెత్తడమే తప్పా?

- సీఎం వ్యాఖ్యలపై మండిపడ్డ మాజీ మంత్రి హరీష్
- మహిళా ఎమ్మెల్యేలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్

**హైదరాబాద్, మహానాడు :**

అసెంబ్లీలో బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలపై రేవంత్ చేసిన అనుచిత వ్యాఖ్యల పట్ల మాజీ మంత్రి హరీష్‌రావు ఫైర్ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నిండు అసెంబ్లీ సాక్షిగా బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలపై రేవంత్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నా. ఇది యావత్ మహిళా లోకానికి జరిగిన అవమానం. ముఖ్యమంత్రి వెంటనే బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నాం.

పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో అసెంబ్లీ సమావేశాలు ఎంతో హుందాగా నిర్వహించాం. ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచాం. సభా సంప్రదాయాలను తుంగలో తొక్కుతూ, ప్రతిపక్షాల గొంతును నొక్కుతూ కాంగ్రెస్ అనుసరిస్తున్న వైఖరి గర్హనీయం. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రతిపక్షంగా మేము ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడమే తప్పా.? రైతన్నల ఆత్మహత్యలు, నేతన్నల మరణాలు, ఆటో కార్మికుల బలవన్మరణాలపై ప్రభుత్వాన్ని నిలదీడయడమే మేము



చేసిన తప్పా.?

విద్యార్థులు, నిరుద్యోగుల సమస్యల పట్ల అసెంబ్లీ సాక్షిగా గొంతెత్తడమే మేము చేస్తున్న తప్పా.? మందబలంతో కాంగ్రెస్ ప్రదర్శిస్తున్న ఈ దురహంకారాన్ని రాష్ట్ర ప్రజలందరూ చూస్తున్నారు. కాంగ్రెస్ చేస్తున్న ఒక్కో తప్పును లెక్కబెడుతున్నరని హరీష్ రావు అన్నారు.

# వైఎస్ఆర్సీపీకి షాక్ ఇచ్చిన కుప్పం నేతలు

**కుప్పం, మహానాడు:**

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సొంత నియోజకవర్గం కుప్పంలో వైసీపీ కార్యాలయం శాశ్వతంగా మూతపడనుంది. సరైన నాయకులు లేకపోవడంతో కుప్పం వైసీపీ కార్యాలయం హోటల్‌గా మారింది. ఎమ్మెల్సీ భరత్ అందుబాటులో లేరు, ఫోన్లు కూడా తీయడం లేదని వైసీపీ శ్రేణులు పేర్కొంటున్నాయి. నారా భువనేశ్వరి పర్యటనతో కుప్పంలో వలసలు భారీగా పెరిగాయి. దీంతో వైసీపీ కౌన్సిలర్లు టీడీపీలో చేరేందుకు సిద్ధమవుతున్నారు. ఎమ్మెల్సీ శ్రీకాంత్ తో కలిసి వైసీపీ కౌన్సిలర్లు అమరావతికి బయల్దేరారు. నేడో రేపో కుప్పం మున్సిపాలిటి టీడీపీ కైవసం కానుంది.




# విద్యార్థిని ఆత్మహత్య మనసును కలిచివేసింది

- రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి బాల వీరాంజనేయస్వామి

**శ్రీకాకుళం, మహానాడు:**

శ్రీకాకుళం జిల్లా నందిగాం అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలలో ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య ఘటనపై రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా బాల వీరాంజనేయ స్వామి విచారం వ్యక్తం చేశారు. ఘటనపై శ్రీకాకుళం జిల్లా కలెక్టర్, ఎస్పీలతో మాట్లాడారు. వివరాలు అడిగి తెలుసుకుని, ఘటనపై పూర్తిస్థాయి ధర్యాప్తు జరపాలని మంత్రి ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... విద్యార్థిని ఆత్మహత్య ఘటన విచారకరమని, తన మనసును తీవ్రంగా కలిచివేసిందన్నారు. ఏమైనా సమస్యలు ఉంటే ఉపాధ్యాయుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవాలి తప్ప విద్యార్థులు మనో



ధైర్యాన్ని కోల్పోవద్దని, క్షణికావేశంలో ప్రాణాలు తీసుకుని బంగారు భవిష్యత్తును పాడు చేసుకోవద్దని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థిని కుటుంబ సభ్యులకు మంత్రి ప్రగాడ సానుభూతి తెలిపారు.

# సచివాలయంలో మహిళా వీఆర్వోపై వేధింపులు

**రాయచోటి, మహానాడు:**

రాయచోటి మండలం చెన్నముక్కపల్లి గ్రామ సచివాలయంలో పనిచేస్తున్న మహిళా వీఆర్వోపై వేధింపులకు పాల్పడిన




ఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. చెన్నముక్కపల్లికి చేందిన చవాకుల రాజేష్ తనను వేధింపులకు గురి చేస్తున్నాడని బాధిత మహిళా వీఆర్వో ఆరోపించింది.

ఈ సందర్భంగా బాధిత మహిళా వీఆర్వో మాట్లాడుతూ... సచివాలయానికి రాలేదంటూ తాను చెప్పినట్లు వినాలని వేధిస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేసింది. తాను ఎక్కడికి వెళ్ళినా అక్కడికి వచ్చి ఫోటోలు తీసి, బ్లాక్ మెయిల్ చేస్తున్నాడు. రాత్రిళ్ళు ఫోన్ చేసి బెదిరిస్తున్నాడు.

కలెక్టర్ ఆఫీస్‌లో రాత్రి 12 గంటలైనా పనిచేస్తారని, నువ్వెందుకు పనిచేయవంటూ వేధింపులకు గురిచేస్తున్నాడు. అంతేకాకుండా ఉన్నతాధికారులకు తప్పుడు ఫిర్యాదులు చేస్తున్నాడంటూ, రాజేష్ వేధింపుల నుండి తనను రక్షించాలని బాధిత మహిళా వీఆర్వో కన్నీటి పర్యంతమైంది.

# లోకేష్ చొరవతో పాఠశాల పునఃప్రారంభం

**వినుకొండ (నూజెండ్ల), మహానాడు :**

విద్యార్థులు లేరన్న సాకుతో గత వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసి కమ్మవారిపాలెం ప్రభుత్వ పాఠశాలను మూసివేశారు. దీంతో గ్రామంలోని విద్యార్థులు పాఠశాల లేక సుదూర ప్రాంతాలకు వెళ్లి చదువుకోవాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. దీంతో టీడీపీ గ్రామ నాయకులు గంగినేని రాధాకృష్ణ (బాబు), మేదరమెట్ల శ్రీనివాసరావు, పాస్టర్ ప్రభుదాస్ లు స్థానిక శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు సహకారంతో విద్య, ఐటీ శాఖ మాత్యులు నారా లోకేష్‌ని కలిసి పాఠశాలను పునరుద్ధరించాలని కోరారు. దీనిపై స్పందించిన మంత్రి లోకేష్ వెంటనే కమ్మవారిపాలెం ప్రభుత్వ పాఠశాలను తిరిగి ప్రారంభించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

పేద మధ్యతరగతి ప్రజలకు చదువుల సరస్వతిని దరి



చేర్చేందుకు లోకేష్ చూపిన చొరవపట్ల గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.



# నందిగామ మున్సిపాలిటీ టీడీపీ కైవసం!

- ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

**నందిగామ, మహానాడు :**

నందిగామ మున్సిపాలిటీ పీఠాన్ని త్వరలో కైవసం చేసుకోబోతున్నట్లు ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. నందిగామ వైసీపీ నుంచి టీడీపీలోకి వలసలు క్రమంగా పెరుగుతున్నాయి. తాజాగా మరో కౌన్సిలర్ వైసీపీని వీడి టీడీపీలోకి చేరారు. ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య సమక్షంలో కౌన్సిలర్ తానూరి రాము పార్టీ కండువా కప్పుకున్నారు. దీంతో టీడీపీకి కౌన్సిలర్ల బలం 12కు పెరిగింది. అంతేగాకుండా చైర్మన్ వరలక్ష్మి, వైస్‌చైర్మన్ అకాల మరణంతో 11, 7 వార్డుల ఎన్నికలు అనివార్యమయ్యాయి. దీంతో కౌన్సిల్లో వైసీపీ సంఖ్యా బలం 5కు పడిపోయింది.

# వాలంటీర్లకు చెల్లించిన వేతనాలను జగన్ నుంచి రాబట్టాలి

- వాలంటీర్ల పిటిషనర్ షేక్ సిద్ధిక్

**అమరావతి, మహానాడు :**

గతంలో వాలంటీర్లకు చెల్లించిన వేతనాలను జగన్ నుంచి రాబట్టాలని వాలంటీర్ల పిటిషనర్ షేక్ సిద్ధిక్ డిమాండ్ చేశారు. జగన్ అధికారంలో ఉన్నప్పుడు వైసీపీ సానుభూతి పరులను, కార్యకర్తలను ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు కోసం 5 వేల వేతనాన్ని ఇచ్చి వాలంటీర్లను నియమించారు. వాళ్ళ ద్వారా పథకాలు అమలు చేస్తాం అని చెప్పి ప్రభుత్వ ఖజానా నుంచి వేతనాలు ఇస్తూ పార్టీకి పనిచేయించుకున్నారు. వాలంటీర్లు కూడా వైసీపీ కార్యకర్తలుగా వ్యవహరిస్తూ వచ్చారు. కావున గత అయిదేళ్లుగా వాలంటీర్లకు ఇచ్చిన కోట్ల రూపాయల ప్రజాధనాన్ని జగన్ నుంచి రాబట్టాలి. ఒకవేళ టీడీపీ ప్రభుత్వం వాలంటీర్ల వ్యవస్థను పునరుద్ధరిస్తే ఎన్నికల సమయంలో వైసీపీ నాయకుల మాటలు విని రాజీనామా చేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వవద్దని వాలంటీర్లపై హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యాన్ని వేసిన పిటిషనర్ షేక్ సిద్ధిక్ ప్రభుత్వాన్ని కోరారు.





7

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ‖ గురువారం 01, ఆగస్టు 2024








## అధైర్యపడొద్దు..

**తాడేపల్లి, మహానాడు :** మాజీ ముఖ్యమంత్రి, వైయస్ఆర్ సీపీ అధ్యక్షులు వైయస్ జగన్ తాడేపల్లి క్యాంప్ ఆఫీస్‌లో కార్యకర్తలు, ప్రజలు, నేతలు, అభిమానులతో మమేకమయ్యారు. బుధవారం జరిగిన సమావేశంలో అందరినీ పేరుపేరునా పలకరించి వారి కష్టసుఖాలు తెలుసుకున్నారు. కార్యకర్తలు, నాయకులు ఎవరూ అధైర్యపడవద్దు, పార్టీ అండగా ఉంటుందని, అందరం కలిసికట్టుగా ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. రానున్న కాలంలో ప్రతీ కార్యకర్తకు తనతో పాటు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తోడుగా ఉంటుందని వైయస్ జగన్ భరోసానిచ్చారు.

## ఇంకా పెళ్లి కాలేదు.. 100 మంది పిల్లలు



**న్యూఢిల్లీ,మహానాడు:** టెలిగ్రామ్ సీఈఓ పావెల్ దురోవ్ తాజాగా సంచలన ప్రకటన చేశారు. తనకు ఇంకా పెళ్లి కాలేదని, కానీ 100 మంది పిల్లలు ఉన్నారని టెలిగ్రామ్ సీఈఓ పావెల్ దురోవ్ తెలిపారు. '15 ఏళ్ల క్రితం తన ఫ్రెండ్, అతడి భార్యకు పిల్లలు పుట్టే అవకాశం లేకపోవడంతో వీర్యదానం చేయమన్నాడు. తొలుత నవ్వుకున్నా ఆ తర్వాత సమస్య తీవ్రత అర్థమైంది. ఇదొక సామాజిక బాధ్యత అని గుర్తించా. అందుకే 12 దేశాల్లోని 100 జంటలకుపైగా స్పెర్మ్ డొనేట్ చేశా' అని పేర్కొన్నారు.

## 2,3 తేదీల్లో రాష్ట్రపతి భవన్‌లో గవర్నర్ల సదస్సు



**న్యూఢిల్లీ,మహానాడు:** ఆగస్ట్ 2, 3 తేదీల్లో న్యూఢిల్లీ లోని రాష్ట్రపతి భవన్‌లో గవర్నర్ల సదస్సు జరగనుంది. ఈ సమావేశానికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్, ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రులు హాజరు కానున్నారు. నూతన నేర న్యాయ చట్టాలు, ఉన్నత విద్యలో సంస్కరణలు, యూనివర్సిటీల అక్రిడేషన్, గిరిజన ప్రాంతాల అభివృద్ధి, వెనుకబడిన జిల్లాలు – సరిహద్దు ప్రాంతాల అభివృద్ధిలో గవర్నర్ల పాత్ర తదితర అంశాలపై రెండు రోజుల పాటు చర్చలు జరగనున్నాయి.

### యుపీపీఎస్సీ కొత్త ఛైర్‌పర్సన్‌గా..

## ప్రీతి సుదాన్ నియామకం..



**న్యూఢిల్లీ,మహానాడు:** యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కొత్త ఛైర్ పర్సన్‌గా ప్రీతి సుదాన్ నియమితుల య్యారు. ప్రీతీ సుదాన్ 1983 బ్యాచ్ ఆంధ్రప్రదేశ్ కేడర్‌కు చెందిన రిటైర్డ్ ఐఏఎస్ అధికారి. సూదాన్ ఇంతకు ముందు యుపీపీఎస్సీలో సభ్యురాలిగా ఉండేది. ఆమె గతంలో ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ కార్యదర్శితో సహా వివిధ పదవులను నిర్వహించారు.

## ఎమ్మెల్యేను కలిసిన బాపు శిష్యుడు

**అవనిగడ్డ, మహానాడు:** ప్రఖ్యాత చిత్రకారుడు దివంగత బాపు శిష్యుడు, నరసాపురం పట్టణానికి చెందిన చిత్రకారుడు, కళారత్న బిరుదాంకితులు కదలి సురేష్, విజయవాడ మన గ్రామం అధినేత మొవ్వ రామకృష్ణ బుధవారం అవనిగడ్డలో ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఆగస్టు నాలుగో తేదీ



దివిసీమ గాంధీ, ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి, దివిసీమ పునర్నిర్మాత మండలి వెంకట కృష్ణారావు జయంతి పురస్కరించుకొని కదలి సురేష్ చిత్రించిన మండలి వెంకట కృష్ణారావు – ప్రభావతి దంపతుల చిత్రాన్ని బుద్ధప్రసాద్ – విజయలక్ష్మి దంపతులకు బహుకరించారు. ఈ సందర్భంగా వారిని బుద్ధప్రసాద్ ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ పాల్గొన్నారు.

### బిఆర్ఎస్ శాసనసభ్యులు

## వ్యవహరిస్తున్న సరైనది కాదు

- పీపుల్స్ బడ్జెట్‌ను బిఆర్ఎస్ తట్టుకోలేకపోతున్నది
- ద్రవ్య వినిమయ బిల్లు పై చర్చ సందర్భంగా శాసనసభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



**హైదరాబాద్,మహానాడు:** కాంగ్రెస్ ప్రభుత్వంలో ఏర్పడిన ఇందిరమ్మ రాజ్యంలోని ప్రజా ప్రభుత్వం ఈ వార్షిక సంవత్సరం పీపుల్స్ బడ్జెట్ ప్రవేశపెట్టిన సందర్భంగా రాష్ట్ర ప్రజలు హర్షాతిరేకాలు ప్రదర్శిస్తుంటే బిఆర్ఎస్ తట్టుకోలేక పోతున్నది. సభా మర్యాదలు, సభలో విలువలు, సభా సంప్రదాయాలు పాటించ కుండా సభలో చప్పట్లు కొడుతూ శాసనసభ సంప్రదాయాలను మంట కలుపుతున్నారు.

టిఆర్ఎస్ 10 సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పుడు ఎల్ఓపిగా నేను ఎదురుగానే కూర్చున్నాం. మమ్మల్ని మాట్లాడకుండా గొంతు నొక్కినప్పుడు, అవహేళన చేసినప్పుడు ఎప్పుడు కూడా ఇలా బీఆర్ఎస్ మాదిరిగా వ్యవహరించ లేదు. సభా సంప్రదాయాలు, విలువలు మీ, మర్యాదలను పాటించకుండా వెల్ ల్లోకి దూసుకొచ్చి చప్పట్లు కొట్టలేదు. బిహారీ శాసనసభ్యులు వ్యవహరిస్తున్న సరైనది కాదు అంటూనే ద్రవ్య వినిమయ బిల్లు పాస్ చేయాలని స్పీకర్‌ను కోరారు.

# పేదవాడి సొంతింటి కల తెలుగుదేశంతోనే సాధ్యం

- పేదల కలలపై నీళ్లు చల్లిన వైసీపీ
- ఎన్డీఏ ప్రభుత్వంలో జర్నలిస్టులకు ఇళ్లు
- ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, మాజీ మంత్రి నెట్టెం శ్రీరఘురామ్

**జగ్గయ్యపేట, మహానాడు:** పేదవాడి సొంతింటి కల తెలుగు దేశంతోనే సాధ్య మని ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, మాజీ మంత్రి నెట్టెం శ్రీరఘురామ్ అన్నారు. పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చే సరికి ప్రభుత్వ ఖజానాలో పైసా లేదు. ఏ శాఖలో చూసినా అప్పులే కనపడుతున్నాయి తప్ప ఆదాయ వనరులు ఏమి లేవు. బాధ్యతలు చేపట్టిన మొదటి రోజే కీలకమైన ఐదు హామీలు అమలుకై ఐదు ఫైళ్లపై ముఖ్యమంత్రి చంద్రబాబు సంతకం చేశారు. వేలాది మంది నిరుద్యోగులు, రైతులు, 65 లక్షల మంది పింఛనుదారులు, యువత, పేదలకు లబ్ధి చేకూరు తుంది. ఇలా ఇచ్చిన హామీలను ఒక్కక్కటిగా నెరవేర్చు కుంటూ పోతున్న ఎన్డీఏ సర్కారు ఇప్పుడు మరో కీలక నిర్ణయం తీసుకుంది. హౌసింగ్ ఫర్ ఆల్ అనే నినా దంతో చంద్రన్న ప్రభుత్వం ముందుకు సాగుతుం దన్నారు.

### పేదల కలలపై నీళ్లు చల్లిన వైసీపీ

2014లో ప్రతీ పేదవాడికి ఇళ్లు కట్టించాలనే ఉద్దే శంతో ముఖ్యమంత్రి చంద్రబాబు పీఎంఏవై కింద కేంద్ర వాటా రూ.1.80 లక్షలతో పాటు రాష్ట్ర వాటాగా గ్రామీణ ప్రాంతాల వారికి రూ.50 వేలు, పట్టణ ప్రాంతాల వారికి రూ.1 లక్ష సాయం అందించారు. తద్వారా 12 లక్షల మందికి లబ్ధి చేకూరింది. కానీ 2019లో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం పేదల కలలపై నీళ్లు పోసింది. పేదలందరికీ ఇళ్లు



కట్టిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి పట్టాలు మాత్రమే ఇస్తాం ఇళ్లు మీరే కట్టుకోవాలని మాట తప్పింది.

### చిగురిస్తున్న పేదల ఆశలు

కేంద్ర సాయం రూ.1.80 లక్షలు తప్ప పేదల ఇంటి నిర్మాణానికి గత ప్రభుత్వం ఇచ్చింది శూన్యం. ఒక్క పట్టణ ప్రాంత లబ్ధిదారులకు ఉపాధి హామీ పథకం కింద రూ.30 వేలు అందించి చేతులు దులుపుకున్నారు. దాంతోపాటు కేంద్ర గృహ నిర్మాణాల కోసం ఇచ్చిన రూ.5 వేల కోట్లను కూడా దారి మళ్లించారు. ఇళ్ళ స్థలాలకు పట్టణాల్లో 1.5 సెంటు. గ్రామాల్లో 2 సెంట్లు టీడీపీ ఇవ్వగా దాన్ని జగన్ రెడ్డి సెంటుకే దించాడు. తిరిగి తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడటంతో పేదల ఆశలు మరలా చిగురించాయి.

### జర్నలిస్టులకు ఇళ్లు

పేదవాడి ఆశల మేరకే చంద్రబాబు ప్రభుత్వం ఇళ్ల స్థలాలు లేని వారికి గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్లు అందజేయనున్నట్లు తెలిపారు. సొంత స్థలం ఉండి ఇళ్లు నిర్మించుకోలేని వారికి కూడా రాష్ట్ర ప్రభుత్వం సాయం చేయనుంది. పేద మధ్య తరగతి వారి కోసం రూ.4 లక్షలు ఇంటి నిర్మాణానికి అందజేయనున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు తెలి పారు. ఇందులో రాష్ట్ర ప్రభుత్వం వాటా 40% (రూ.1.50 లక్షలు) కాగా కేంద్ర ప్రభుత్వం వాటా 60%(రూ.2.50 లక్షలు) గా ఉంది. ఇళ్ల నిర్మాణంలో పేదలు ఇబ్బందులు పడకూడదనే సదుద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ నిర్ణయం తీసుకన్నారు. వాటితో పాటు జర్నలిస్టులకు కూడా ఎన్డీఏ ప్రభుత్వం ఇళ్లు కట్టించి ఇవ్వనుంది.

### మౌలిక వసతుల కల్పనకు కృషి

గత ప్రభుత్వం హాయంలో ఇళ్ల పట్టా వచ్చి ఇళ్లు నిర్మించుకోలేని స్థితిలో ఉన్న వారికి పీఎంఏవై 2.0 పథకం వర్తించదని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. అయినా వారిని ఒప్పించే దిశగా చంద్రబాబు మంతనాలు చేస్తున్నారు. వాటితో పాటు కోర్టు వివాదం కారణంగా ఇళ్లు కట్టుకోలేకపోయిన అమరావతి, ఇతర ప్రాంతాల్లోని వారికి ఈ పథకం వర్తించేలా చర్యలు తీసుకుంటున్నాం. పీఎంఏవై-1.0 కింద పెండింగ్ లో ఉన్న ఇళ్లను వంద రోజుల్లో 1.25 ఇళ్లను, ఏడాదితో మొత్తంగా 8.25 లక్షల ఇళ్లను పూర్తి చేసి పేదలకు అందించాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తుంది.

కేంద్ర పథకాలను వినియోగించి రహదారులు, విద్యుత్, త్రాగు నీరు వంటి మౌలిక వసతులను దశల వారిగా పూర్తి చేస్తాం.గత ప్రభుత్వం పూర్తి చేయకుండా నిలిపివేసిన ఇళ్లను నిర్మాణాలను కూడా పూర్తి చేసి పేదలకు అందిస్తాం. గత ప్రభుత్వం మాదిరిగా రద్దు చేసే యోచనలో కూటమి ప్రభుత్వం లేదు. ఇది గత ప్రభుత్వం మాదిరిగా రాక్షస ప్రభుత్వం కాదు పేదల పక్షపాత ప్రభుత్వం అని రఘురామ్ పేర్కొన్నారు.


# సాఫ్ట్‌వేర్ ఉద్యోగులకు... సాఫ్ట్‌గా ద్రోహం

- ఇద్దరి ఆత్మహత్యాయత్నం వెనుక నిజాలెన్నో ?
- పెద్ద మిస్టరీ ... వెలుగులోకి ఆర్థిక మోసం
- పోలీసులకు పెద్ద టాస్క్....
- తెరమీదకు రూ.49 కోట్ల లావాదేవీలు ?

(బహదూర్)

**అమరావతి:** బందరులో అలజడి సృష్టించిన ఇద్దరు సాఫ్ట్‌వేర్ ఉద్యోగుల ఆత్మహత్యాయత్నం తుపాను ఇప్పుడు వడ్లమన్నాడు కేంద్రంగా సుడులు తిరుగు తోంది. పోలీసుల దర్యాప్తులో ఇక్కడే తీరం దాటనుంది. విశ్వసనీయ సమాచారం మేరకు ఈ ఆత్మహత్యయత్నం ఎపిసోడ్‌లో మూడో కృష్ణుడి పాత్ర వెలుగు చూస్తోంది. ఈ డీల్ రూ.25 కోట్ల నుంచి ప్రస్తుతం రూ.49 కోట్లకు చేరింది. ఇంత సొమ్ము లావాదేవీలు ఎలా జరిగాయి? ఇందులో సూత్రధారులు, పాత్రధారుల పరిస్థితి ఏమిటి? తెలుసుకోవాలంటే నరాలు తెగే సస్పెన్స్ తప్పదు.

కేరళకు చెందిన ఓ వ్యక్తి నుంచి భారీ మొత్తంలో పెట్టుబడి సేకరించిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు... కజి కిస్థాన్‌లో పని చేసి విదేశీ వ్యాపారానుభవంతో వచ్చిన ఓ వ్యక్తికి ఈ వ్యాపారంలో భాగస్వామ్యం ఉన్నట్టు సమాచారం. ఆక్వా ప్రొడక్ట్సు ఎగుమతుల్లో లావాదేవీలు బాగానే జరుగుతున్నాయి. కనీసం 20 మందికి ఉపాధి లభించింది. అకస్మాత్తుగా సాఫ్ట్‌వేర్ ఉద్యోగులకు చెల్లిం పులు నిలిచిపోయాయి. మూడో భాగస్వామి అజ్ఞాత వాసంలోకి వెళ్లిపోయాడు. పక్కాప్లాన్‌తో తన బంధు వుల పేరిటే ఆర్థిక లావాదేవీలు నిర్వహించిన వడ్ల మన్నాడు పాత్రధారి సాఫ్ట్‌వేర్ ఉద్యోగులను సాఫ్ట్‌గా దెబ్బకొట్టాడని.. కనీసం మాట్లాడటానికి కూడా స్పందించక పోవటంతో... తాము తెచ్చిన సొమ్మును రికవరీ చేయలేమనే ఆందోళనతోనే సాఫ్ట్ వేర్ ఉద్యోగులు ప్రాణాల మీదకు తెచ్చుకున్నారని ఓ వాదన




వినిపిస్తోంది. కానీ... వడ్లమన్నాడు వ్యక్తి మాత్రం కేవలం చెరువుల నిర్వహణ, రొయ్యల ఎగుమతుల్లోనే పాత్రధారి అని మరో వాదన తెరమీదకు వచ్చింది.

### అదొక ఫేక్ కంపెనీ అట

సాఫ్ట్ వేర్ ఉద్యోగులు పెట్టుబడి పెట్టిన కంపెనీ ఓ సూటుకేసు కంపెనీ అని అనుమానాలు వ్యక్తం అవు తున్నాయి. భీమవరం కేంద్రంగా ఈ కంపెనీ చెలామణి అవుతోందట. నెట్‌లో పరిశీలిస్తే.. ఆ కంపెనీ యజ మాని ఫోటో కూడా ఫేక్ అనే సమాచారం వెలుగులోకి వచ్చింది. ఇంతకీ ఈ కంపెనీని నిర్వహించిందెవరు? వడ్లమన్నాడు సూత్రధారా? లేక సైబర్ మోసగాడా? అదే జరిగితే వడ్లమన్నాడు వ్యక్తి వ్యాపార లావాదేవీలు ఎలా నిర్వహించాడో.. అర్థం కాని మిస్టరీ. ఇక ఆత్మ హత్యకు యత్నించిన స్నేహితులూ పక్కా ప్లాన్ అమలు చేశారనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. బెంగ ళూరులో ఓ సాఫ్ట్‌వేర్ కంపెనీలో విధులు నిర్వహించిన వీరిద్దరూ అకస్మాత్తుగా కోట్లకు ఎలా పడగలెత్తారు? బెంగళూరు, హైదరాబాద్, విజయవాడ, మచిలీపట్నం, ముదినేపల్లి మండలంల సింగరాయపాలెంలో ఆస్తులు ఎలా సమకూర్చుకున్నారు? అసలు ఆత్మహత్యకు దారి తీసిన పరిస్థితులేంటీ?

### అదే పెద్ద మిస్టరీ .. సస్పెన్స్

ఆత్మహత్యకు ప్రయత్నించటం ఒక నేరం. ఆత్మ హత్యను ప్రేరేపించటం మరో నేరం. వీటి వెనుక చీటింగ్ ఇంకో నేరం. వెరసి మచిలీపట్నం పోలీసుల ముందు పెద్ద టాస్క్ వికటాట్టహాసం చేస్తున్న మాట వాస్తవం. సాఫ్ట్ వేర్ ఉద్యోగులకు మరో సన్నిహితుడు ఉన్నారు. అతడి నుంచే ఆక్వా వ్యాపారానికి పెట్టుబడి సమీకరించినట్టు భోగట్టా. ఇచ్చిన పెట్టుబడికి .. ఇంత వరకూ రికవరీ లేకపోవడంతోనే మూడో స్నేహితుడు వీరిద్దరిపై పెట్టుబడి రికవరీకి సర్వసాధారణంగా ఒత్తిడి చేయగా... ఈ ఉపద్రవం నుండి తప్పించుకునేందుకే ఆత్మహత్యాయత్నం పావుగా వినియోగించారని అను మానాలు వ్యక్తం అవుతున్నాయి. అయితే.. వీరిద్దరి లోనూ కొంత తేడా కనిపిస్తోంది. బీరులో అత్యధికంగా గడ్డి మందును కలిపి.. తాను మాత్రం తక్కువ మోదాదులో బీరు తాగిన వ్యక్తి ... అవుట్ ఆఫ్ డేంజర్ లో ఉంటే... ఇంకో వ్యక్తి పరిస్థితి విషమంగా మారి నట్లు చెబుతున్నారు. ప్రస్తుతం వీరిద్దరూ విజయవాడ కామినేని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. మరి వివరాలు కోసం ఎదురు చూద్దాం..

# తెదేపా శ్రేణులకు అందుబాటులో మంత్రులు, నాయకులు

- షెడ్యూల్ విడుదల చేసిన పార్టీ కేంద్ర కార్యాలయం

**మంగళగిరి, మహానాడు :** తెలుగుదేశం పార్టీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలనుసారం మంగళగిరి లోని పార్టీ కేంద్ర కార్యాలయంలో రాష్ట్ర మంత్రులు, టీడీపీ జాతీయ నాయకులు పార్టీ శ్రేణుల కోసం అందు బాటులో ఉండనున్నారు. ఎవరెవరు ఏయే తేదీల్లో అందుబాటులో ఉంటారో పార్టీ కార్యాలయం షెడ్యూల్ విడుదల చేసింది.

ఆగస్టు 1న పర్చూరి అశోక్ బాబు (ఎమ్మెల్సీ), దేవినేని ఉమా (మాజీ మంత్రి), 2వ తేదీన గొట్టిపాటి రవికుమార్ (మంత్రి) పల్లా శ్రీనివాస్ యాదవ్ (రాష్ట్ర అధ్యక్షులు), 3వ తేదీన నారా చంద్రబాబు నాయుడు (ముఖ్యమంత్రి, టీడీపీ జాతీయ అధ్యక్షులు), పల్లా శ్రీనివాస్ యాదవ్ (రాష్ట్ర అధ్యక్షులు), 5వ తేదీన కింజరాపు అచ్చెన్నాయుడు (మంత్రి), బొల్లినేని




రామారావు (జాతీయ ఉపాధ్యక్షులు), 6వ తేదీన వంగలపూడి అనిత (మంత్రి), బీదా రవిచంద్ర (జాతీయ ప్రధాన కార్యదర్శి), 7వ తేదీన పొంగూరు నారాయణ (మంత్రి), కేఎస్ జవహర్ (జాతీయ ప్రధాన కార్యదర్శి), 8వ తేదీన బీసీ జనార్దన్ రెడ్డి (మంత్రి), కోట్ల సూర్య ప్రకాష్ (జాతీయ ఉపాధ్యక్షులు), 9వ తేదీన నిమ్మల రామానాయుడు (మంత్రి), పల్లా శ్రీనివాస్ యాదవ్ (రాష్ట్ర అధ్యక్షులు),

10వ తేదీన నారా చంద్రబాబు నాయుడు (ముఖ్యమంత్రి, టీడీపీ జాతీయ అధ్యక్షులు), పల్లా శ్రీనివాస్ యాదవ్ (రాష్ట్ర అధ్యక్షులు), 12వ తేదీన ఆనం రామానారాయణ రెడ్డి (మంత్రి), వర్ల రామయ్య (జాతీయ ప్రధాన కార్యదర్శి) 13వ తేదీన టీజీ భరత్ (మంత్రి), వైకుంఠం ప్రభాకర్ చౌదరి (జాతీయ ప్రధాన కార్యదర్శి), 14వ తేదీన డా. డోలా బాల వీరాంజనేయ స్వామి (మంత్రి), కిషోర్ కుమార్ రెడ్డి (జాతీయ ప్రధాన కార్యదర్శి) అందు బాటులో ఉండనున్నారు.

08

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ | గురువారం 01, ఆగస్టు 2024




### ఒకేసారి 96 మంది
## డీఎస్పీలు బదిలీ

**అమరావతి,మహానాడు:** చంద్రబాబునాయుడు ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. ఒకటి కాదు రెండు కాదు ఒకే సారి 96 మంది డీఎస్పీలను బదిలీ చేసింది. ఈ మేరకు డీజీపీ ద్వారక తిరుమల రావు ఆదేశాలు ఇచ్చారు. 8 మందిని పోలీస్ హెడ్ క్వార్టర్లకు రిపోర్ట్ చేయాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు.

### పశు డాక్టర్ లేని దవాఖానకు
## మేక పిల్లను కట్టి నిరసన



**వికారాబాద్,మహానాడు:** పేరుకే పశు వైద్యశాల.. డాక్టర్లు లేని దవాఖాన ఎందుకు? పశువుల దవాఖాన తెరుస్తారా లేదా? ఈ ఆసుపత్రికు ఎప్పుడు తాళమే ఉంటుంది. పశువులకు వైద్యం చేయడానికి పశువుల డాక్టర్ రాడు. పశువులకు వైద్యం చేయడు. డాక్టర్ రాకపోవడం ఆసుపత్రి తెరవకపోవడంతో నిరసనగా.. వికారాబాద్ జిల్లా దారూర్ మండలం నాగారం గ్రామంలో, దశరథ్ అనే ఓ రైతు వైద్యం అందక చనిపోయిన తన ఒక మేక పిల్లను ఆసుపత్రి పైన ఉన్న బోర్డు దగ్గరకట్టేసి నిరసన తెలిపిన పరిస్థితి. పశువులకు వైద్య అందక గ్రామంలో చాలా మేకలు పశువులు చనిపోతున్నాయని సమాచారం.

### మంత్రి లోకేష్ ఓఎస్డీగా
## ఆకుల వెంకటరమణ...

**అమరావతి,మహానాడు:**



రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్‌కు ఓఎస్‌డిగా మార్కాపురం పట్టణానికి చెందిన ఆకుల వెంకట రమణ నియమితులయ్యారు. ఈయన గతంలో ఈస్ట్ గోదావరి జిల్లాలో చింతూరు ప్రాంతంలో ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్‌గా పనిచేసారు.

ఆ సమయంలో అక్కడ గిరిజనుల జీవన ప్రమాణాలను పెంపొందించేందుకు ఎంతో కృషి చేశారు. అనంతరం కడప జిల్లా బద్వేల్ రెవెన్యూ డివిజన్‌కు ఆర్డీవోగా సమర్థవంతంగా పనిచేసి అన్యాక్రాంతమవుతున్న ప్రభుత్వ ఆస్తులను కాపాడి ప్రజల ప్రశంసలు పొందారు.

ఆకుల వెంకటరమణ ఉమ్మడి రాష్ట్రంలో నాడు జరిగిన గ్రూప్ 1 పోటి పరీక్షలలో ప్రథమ స్థానం సాధించి యువతి, యువకులకు మార్గదర్శకంగా నిలిచారు. అంతేగాక ఈయన వారి తల్లిదండ్రులైన ఆకుల శ్రీరాములు లక్ష్మీ నరసమ్మ మోమెరియల్ ట్రస్ట్ పేరు మీద మార్కాపురం పట్టణంలో గ్రంథాలయాన్ని సొంతంగా స్థాపించి తద్వారా పోటీ పరీక్షలకు హాజరయ్యే యువతీ, యువకులకు ఉచితంగా స్టడీ మెటీరియల్‌ను అందజేసి వారి అభిమానాన్ని పొందుతున్నారు.

### ఆరోగ్యశ్రీ నిధులను వెంటనే
## విడుదల చేయాలి

- ప్రభుత్వానికి ఆంధ్రప్రదేశ్ స్పెషాలిటీ హాస్పటల్స్ అసోసియేషన్ వినతి

**విజయవాడ,మహానాడు:**

ఆరోగ్యశ్రీ సేవలందిస్తున్న ఆసుపత్రులకు వెంటనే నిధులు విడుదల చేయాలని ఇప్పటికే పెద్ద సంఖ్యలో బకాయిలు ఉన్నాయని వాటిని విడుదల చేసి, ఆసుపత్రులపై భారాన్ని తగ్గించాలని ఆంధ్రప్రదేశ్ స్పెషాలిటీ హాస్పటల్ అసోసియేషన్ (ఆషా) అధ్యక్షుడు డాక్టర్ కె.విజయకుమార్ బుధవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు.




దాదాపు 8 నెలలుగా బకాయిలు చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వానికి విన్నవించామని. తాజా పరిణామాల్లో నెలకొన్న ఆర్థిక ఇబ్బందుల వల్ల ఆసుపత్రులను నిర్వహించలేని స్థితిలో ఉన్నట్లు తెలిపారు. ఆరోగ్యశ్రీ సేవలను అందిస్తున్న ఆసుపత్రులకు గత ప్రభుత్వం రూ.1750 కోట్లు బకాయి పడినప్పుడు ఆసుపత్రుల నిర్వహణ భారంగా ఉందన్న విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి ఆరోగ్య శ్రీ సేవలను నిలిపివేస్తున్నట్లు నోటీలు ఇచ్చినట్లు తెలిపారు. దీనిపై స్పందించిన అప్పటి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆరోగ్యశ్రీ ఆసుపత్రులకు తక్షణం రూ.500 కోట్లు విడుదల చేస్తామని హామీ ఇచ్చి విడుదల చేయలేదన్నారు. దీంతో ప్రస్తుతం ఆసుపత్రులకు రావాల్సిన బకాయిలు రూ.2వేల కోట్లకు పెరిగిపోయాయని తెలిపారు.

ప్రస్తుతం రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం అధికారంలోకి రాగానే రూ.150 కోట్లు విడుదల చేసిందన్నారు. అయినప్పటికీ బకాయిలు బాగా పేరుకుపోవడం వల్ల ఆసుపత్రుల నిర్వహణ చాలా కష్టంగా ఉందన్నారు. ఈ నేపథ్యంలో వెంటనే బకాయిలు విడుదల చేయాలని కోరారు.

## కూటమి ప్రభుత్వంలో విద్యకు అధిక ప్రాధాన్యత

- బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ

**పెనుకొండ, మహానాడు :**

కూటమి ప్రభుత్వంలో విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని, ప్రతి విద్యార్థి చదువు పట్ల ఆసక్తితో పాటు లక్ష్యాన్ని ఏర్పరచుకొని, దానిని సాధించేందుకు కృషి చేయాలని బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ అన్నారు. సత్యసాయి జిల్లా పెనుకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు పుస్తకాలను మంత్రి సవితమ్మ చేతుల మీదుగా అందజేశారు.

అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మంత్రి సవితమ్మ మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా ఎన్డీయే కూటమి ప్రభుత్వం విద్యార్థులను దృష్టిలో పెట్టుకొని కళాశాలలు ప్రారంభం కాగానే ఉచితంగా పుస్తకాలు, బ్యాగులు అందిస్తున్నామన్నారు. కావున ప్రతి విద్యార్థి దశ నుంచి చదువు పట్ల ఆసక్తితో పాటు లక్ష్యాన్ని ఏర్పరచుకొని దానిని సాధించేందుకు కృషి చేయాలన్నారు.

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ లు విద్యకు అధిక ప్రాధాన్యత




ఇస్తున్నారన్నారు. భవిష్యత్తులో ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో మరిన్ని అభివృద్ధి పథకాలను అమలుచేసి కూటమి ప్రభుత్వంలో విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయనున్నాన్నమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల సిబ్బంది, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఫ్లోర్ లీడర్‌గా కేసీఆర్ ఎందుకు? కేటీఆర్ ఉండొచ్చు కదా?

- మోసం అనే పదానికి మరో పేరు సబిత
- అక్క బాధ్యత తమ్ముడి కోసం నిలబడాలి
- సభకు కేసీఆర్, హరీష్ రావు డుమ్మా ఎందుకు కొట్టారు?
- సబితా ఇంద్రారెడ్డి ఆవేదన చూసైనా కేసీఆర్, హరీష్ రావు అండగా నిలబడాలి కదా?
- సీఎం రేవంత్ రెడ్డి చిట్ చాట్

**హైదరాబాద్,మహానాడు:**

మోసం అనే పదానికి మరో పేరు సబితా ఇంద్రారెడ్డి. సునీత లక్ష్మారెడ్డి కోసం ఎన్నికల ప్రచారం కోసం వెళ్తే నాపై కేసు నమోదు చేశారు. కానీ.. సునీత లక్ష్మారెడ్డి మాత్రం బిఆర్ఎస్‌లోకి వెళ్ళింది కేసులు నాకు.. పదవులు వాళ్లకు. అక్క బాధ్యత తమ్ముడి కోసం నిలబడాలి. కానీ మరో పక్క నిలబడింది.

సబితా ఇంద్రారెడ్డిని నా సొంత అక్కగా భావించాను నాకు టికెట్ ప్రకటించగానే సబిత రెడ్డి పార్టీ మారారు. సభలో సబితమ్మ, సునీతా లక్ష్మారెడ్డి లకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సమాధానం చెప్పారు. నర్సాపూర్ లో 2018 లో ఎన్నికల ప్రచారంకు వెళ్తే నాపై రెండు కేసులు నమోదు అయ్యాయి.ఇప్పటికి కూడా కోర్టులకు తిరుగుతున్న.

మల్కాజ్‌గిరి పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చెయ్. దగ్గరుండి ప్రచారం చేస్తా అన్నారు. టికెట్ ప్రకటన



కాగానే సబితమ్మ పార్టీ మారింది. నర్సాపూర్‌లో సునీతమ్మ నేను ప్రచారంకు నేను వెళ్తే నేను పోటీ చేసేటప్పుడు వెళ్లిపోయారు. అసెంబ్లీ లో మేము చాలా డెమోక్రటిక్‌గా ఉన్నాం.

కొందరు సభ్యుల శాసన సభ సభ్యత్వాలు రద్దు చేసే అవకాశం లేకపోలేదు. గతంలో కోమటిరెడ్డి, సంపత్ సభ్యత్వాలు రద్దు చేయలేదా? గతంలో కొన్ని సాంప్రదాయాలు నెలకొల్పారు. గతంలో నన్ను ఏ రోజు అసెంబ్లీలో కూర్చోనివ్వలేదు. నా దగ్గరకు 10 మంది బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు వచ్చి కలసి వెళ్ళారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో కూడా బడ్జెట్‌పై ఇంత చర్చ జరగలేదు. ప్రజాస్వామ్యబద్దంగా సభ నడుస్తుంది.ఒక్క రోజు 17 గంటల పాటు సభ నడిచింది..

కేంద్ర బడ్జెట్‌కు అనుబంధంగా రాష్ట్ర బడ్జెట్ పెట్టాం. ఈ రోజు ఫుల్ బడ్జెట్ కు ఆమోదం తెలపాలి. సభకు కేసీఆర్, హరీష్ రావు డుమ్మా ఎందుకు కొట్టారు? సబితా ఇంద్రారెడ్డి ఆవేదన చూసైనా కేసీఆర్, హరీష్ రావు అండగా నిలబడాలి కదా? సభలో గందరగోళం చేసేందుకు కేటీఆర్ వస్తున్నారు. మేమే సరిపోతం అంటే ఫ్లోర్ లీడర్ గా కేసీఆర్ ఎందుకు? కేటీఆర్ ఉండొచ్చు కదా? బాధ్యత లేని వ్యక్తి కేసీఆర్ అధికారం లేకపోతే ప్రజలు అవసరం లేదు అన్నట్లు ఉంది.

జగదీశ్వర్ రెడ్డి గంటా 10 నిమిషాలు మాట్లాడారు. కేటీఆర్, హరీష్ రావు, జగదీశ్వర్ రెడ్డి లు మొత్తంగా 6 గంటలు మాట్లాడారు. సబిత ఇంద్రారెడ్డి కు మాట్లాడే అవకాశం ఇచ్చాం..

## రేవంత్ రెడ్డి అన్ ఫిట్ ముఖ్యమంత్రి

- ఆడబిడ్డలకు జరిగిన అవమానం మొత్తం తెలంగాణ ఆడబిడ్డలకు జరిగిన అవమానమే
- ఆడబిడ్డలను అడ్డగోలుగా మాట్లాడి పారిపోయిన రేవంత్ రెడ్డి
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**హైదరాబాద్,మహానాడు:**

అసెంబ్లీలో మహిళా ఎమ్మెల్యేలను అవమానించారంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి, ఎమ్మెల్యే , బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ మహిళా శాసనసభ్యులపై అకారణంగా ముఖ్యమంత్రి నోరు పారేసుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్కలను నమ్ముకుంటే బతుకు బస్టాండ్ అవుతుందని ముఖ్యమంత్రి చాలా నికృష్టంగా మాట్లాడారన్నారు. ఈ అవమానం కేవలం సబితక్కకు, సునీతక్కకు మాత్రమే జరిగింది కాదని, తెలంగాణ ఆడబిడ్డలందరికీ జరిగిన అవమానమన్నారు.

మహిళలను నమ్ముకుంటే బతుకు బస్టాండ్ అవుతుందని ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తి మాట్లాడడం శోచనీయమన్నారు. ఈ ముఖ్యమంత్రి అన్-ఫిట్ ముఖ్యమంత్రి అన్నారు. నోరు జారితే ఎవరైనా వెనక్కి తీసుకుంటారు కానీ కండకావరంతో ముఖ్యమంత్రి ఆడబిడ్డలను అవమానించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ ఆడబిడ్డల ఉసురు తగులుతుందని శాపనార్థాలు పెట్టారు. తమ ఇద్దరు మహిళా నేతలు కష్టపడి ప్రజల మధ్యలో తిరిగి నేతలైన గొప్ప ఆడబిడ్డలన్నారు. ప్రజల దీవెనలు, కార్యకర్తల ఆశీర్వాదంతో గెలిచి వచ్చారన్నారు.

నీ లెక్క పార్టీలు మారి పదవులు తెచ్చుకున్న వాళ్ళు కారని, ఇప్పటికైనా సీఎం సిగ్గు -బుద్ధి తెచ్చుకొని బేషరతుగా తమ మహిళా సభ్యులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఏ మొహం పెట్టుకుని వచ్చావని వారిని ఉద్దేశించి ఉపముఖ్యమంత్రి అనడం అన్యాయమన్నారు. ఆడబిడ్డల గురించి అంత ధైర్యంగా మాట్లాడే అధికారం నీకు ఎవరు ఇచ్చారని భట్టివిక్రమార్కను నిలదీశారు.

పదేళ్లు అధికారంలో ఉన్నప్పటికీ తాము ఏ ఒక్క రోజైనా ఆడబిడ్డలను అవమానించామా? అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి ని ఏకవచనంతో మాట్లాడామంటూ అభ్యంతరం చెబితే, తాము వెంటనే సరిదిద్దుకున్నామన్నారు. అది తమకు కేసీఆర్ నేర్పిన సంస్కారం అన్నారు. అసెంబ్లీలో ఈరోజు మా ఆడబిడ్డలకు జరిగిన అవమానం మొత్తం తెలంగాణ ఆడబిడ్డలకు జరిగిన అవమానమే అన్నారు. ముఖ్యమంత్రి సిగ్గు, బుద్ధి జ్ఞానం తెచ్చుకొని సంస్కరించుకోవాలని హితవు పలికారు. ఆడబిడ్డలను అడ్డగోలుగా మాట్లాడి పారిపోయిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.



## జనసేన కేంద్ర కార్యాలయంలో అందుబాటులో ఎంపీలు, ఎమ్మెల్యేలు

- ఆగస్టు 1 నుంచి అర్జీలు స్వీకరణ

**మంగళగిరి,మహానాడు:**

జనసేన పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు ఆగస్టు 1వ తేదీ నుంచి మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఉండి ప్రజల నుంచి అర్జీలు, పార్టీ శ్రేణుల నుంచి అభ్యర్ధనలు, సూచనలు స్వీకరిస్తారు. పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు ప్రతి నెలా కనీసం రెండు రోజులపాటు పార్టీ కేంద్ర కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉండాలనీ, వారు చెప్పే సమస్యలు, వారు ఎదుర్కొనే ఇబ్బందులు తెలుకోవాలని పార్టీ అధ్యక్షులు పవన్ కల్యాణ్ స్పష్టం చేసిన సంగతి విదితమే.

ఈ మేరకు పార్టీ ప్రజా ప్రతినిధులు కేంద్ర కార్యాలయంలో ఉండే షెడ్యూల్ సిద్ధం చేశారు. ఒక్కో ప్రజా ప్రతినిది రెండు రోజులపాటు కేంద్ర కార్యాలయంలో ఉదయం నుంచి సాయంత్రం వరకూ ఉంటారు. ప్రజల నుంచి అర్జీలు, పార్టీ శ్రేణుల నుంచి వచ్చే అభ్యర్ధనలు, సూచనలు స్వయంగా స్వీకరిస్తారు.

ఈ మేరకు పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఎంపీలు, ఎమ్మెల్యేలకు పలు సూచనలు చేశారు. గురువారం నుంచి పార్టీ కార్యాలయంలో తేదీలవారీగా అందుబాటులో ఉండనున్న జనసేన ప్రజా ప్రతినిధుల వివరాలివి...

### నియోజకవర్గాల వారీగా ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్ధుల వివరాలు

- కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ ఆగస్టు ఒకటి రెండు తేదీలలో అందుబాటులో ఉంటారు.
- నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం నాగ మాధవి ఆగస్టు 3, 4 తేదీలలో అందుబాటులో ఉంటారు
- విశాఖ సౌత్ ఎమ్మెల్యే చెన్ను బోయిన వంశీకృష్ణ యాదవ్ ఆగస్టు 5 ,6 తారీకులలో అందుబాటులో ఉంటారు.
- అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ ఆగస్టు 7, 8 తేదీలలో అందుబాటులో ఉంటారు.
- ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ఆగస్టు 9, 10 తేదీలలో అందుబాటులో ఉంటారు.
- పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు ఆగస్టు 11, 12 తేదీలలో అందుబాటులో ఉంటారు.
- పాలకొండ ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ ఆగస్టు 13 ,14 తేదీలలో అందుబాటులో ఉంటారు.
- పి గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ ఆగస్టు




16 ,17 తేదీల్లో అందుబాటులో ఉంటారు.
- రాజోలు ఎమ్మెల్యే దేవా వరప్రసాద్ ఆగస్టు 18 ,19 తేదీల్లో అందుబాటులో ఉంటారు.
- రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ 20, 21 తేదీల్లో అందుబాటులో ఉంటారు.
- నిడదవోలు ఎమ్మెల్యే కందుల దుర్గేష్ ఆగస్టు 22వ తారీఖున అందుబాటులో ఉంటారు.
- తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొల్లి శెట్టి శ్రీనివాస్ ఆగస్టు 23, 24 తేదీలలో అందుబాటులో ఉంటారు.
- నరసాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ ఆగస్టు 25, 26 తేదీలలో అందుబాటులో ఉంటారు.
- పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఆగస్ట్ 27, 28 తేదీల్లో అందుబాటులో ఉంటారు.
- భీమవరం ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు ఆగస్టు 29,30 తారీకులలో అందుబాటులో ఉంటారు.
- ఉంగుటూరుఎమ్మెల్యే మట్ల ధర్మరాజు ఆగస్టు 31 సెప్టెంబర్ ఒకటో తేదీల అందుబాటులో ఉంటారు.
- అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ సెప్టెంబర్ 2,3 తేదీల్లో అందుబాటులో ఉంటారు.
- తిరుపతి ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు సెప్టెంబర్ 4, 5 తేదీలలో అందుబాటులో ఉంటారు.
- రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ సెప్టెంబర్ 6 7 తేదీలు అందుబాటులో ఉంటారు.
- కాకినాడ ఎంపీ తంగేళ్ల ఉదయ్ శ్రీనివాస్ ఎంపీ సెప్టెంబర్ 8 9 తేదీల్లో అందుబాటులో ఉంటారు.
- మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలసౌరి ఎంపీ సెప్టెంబర్10,11 తేదీల్లో అందుబాటులో ఉంటారు.

09
జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ | గురువారం 01, ఆగస్టు 2024

# ఆగస్టు 1 నుంచి ఫాస్ట్ ట్యాగ్ నిబంధనల్లో మార్పులు

- మీ ఫోన్ నంబర్‌ని ఫాస్టాగ్‌కి లింక్ చేయండి

(వెంకట్, న్యూఢిల్లీ)

ఆగస్టు మొదటి తేదీ నుంచి కొత్త నిబంధనలు అమల్లోకి రానున్నాయి. దీని కోసం ప్రజలు తమ ఫాస్టాగ్ ఖాతాలో కొన్ని మార్పులు చేయాల్సి ఉంటుంది. లేకపోతే వారికి టోల్ ప్లాజా వద్ద కొన్ని సమస్యలు ఎదురవుతాయి. మీరు ఈ నిబంధనలను ఉల్లంఘిస్తే మీ ఫాస్టాగ్ బ్లాక్ లిస్ట్ అవుతుంది. కాబట్టి ఈ విషయాల్లో మీరు కచ్చితంగా జాగ్రత్తగా ఉండాల్సిందే.

ఫాస్టాగ్‌కి రూల్స్‌లో వచ్చిన అతి పెద్ద ఛేంజ్ ఏంటంటే.. మీరు కేవైసీ ప్రాసెస్‌ను అప్‌డేట్ చేయాలి. నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా (NHAI) కొత్త నిబంధన ప్రకారం ఐదేళ్లు లేదా అంతకంటే ఎక్కువ కాలం నుంచి వాడుతున్న ఫాస్టాగ్ ఖాతాలను మార్చాలి. దీని కోసం ఫాస్టాగ్ యూజర్లు తన ఖాతా ఇన్సూరెన్స్ తేదీని చెక్ చేయాలి. అవసరమైతే దాన్ని మార్చుకోవాలి.

అదే సమయంలో మూడు సంవత్సరాల వయస్సు ఉన్న ఫాస్టాగ్ ఖాతాలు వారి కేవైసీని మళ్లీ అప్‌డేట్ చేయాలి. ఫాస్టాగ్ సేవ కోసం కేవైసీ పూర్తి చేయడానికి గడువు అక్టోబర్ 31వ తేదీ వరకు ఉంది.

యూజర్లు, కంపెనీలు తమ ఫాస్టాగ్ ఖాతా కేవైసీ అప్‌డేషన్ ప్రక్రియను అక్టోబర్ 31వ తేదీ నాటికి పూర్తి చేయవచ్చు. అయితే మీ ఫాస్టాగ్ ఖాతా కేవైసీ ప్రక్రియ ఆగస్టు 1వ తేదీ నాటికి ఒక్కసారి కూడా పూర్తి కాకపోతే అది వెంటనే బ్లాక్ లిస్ట్ అవుతుంది.




ఫాస్టాగ్ నిబంధనలలో మరో మార్పు ఏమిటంటే.. మీ ఫాస్టాగ్ ఖాతా మీ వాహనం, వాహన యజమాని ఫోన్ నంబర్‌కు లింక్ చేయాలి. ఏప్రిల్ నుంచి ఒక్క వాహనానికి మాత్రమే ఫాస్టాగ్ ఖాతాను వినియోగించాలని ఆదేశాలు జారీ అయ్యాయి. దీనితో పాటు వాహనం రిజిస్ట్రేషన్ నంబర్‌కు ఖాతాను లింక్ చేయడం కూడా అవసరం.

ఇందుకోసం వాహనం ముందు, పక్క ఫొటోలను కూడా పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. ఆగస్టు 1న లేదా ఆ తర్వాత కొత్త వాహనం కొనుగోలు చేసే వారు వాహనం కొనుగోలు చేసిన మూడు నెలల్లోగా తమ రిజిస్ట్రేషన్ నంబర్‌ను అప్‌డేట్ చేసుకోవాలి.




# ఈ ముఖ్యమంత్రి ఎక్కడి నుంచి వచ్చారు?

- ఏ పార్టీ నుంచి వచ్చారు?
- ఏ పార్టీలో నుంచి ఏ పార్టీలో చేరారు?
- సబితా ఇంద్రారెడ్డి

హైదరాబాద్,మహానాడు:

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తనపై కక్ష ఎందుకని బీఆర్ఎస్



ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ప్రశ్నించారు. 'నీ వెనుక కూర్చున్న అక్కలను నమ్ముకోవద్దు... మోసం చేస్తార'ని కేటీఆర్‌ను ఉద్దేశించి ముఖ్యమంత్రి అనడం సరికాదన్నారు. తాము ఏం మోసం చేశాం... ఎవరిని ముంచామో చెప్పాలన్నారు. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలోకి వస్తే మంచి మనసుతో ఆయనను ఆహ్వానించానన్నారు.

పార్టీలోకి రా తమ్ముడు... వస్తే ఈ పార్టీకి ఆశాకిరణం అవుతావని రేవంత్ రెడ్డికి చెప్పింది తానే అన్నారు. ముఖ్య మంత్రివి అవుతావని కూడా రేవంత్ రెడ్డికి ఆనాడే చెప్పా నన్నారు. అలా చెప్పలేదని గుండెమీద చేయి వేసుకొని చెప్పాలన్నారు. ఎన్నికల సమయంలో కూడా తనపై విమర్శలు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి ప్రతిసారి తనను టార్గెట్ చేస్తున్నారని... తనపై ఇంత కక్ష ఎందుకని ప్రశ్నించారు. ఓ ఆడబిడ్డపై ఇలాంటి మాటలు ఏమిటన్నారు. తమపై సీఎం చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

'ఈరోజు ముఖ్యమంత్రి ఎక్కడి నుంచి వచ్చారు? ఏ పార్టీ నుంచి వచ్చారు? ఏ పార్టీలో నుంచి ఏ పార్టీలో చేరారు? అక్కడున్న వారు ఏ పార్టీ నుంచి ఏ పార్టీలోకి వెళ్లారో చర్చ పెట్టుకుందాం. కేసీఆర్ ఇంటి మీద వాలిన కాకి నా ఇంటిమీద వాలితే కాల్చేస్తానని రేవంత్ రెడ్డి సీఎం అయ్యాక చెప్పారు. మరి ఇప్పుడు తమ పార్టీ నుంచి చేర్చుకున్న వారు ఎంతమంది ఉన్నారు?' అని నిలదీశారు.

# అమలు కానున్న సూపర్ సిక్స్ పథకాలు

- ప్రభుత్వం ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉంది.
- మరిన్ని పథకాలను ప్రవేశపెట్టడానికి కూటమి ప్రభుత్వం సిద్ధం
- కృష్ణా జిల్లా తెదేపా అధ్యక్షులు,మాజీ ఎంపీ కొనకళ్ల నారాయణరావు

మచిలీపట్నం, మహానాడు :

సూపర్ సిక్స్ పథకాలు అమలు చేసి, కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉందని కృష్ణా జిల్లా తెదేపా అధ్యక్షులు, మాజీ ఎంపీ కొనకళ్ల నారాయణరావు అన్నారు. ప్రధాన ప్రతిపక్ష హెూదా కూడా ప్రజలు తిరస్కరించిన ఇంకా బుద్ధి రాని వైసీపీ నేతలు సూపర్ సిక్స్ పథకాలు అమలు కావని, మాట్లాడటం సరికాదన్నారు. అంతేగాకుండా ప్రజా ప్రయోజనానికి అవసరమైన మరిన్ని పథకాలను కూడా ప్రవేశపెట్టడానికి కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. పార్టీ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.

కూటమి ప్రభుత్వం అర్హులైన నిరుపేదలందరికీ శాశ్వత గృహ వసతి కల్పించే కార్యక్రమంలో భాగంగా ఒక ఏడాదిలో 8.25 లక్షల గృహాలను పూర్తి చేయాలని నిర్ణయించడం జరిగింది. అలాగే గత ప్రభుత్వం పూర్తయిన ఎన్టీఆర్ గృహాలకు బిల్లులను ఇవ్వకుండా ఆపివేయడం జరిగింది. వారందరికి కూడా బిల్లులను చెల్లించాలని ముఖ్యమంత్రి ఆదేశించారని తెలియచేసారు. తెలుగు దేశం ప్రభుత్వం 2014-2019 కాలంలో యూనిట్ ఖరీదు 2.50 లక్షలతో పాటుగా ఎస్సీ, ఎస్టీలకు 50 వేల నుండి లక్ష రూపాయల వరకు అదనపు లబ్ధి చేకూర్చింది.

ప్రభుత్వ పథకాలకు మహనీయుల పేర్లు పెట్టడం సంతోష దాయకమని జగనన్న విద్యా కానుక స్థానంలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర జగనన్న గోరుముద్ద పథకానికి డొక్కా సీతమ్మ మధ్యాహ్నం బడి భోజనం జగనన్న ఆణిముత్యాలు పథకం పేరును అబ్దుల్ కలాం ప్రతిభా పురస్కారం గా మార్పు చేయటాన్ని ఆయన స్వాగతించారు.

ఈ కార్యక్రమంలో మచిలీపట్నం జనసేన పార్టీ ఇంచార్జి బండి రామకృష్ణ,బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పంతం వెంకట గజేంద్ర, మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, జనసేన నాయకులు మాదివాడ రాము, జిల్లా కార్యాలయ కార్య దర్శి బత్తినదాస్, జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు గోపు సత్య నారాయణ, జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు మాదివాడ నరసింహా రావు, జిల్లా అధికార ప్రతినిధి లంకె నారాయణ ప్రసాద్,నగర పార్టీ అధ్యక్షులు ఇలియాస్ పాషా, జనసేన నగరపాటి అధ్యక్షులు గడ్డం నాగరాజు, గల్లా తిమోతి, కర్రి మహేష్, చిట్టూరి యువ రాజు, గుమ్మడి విద్యాసాగర్, పుప్పాల శివరామకృష్ణ ప్రసాద్, పివి ఫణి కుమార్, పామర్తి నరేష్, తదితర నాయకులు పాల్గొన్నారు.

# ప్రజల ఆరోగ్య భద్రతకు తూట్లు...

- ఆరోగ్య శ్రీ నిర్వీర్యంపై ప్రజల్లో ఆందోళన.
- ఆయుష్మాన్ కింద ఇచ్చేది రూ.5 లక్షలే
- జగన్ ఆరోగ్యశ్రీ కింద రూ.25 లక్షల వరకూ ఉచితంగా అందించారు.
- ఆయుష్మాన్ భారత్ ఏపీలో కేవలం 60 లక్షల మందికే వర్తిస్తుంది
- 1 కోటి 42 లక్షల మంది ఆరోగ్యశ్రీ కార్డు లబ్ధిదారులున్నారు
- ప్రజలకు ఉచితంగా వైద్యం అందించాలన్న ఆరోగ్య బాధ్యత నుంచి తప్పించుకోవాలని చూస్తోంది.
- అధికార పార్టీని నిలదీసిన మాజీ మంత్రి విడదల రజిని.

గుంటూరు,మహానాడు:

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రజల ఆరోగ్యభద్రతకు తూట్లు పొడుస్తోందని మాజీ మంత్రి విడదల రజని ఆవేదన వ్యక్తం చేశారు. ఆరోగ్యశ్రీ నిర్వీర్యంపై ప్రజల్లో పెద్ద ఆందోళన నెలకొందన్నారు. కేంద్రమంత్రి పెమ్మసాని నోట్లోంచివచ్చిన మాటలు, చంద్రబాబు ఆలోచనలేనని రజిని తేల్చి చెప్పారు.


కేంద్ర మంత్రి ఆరోగ్యశ్రీ పథకానికి డబ్బులు లేవని, నెట్వర్క్ ఆసుపత్రులకు డబ్బులు ఇవ్వలేం కాబట్టి.. అందరూ ఆయుష్మాన్భారతి కార్డులు తీసుకోవాలని చెప్పడం పలు అనుమానాలకు తావిస్తోందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన మనసులో ఉన్న మాటలను తన మంత్రుల ద్వారా మాట్లాడించే ప్రయత్నం చేస్తున్నట్టు అనిపిస్తోందని ఆమె సందేహం వ్యక్తం చేశారు.

ఆరోగ్యరంగం తమకు అంత ప్రాధాన్యత ఉన్న రంగం కాదని... ఆరోగ్యశ్రీ పథకాన్ని పూర్తిగా ఎత్తివేసే ప్రయత్నం చేస్తున్నారేమోనన్న అనుమానం కలుగుతుందన్నారు. గతంలో కేవలం రూ.5 లక్షల వరకు మాత్రమే ఉన్న ఆరోగ్యశ్రీ పరిధిని వైయస్.జగన్మోహన్ రెడ్డి పేదవాడికి ఎంత పెద్ద కష్టం వచ్చినా ఇబ్బంది పడకూడదన్న ఉద్దేశ్యంతో ఏకంగా రూ.25 లక్షలు వరకు పెంచి అమలు చేశారన్నారు.

ఇవాళ ఆయుష్మాన్ భారతి పరిధి కేవలం రూ.5 లక్షలు వరకేఉందన్న విషయాన్ని మరోసారు గుర్తుచేశారు. ఆయుష్మాన్ భారతి బడ్జెట్ ఏడాదికి కేవలం రూ.300 కోట్లు కాగా, ఆరోగ్యశ్రీలో ఏడాదికి మొత్తం దాదాపుగా రూ.4,100 కోట్లు ఖర్చు చేశామన్నారు. దీన్ని ఎవరు భరించాలన్నారు. ప్రజల ఆరోగ్యం పట్ల బాధ్యత తీసుకోవాల్సిందే ప్రభుత్వమేనని గుర్తు చేశారు. దేశమంతా కోవిడ్ వంటి పాండమిక్ వల్ల ఇబ్బందులు పడుతుంటే... మన రాష్ట్రంలో ప్రజలను జగన్మోహన్ రెడ్డి కంటికి రెప్పలా కాపాడుకున్నారన్నారు.

ఆయుష్మాన్ భారత్ కార్డు ఆంధ్రప్రదేశ్లో 60 లక్షల మందికి వర్తిస్తుండగా.. ఆరోగ్యశ్రీ కార్డు 1 కోటి 42 లక్షల మంది కుటుంబాలకు

అంటే ఏపీలో 90 శాతం మంది ప్రజలకు వర్తిస్తుందని తెలిపారు. ఈ నేపధ్యంలో కేవలం 60 లక్షల మందికే వర్తించే ఆయుష్మాన్ భారతి కార్డులను అందరూ తీసుకుని వాడుకోవా



లంటే... మిగిలిన పరిస్థితి ఏంటని నిలదీశారు. వారికి ఆరోగ్యసమస్యలు వస్తే ఏం చేయాలన్నారు.

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అప్పులు చేసి, ఆరోగ్యశ్రీ బకాయిలు పెట్టి వెళ్లింది, మాకు బాధలున్నాయన్న కూటమి మంత్రి వ్యాఖ్యలపై ఆమె అభ్యంతరం వ్యక్తం చేశారు. 2014 నుంచి 2019 వరకు చంద్రబాబు ప్రభుత్వం హయాంలో చెల్లించాల్సిన రూ.632 కోట్లును ఏమాత్రం సాకులు చెప్పకుండా వైయస్.జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం చెల్లించిందన్న విషయాన్ని గుర్తు చేశారు.

అలాంటిది ఇవాళ అధికార తెలుగుదేశం పార్టీ బకాయిలు చెల్లింపునకు చెబుతున్న సాకులు చూస్తుంటే... అధికార పార్టీ తన బాధ్యతలు నుంచి వైదొలుగుతున్నారేమోనన్న సందేహం ప్రజలకు కలుగుతుందన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో గత జనవరి వరకు ఆరోగ్యశ్రీ బిల్లులను చెల్లించామని... ఆ తర్వాత ఫిబ్రవరి, మార్చి వరకు అప్లోడ్ అయిన బిల్లులు వచ్చేటప్పటికి ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. అప్పటి నుంచి పెండింగ్ లో ఉన్న బిల్లులను కూటమి ప్రభుత్వం క్లియర్ చేయడంతో పాటు అంతరాయం లేకుండా పేదలకు వైద్య సేవలు అందించాల్సిన బాధ్యత ఈ ప్రభుత్వంపై ఉందని తేల్చి చెప్పారు.

ఇవ్వాల్సిన డబ్బులు ఇవ్వకుండా ఇప్పుడు కూటమి ప్రభుత్వం సాకులు చెబుతోందన్నారు. ఫలితంగా ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా ఆరోగ్యశ్రీ కింద సేవలు నిలిపివేసే పరిస్థితిని తీసుకువస్తోందని మండిపడ్డారు. వీటి ద్వారా ప్రజలను ఆందోళనకు గురిచేసే ప్రయత్నం జరుగుతుందన్నారు.

ఏ రాష్ట్రంలోనై ఆరోగ్యరంగానికి ప్రథమ ప్రాధాన్యత ఇస్తారని అందులో భాగంగానే 2019 నుంచి 2024 వరకు వైయస్.జగన్ నాయకత్వంలో ఆనాడు కాంప్రహెన్సివ్ హెల్త్ కేర్ అందరికీ అందించడం, పేద ప్రజలకు ఉచితంగా మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలను ఇంటివద్దకే అందించాలన్న ఆలోచన చేసి అమలు చేశామన్నారు.

ఆరోగ్యశ్రీ అనే గొప్ప పథకాన్ని దివంగత మహానేత వైయస్.రాజశేఖరరెడ్డి 2007లోఅమలు చేశారని, రాష్ట్రంలో ఏ పేద ప్రజలైనా వాళ్ల పేదరికం కారణంగా చికిత్స చేసుకోలేని స్థితిలో ఉన్నప్పుడు ఆ పేదవాళ్లు పడే బాధను ప్రభుత్వ బాధ్య తగా భావించి వారికోసం ఆరోగ్యశ్రీపథకాన్ని తీసుకొచ్చారని.. ఈ పథకం వైయస్సార్ మానసపుత్రిక అని అన్నారు. ఇది దేశం మొత్తం గుర్తించుకునే పథకమని.. ప్రతి తెలుగువాడు గర్వంగా ఈ పథకం గురించి చెప్పుకుంటారన్నారు.

దివంగత వైయస్సార్ హయాంలో మొదలైన ఈ పథకాన్ని వైయస్.జగన్మోహన్ రెడ్డి హయాంలో మరింత పటిష్టంగా అమలు చేశామన్నారు. అలాంటి పథకాన్ని ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వాలు ప్రాధాన్యత ఇవ్వకుండా నిర్లక్ష్యం చేసిన ప్రభుత్వాలనూ చూశామన్నారు. గత ప్రభుత్వాలు ఆరోగ్యశ్రీని అమలు చేసిన విధానం చూస్తే వాస్తవాలు తెలుస్తాయన్నారు.

చంద్రబాబు హయాంలో ఆరోగ్యశ్రీలో 1059 ఉన్న ప్రొసీజర్స్‌ను జగన్మోహన్ రెడ్డి హయాంలో 3257 వరకు పెంచి అమలు చేశామన్నారు. ఏడాదికి రూ.1000 కోట్లు టీడీపీ హయాంలో ఖర్చు చేస్తే... వైయస్.జగన్ ప్రభుత్వ హయాంలో ఆరోగ్యశ్రీ, ఆరోగ్యఆసరాకు కలిపి సుమారు రూ.4,100 ఖర్చు చేశామని రజని తెలిపారు.

ఆరోగ్యశ్రీ నెట్వర్క్ ఆసుపత్రులు గత ప్రభుత్వాల హయాంలో 1000 కంటే తక్కువ ఉంటే.. జగన్మోహన్ రెడ్డి హయాంలో ఆ ఆసుపత్రులకు ప్రభుత్వం నుంచి స్నేహపూర్వక పరిస్థితులు కల్పించడంతో పాటు వాటి సంఖ్యను కూడా 2300 పైగా పెంచి ఆరోగ్యశ్రీని విస్తరించారని తెలిపారు.

ఆరోగ్యశ్రీలో వైయస్.జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో 3257 ప్రొసీజర్స్ అందుబాటులో ఉండగా... కేంద్ర ప్రభుత్వ ఆయుష్మాన్ భారతిలో కేవలం 1949 ప్రొసీజర్స్ మాత్రమే అందుబాటులో ఉన్నాయని... మిగిలిన ప్రొసీజర్స్‌కు సంబం ధించి ఆరోగ్యసమస్యలు వస్తే చికిత్స కోసం ఎక్కడికి వెళ్లాలని ప్రశ్నించారు. దీనికి ఎవరు బాధ్యత వహిస్తారన్నారు.

ఆరోగ్యశ్రీలో మరో బృహత్తర పథకం ఆరోగ్య ఆసరా అని.. ఆరోగ్యశ్రీ కింద చికిత్స తీసుకున్న తర్వాత రికవరీ పీరియడ్లో సదరు బాధితుడు ఎలాంటి పనులు చేయలేని నేపధ్యంలో వారికి ఆర్థికంగా సాయం చేసేందుకు రోజుకు రూ.225 చొప్పున నెలకి రూ.5వేలు వరకు అందించామన్నారు. ఏడాదికి దీనికోసం దాదాపు రూ.300 కోట్లు ఖర్చు పెట్టామన్నారు. ఈ పథకం ఆరోగ్యశ్రీ ఉంటేనే వర్తిస్తుందని.. ఈ నేపధ్యంలో ఆరోగ్య ఆసరా పథకం ఏం చేద్దామనుకుంటున్నారు? దీనిపై మీ విధానం ఏంటని ఆమె రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీశారు.

పేదవాడి ఆరోగ్యరక్షణ బాధ్యతగా తీసుకుని.. ఎక్కడా రాజీలేని విధంగా ఆరోగ్యశ్రీ సేవలను వైయస్.జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అందించిన విధానం రాష్ట్ర ప్రజలందరికీ తెలుస న్నారు. ఇలాంటి నేపధ్యంలో ఆరోగ్యశ్రీ పథకం పై కూటమి ప్రభుత్వం తన విధానాన్ని తెలియజెప్పాలని డిమాండ్ చేశారు.

అదే విధంగా ఆంధ్రప్రదేశ్లో ప్రజలకు మరింత మెరుగైన వైద్యాన్ని అందించడంతో పాటు నాణ్యమైన వైద్యం కోసం ఇతర రాష్ట్రాలకు వెళ్లాల్సిన ఆవసరం రాకూడన్న ఆలోచనతో వైద్య ఆరోగ్యరంగంలో వైయస్.జగన్ ప్రభుత్వం అనేక సంస్కరణలు చేపట్టిందన్నారు. అందులో భాగంగా రాష్ట్రంలోనే వైద్య విద్యను మరింత పటిష్టం చేయాలన్న ఆలోచనలో ప్రతి జిల్లాకు ఒకవైద్యకళాశాలను తేవాలన్న సంకల్పంతో మొట్టమొదటి సారిగా ఏపీలో రూ.8,500 కోట్లతో 17 కొత్త మెడికల్ కాలేజీ లకు శ్రీకారం చుట్టిన ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కుతుం దన్నారు.

కేవలం ఒక రోజులో ఇదంతా సాధ్యం కాలేదని.. దీని కోసం పక్కా ప్రణాళికతో మూడు దశలలో ఈ కాలేజీలను ఏర్పాటు చేశామన్నారు. ఇప్పుడు మెడికల్ కాలేజీల పరిస్థితి ఏంటనేది కూటమి ప్రభుత్వంలో ఆగమ్యగోచరంగా తయారైం దన్నారు. ఈ మెడికల్ కాలేజీలు తీసుకువస్తే ఆ మంచిపేరు జగన్మోహన్ రెడ్డికి వస్తుందన్నఆలోచన అధికారపార్టీకి ఉన్నట్టు అనిపిస్తుందన్నారు.

ముందుచూపు, రాష్ట్ర ప్రజల పట్ల కమిట్మెంట్ ఉన్న నాయకుడుగా జగన్మోహన్ రెడ్డి మెడికల్ కాలేజీల ఏర్పాటుకు మంచి ప్రయత్నం చేసారని.. మరి ఇప్పుడు అధికార పార్టీ నేతలు ఎందుకు ఆ పనిచేయలేకపోతున్నారని ప్రశ్నించారు. కొత్త మెడికల్ కాలేజీల ఏర్పాటులో అధికార పార్టీనేతల ఆలోచన, కార్యాచరణ ప్రణాళిన ఏంటనేది స్పష్టం చేయాలని ఆమె డిమాండ్ చేశారు.

మెడికల్ కాలేజీల ఏర్పాటు కోసం విద్యార్థులు, తల్లిదండ్రులు ఆశగా ఎదురుచూస్తున్నారని.. వీటిపై ప్రభుత్వం ఒక స్పష్టత ఇవ్వాలని రజిని డిమాండ్ చేశారు. మరోవైపు రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి మారుమూల పల్లెలకు, గిరిజన ప్రాంతాల్లోనూ పేదవాడి ఇంటి ముంగిటకే మెరుగైన వైద్యం అందించాలన్న సదుద్దేశ్యంతో గతంలో వైయస్.జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్టు ప్రవేశపెట్టిన విషయాన్ని గుర్తుచేశారు.

ప్రివెంటివ్ కేర్లో భాగంగా గ్రామంలోనే వైద్య సేవలు అందించే కార్యక్రమంగా ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ ను అమలు చేశామన్నారు. ఇలాంటి గొప్ప కార్యక్రమంపై ప్రభుత్వ విధాన మేంటో చెప్పాలని రజిని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం కొనసాగుతుందా? లేదా? అని నిలదీశారు. ఆరోగ్యసురక్ష కార్యక్రమంపైనా స్పష్టత ఇవ్వాలన్నారు.

వీటికి తోడు గ్రామీణ, పట్టణ, జిల్లా కేంద్రాల్లో ఉన్న ఆసుపత్రులను మరింత మెరుగ్గా అభివృద్ధి చేయడంతో పాటు కొత్త ఆసుపత్రుల ఏర్పాటు చేసే కార్యక్రమంలో భాగంగా వైద్య ఆరోగ్యశాఖలో రూ.17వేల కోట్లతో చేపట్టిన నాడు-నేడు కార్యక్రమంపైనా ప్రభుత్వం తన విధానమేంటో చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంపైనా మీ కార్యాచరణ ప్రణాళిక ఏంటనేది స్పష్టత ఇవ్వాలని కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మొత్తంగా వైద్య ఆరోగ్యశాఖపై ప్రభుత్వ విధానమేంటన్నది కూటమి ప్రభుత్వం కచ్చితంగా స్పష్టత ఇవ్వాలని ప్రజల పక్షాన డిమాండ్ చేస్తున్నామన్నారు.

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ | గురువారం 01, ఆగస్టు 2024

# ఇరిగేషన్ వ్యవస్థను విధ్వంసం చేసిన జగన్ రెడ్డి..

- ఐదేళ్లలో కాలువలపై తట్ట మట్టి కూడా వేయని ప్రభుత్వం
- ఇరిగేషన్ శాఖలో పెండింగ్లో 18 వేల కోట్లు బిల్లులు
- ఎన్డీఏ రైతు సంక్షేమ ప్రభుత్వం
- సమస్యలను అధిగమించి రైతులను ఆదుకుంటాం
- ఇరిగేషన్ మంత్రి నిమ్మల రామానాయుడు

**వినుకొండ, మహానాడు :**
ఐదేళ్ల వైసిపి పాలనలో జగన్ రెడ్డి రాష్ట్రంలోని ఇరిగేషన్ వ్యవస్థను విధ్వంసం చేసి రైతును నట్టేట ముంచాడని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. శ్రీశైలం వెళ్లి వస్తున్న మంత్రి మార్గమధ్యమైన చీకటిగలపాలెం అడ్డరోడ్డు వద్ద ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ఆధ్వర్యంలో రైతులు కలిశారు. ఈ సందర్భంగా ఆయన గుండ్లకమ్మ నదిని పరిశీలించారు. అనంతరం మంత్రి రామానాయుడు విలేకరులతో మాట్లాడుతూ...

### తట్ట మట్టి కూడా వేయలేదు

నీటిపారుదల శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన 45 రోజుల్లో తాను ఉత్తరాంధ్ర పెన్నా రాయలసీమ అన్నిచోట్ల నేటి ప్రాజెక్టులను పరిశీలించడం జరిగిందన్నారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో జగన్మోహన్ రెడ్డి తాగునీటి ప్రాజెక్టులపై దృష్టి పెట్టింది లేదని, సమస్యలు ఉన్నచోట కనీసం మరమ్మత్తులకు కూడా కాలువలపై ఒక తట్ట మట్టి వేసిన పాపాన పోలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కాలువలపై డోర్లు, షట్టర్లు, రోప్స్, పరికరాలకు కనీసం గ్రీస్ కూడా వేయించిన పాపాన పోలేదన్నారు. కాలువలు పరిశీలిస్తే చెట్లు ఏపుగా పెరిగి సాగు నీరు, త్రాగునీరు దిగువకు చేరే పరిస్థితి లేదన్నారు, ఇలా ఇరిగేషన్ వ్యవస్థను అస్తవ్యస్తం చేసి రైతులకు తీరని అన్యాయం చేశారని అన్నారు.

### 18 వేల కోట్ల బిల్లులు పెండింగ్

రాష్ట్రానికి నిధుల సమస్య అధికంగా ఉందని, ఐదేళ్ల జగన్ రెడ్డి పాలనలో 14 లక్షల కోట్ల అప్పుల ఆంధ్రప్రదేశ్‌గా మార్చాలని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇరిగేషన్ శాఖలో 18 వేల కోట్ల బిల్లులు పెండింగ్లో ఉన్నాయని, వాటిని అధిగమించే పనిలో ఉన్నామన్నారు. ఎన్డీఏ నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం వ్యవసాయాన్ని రైతులను కాపాడుకునేందుకు పనిచేస్తుందన్నారు. ఎటువంటి సవాల్ నైనా ఎదుర్కొని సమస్యను అధిగమిస్తామని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రంలో రైతు పక్షపాత ప్రభుత్వం కొనసాగుతుందని వివరించారు.

### 5 టీఎంసీల తాగునీరు

పల్నాడు జిల్లా ప్రజలు దాహార్తిని తీర్చాలని ఎమ్మెల్యే జివీ ఆంజనేయులు తమ దృష్టికి సమస్యను తీసుకురాగా సీఎం చంద్రబాబు నాయుడు సహకారంతో కృష్ణ రివర్ బోర్డుతో చర్చించి కుడికాలువకు 5 టీఎంసీల నీటిని త్రాగునీటి అవసరాలకు విడుదల చేయడం జరిగిందన్నారు. కృష్ణ డెల్టాకు, రైట్



కెనాల్ కు బాగుంది నీటి ప్రాధాన్యతపై రివ్యూ చేసి నీటి విడుదల కొనసాగిస్తున్నామని తెలిపారు.

### మెయిన్ కెనాల్ నుండి "తూము" అనుమతి

ఎమ్మెల్యే జీవి ఆంజనేయులు మాట్లాడుతూ పల్నాడు జిల్లా ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఎన్ఎస్పి కుడికాలువకు త్రాగునీరు విడుదలకై మంత్రి నిమ్మల రామానాయుడు చేసిన కృషి అభినందనీయమని అన్నారు. గుండ్లకమ్మ వాగుకు, ఈపూరు చెరువుకు నాగార్జునసాగర్ మెయిన్ కెనాల్ నుండి నీటి విడుదలపై "తూము" అనుమతి కల్పించాలని కోరారు. గతంలో వినకొండ మండలం కనుముల చెరువు, పెద్ద కంచర్ల చెరువులకు ఏ విధంగా ఎన్ఎస్పీ నుండి తూము అనుమతి ఇచ్చారో అదేవిధంగా అనుమతులు ఇప్పించాలని కోరారు.

గుండ్లకమ్మ పరివాహక ప్రాంతంలో అనేక గ్రామాల రక్షిత మంచినీటి పథకాలు,గిరిజన రేషన్షియల్ స్కూళ్లకు మంచినీటి పథకాలు ఉన్నాయని, వేసవి సమయంలో కుళ్ళకమ్మ ఎండిపోయి త్రాగునీరు లేక ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అలాగే 36 కిలోమీటర్లు ఉన్న గుండ్లకమ్మ నదిపై చెక్ డ్యాంల నిర్మాణం చేపట్టాలని కోరారు. ఈ ప్రాంత ప్రజలను ఆదుకునేందుకు మెయిన్ కెనాల్ నుండి తూము అనుమతి ఇవ్వవలసిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు. స్పందించిన మంత్రి రామానాయుడు మాట్లాడుతూ తప్పనిసరిగా తూము అనుమతులు కల్పిస్తామని, అంచనాల తయారుచేసే గుండ్లకమ్మపై చెక్ డ్యాములు నిర్మాణం చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

### సీఎం చంద్రబాబు నేడు శ్రీశైలం రాక..

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 1వ తేదీ గురువారం నేడు శ్రీశైలం రానున్నట్లు రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. శ్రీశైలం డ్యాం నుండి గేట్లు ఎత్తి నాగార్జునసాగర్ డ్యామ్ కు నీరు విడుదల చేయడంతో సీఎం చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా "జలహారతి" కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు, మాదినేని ఆంజనేయులు, ముత్తినేని ఏడుకొండలు ,మీసాల మురళీకృష్ణ , కర్నాటి వెంకటేశ్వర్ రెడ్డి ,మద్దుకురాం బ్రహ్మం,టిడిపి నాయకులు, నియోజకవర్గ రైతులు, ఎన్ ఎస్ పి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పనులు త్వరితగతిన పూర్తి చేయండి

- మంగళగిరి ఎయిమ్స్‌ను పరిశీలించిన కలెక్టర్

**గుంటూరు, మహానాడు:**
మంగళగిరిలోని అఖిల భారత వైద్య విజ్ఞాన సంస్థ (ఎయిమ్స్) కు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం తరుపున కల్పించాల్సిన మౌలిక సౌకర్యాల పనులు వెంటనే పూర్తి అయ్యేలా సంబంధిత శాఖల అధికారులు ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ ఆదేశించారు.
బుధవారం మంగళగిరిలోని అఖిల భారత వైద్య విజ్ఞాన సంస్థ (ఎయిమ్స్) లోని పరిపాలన భవనంలో జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ, ఎయిమ్స్ డైరక్టర్ మరియు సీఈఓ ప్రొఫసర్ మధభానందకర్, తెనాలి సబ్ కలెక్టర్ ప్రఖార్ జైన్ తో కలసి ఎయిమ్స్ లో కొనసాగుతున్న మౌలిక సౌకర్యాల పనులపై ఎయిమ్స్ అధికారులు, సంబంధిత శాఖల జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. ఎయిమ్స్ కు 4 ఎంఎల్డీ వాటర్ పైపులైను పనులు, ఎయిమ్స్ విస్తరణకు స్థలాల కేటాయింపు, మంగళగిరి వైపు రహదారి విస్తరణకు, పైపు లైను ఏర్పాటుకు అటవీశాఖ అనుమతులు, స్ట్రామ్ వాటర్ డ్రైయిన్ల నిర్మాణం, ప్రత్యామ్నాయ విద్యుత్ సరఫరా, ఎయిమ్స్ కు సీహెచ్ సీ, పీహెచ్ సీల బదలాయింపు తదితర పెండింగ్ అంశాలను ఎయిమ్స్ అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీకి వివరించారు.

### సమన్వయంతో పనిచేయండి

జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి మాట్లాడుతూ ఎయిమ్స్ కు 4 ఎం ఎల్ డీ వాటర్ పైపు లైను పనులు వెంటనే పూర్తి చేసేలా పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పనులు పూర్తి అయ్యే వరకు ప్రస్తుతం వాటర్ ట్యాంకుల ద్వారా అందిస్తున్న నీటికి అదనంగా మరింత ఎక్కువగా నీటిని అందించేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించాలని ఎంటీఎంసీ అధికారులకు సూచించారు. ఎయిమ్స్ విస్తరణకు కొలనుకొండలో ఉన్న భూములను పరిశీలించి 15 రోజుల్లో పూర్తి స్థాయిలో నివేదిక అందించాలని రెవెన్యూ, మున్సిపల్ అధికారులకు సూచించారు. మంగళగిరి వైపు రహదారి విస్తరణకు, పైపులైన్ల ఏర్పాటుకు అటవీశాఖ అనుమతులకు ఆర్ అండ్ బీ , పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ అధికారులు అటవీశాఖ అధికారులను సమన్వయం చేసుకుంటూ చర్యలు తీసుకోవాలన్నారు.

ఎయిమ్స్‌లో స్ట్రామ్ వాటర్ డ్రైయిన్ నిర్మాణ పనులు పూర్తి చేయాలని, అప్పటి వరకు తాత్కాలికంగా స్ట్రామ్ వాటర్ డ్రైన్ మళ్ళింపు పనులు ఆగస్టు 31 నాటికి పూర్తి చేయాలన్నారు. ప్రత్యామ్నాయ విద్యుత్ సరఫరా లైన్లు ఆగస్టు 31 నాటికి పూర్తి చేయాలన్నారు. ఎయిమ్స్ కేటాయించిన స్థలం బదలాయింపు ప్రక్రియ వారంలో పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని జిల్లా



రెవెన్యూ అధికారికి సూచించారు. వైద్య విద్యార్థుల శిక్షణ కోసం మంగళగిరి పరిసర ప్రాంతాల్లోని సీహెచ్ సీ , పీహెచ్ సీ లను కేటాయింపుకు సంబంధించి ప్రతిపాదనలను వెంటనే అందించాలని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారికి సూచించారు.
ఎయిమ్స్ కు సంబంధించిన అంశాలలో జిల్లా స్థాయిలో వాటిని వెంటనే పరిష్కరించటం జరుగుతుందని, రాష్ట్ర స్థాయికి సంబంధించినవి సంబంధిత శాఖల రాష్ట్ర ఉన్నతాధికారుల ద్వారా పరిష్కరించేలా నిరంతరం పర్యవేక్షించటం జరుగుతుందని ఎయిమ్స్ అధికారులకు తెలిపారు. సమావేశంలో చర్చించిన అంశాలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి పనుల పురోగతిపై పదిహేను రోజుల్లో సంబంధిత శాఖల అధికారులు పూర్తి వివరాలు అందించాలని ఆదేశించారు.

సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి పెద్ది రోజా, ఎయిమ్స్ అడ్మినిస్ట్రేషన్ డిప్యూటీ డైరెక్టర్ శశికాంత్, అకడమిక్ డీన్ డా. శ్రీమంత్ కుమార్ దాస్, సూపరిండెంట్ ఇంజనీరు ఎల్ టీ కల్నల్ రవిశంకర్ సిన్హా, మెడికల్ సూపరింటెండెంట్ డా.నటరాజ్ ఏఆర్, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారిణి డా.విజయలక్ష్మీ, మంగళగిరి, తాడేపల్లి నగరపాలక సంస్థ కమిషనర్ అలీమ్ బాషా, పబ్లిక్ హెల్త్ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీరు సుబ్బారెడ్డి, అర్ అండ్ బీ ఈఈ సమర్పణ రావు, డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ గిరిబాబు, డీఎఫ్ఓ ఎం శ్రీనివాస రెడ్డి, విద్యుత్, రెవెన్యూ, మున్సిపల్ అధికారలు పాల్గొన్నారు.

# రైతులను నిండా ముంచిన ప్రభుత్వం



ఏరు దాటే దాకా ఓడ మల్లన్న ఏరు దాటాక బోడి మల్లన్న. రోజుకో వాగ్దానాల మృత శిశువుని ప్రసవించే ప్రభుత్వానికి మంత్రులే... మంత్రసానులు. ముప్పై సంవత్సరాల కిందట అలిశెట్టి ప్రభాకర్ హెచ్చరించినట్లే.. ఇప్పటి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అక్షర రూపం దాలుస్తుంది. ఎన్నికల వాగ్దానాలను తుంగలో తొక్కేందుకు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సాధారణ బడ్జెట్‌ను ప్రవేశపెట్టకుండా తప్పించుకుంటున్నారు.

12 నెలల బడ్జెట్‌ను ప్రవేశపెట్టే ధైర్యం నాయుడుకు లేదు, ఎందుకంటే ఇది అమలుకాని ఎన్నికల వాగ్దానాలను బహిర్గతం చేస్తుంది. సాధారణ బడ్జెట్‌ను సమర్పిస్తే, అతను ఎన్నికల సమయంలో చేసిన వాగ్దానాలను సాధారణ బడ్జెట్‌లో చూపించాలి. ఆ సూపర్ సిక్స్ వాగ్దానాలు అమలుకు నోచుకోకుంటే ప్రజలు నోరు విప్పుతారని ఆయన అభిప్రాయపడ్డారు.

సూపర్ సిక్స్ పథకంలో అనేక వాగ్దానాలు ఉన్నాయి: 19 నుండి 50 సంవత్సరాల వయస్సు గల మహిళలకు 1500 నెలవారీ పెన్షన్, యువతకు 20 లక్షల ఉద్యోగాలు లేదా నెలవారీ 3000 నిరుద్యోగ భృతి, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం. ప్రతి ఇంటికి సంవత్సరానికి మూడు ఉచిత వంట గ్యాస్ సిలిండర్లు, పాఠశాలకు వెళ్లే ప్రతి బిడ్డకు సంవత్సరానికి రూ.15,000, ప్రతి రైతుకు రూ.20,000 వార్షిక ఆర్థిక సహాయం ఈ పథకం వాగ్దానం చేస్తుంది. ఈ హామీలు నెరవేరుతాయో లేదోనని ప్రజలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

నిరసనలను అడ్డుకునేందుకు ప్రజల్లో భయాందోళనలు రేకెత్తిస్తున్నాయని సీఎం భావిస్తున్నారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా రాష్ట్ర బడ్జెట్ సమర్పణ రెండు నెలలు ఆలస్యమవుతుందని ఇటీవల అసెంబ్లీలో సీఎం ప్రకటించారు. గత ప్రభుత్వం 8 జూలై 2023న విడుదల చేసిన ఖరీఫ్ 2022 రూ. 1117.21 కోట్లతో సహా గత 4 సంవత్సరాలుగా 7802.05 కోట్లు మంజూరు చేసింది. "డా. వైఎస్ఆర్ ఉచిత పంట బీమా" 2019 ఖరీఫ్ నుండి నవరత్నాలు పథకం కింద. కేవలం ఇ-క్రాప్ రిజిస్ట్రేషన్ ఆధారంగా నోటిఫైడ్ పంటల సార్వత్రిక కవరేజీని సాధించిన ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్.

నోటిఫైడ్ ప్రాంతాలలో నోటిఫైడ్ పంటలు పండించే రైతులందరూ, ఇ-క్రాప్ ద్వారా సంగ్రహించిన పంట వివరాలు మరియు విజయవంతమైన ఇ-కెవైసి తర్వాత పంట బీమా పథకం కింద కవరేజీకి అర్హులు. ఆంధ్రలోని రైతులు ఎలాంటి అదనపు శ్రమ లేకుండా, కఠినమైన సమయపాలనలు మరియు చెల్లింపులు లేకుండా ఇ-క్రాప్ రిజిస్ట్రేషన్ అన్ని నోటిఫైడ్ పంటల ఆధారంగా స్వయంచాలకంగా పంట బీమా కింద కవర్ చేయబడతారు.

ప్రస్తుత ప్రభుత్వానికి నిర్దిష్టమైన విధానం లేకపోవడంతో కాలయాపన చేస్తున్నారు. 2025లో ఉత్తమ పంటల బీమా పథకాన్ని తీసుకువస్తామని ప్రగల్భాలు పలుకుతున్నారు. వాతావరణ చక్రంలో సుదీర్ఘ పొడికాలం కారణంగా రాయలసీమమొత్తం ప్రాంతాన్ని తీవ్రమైన కరువు పరిస్థితులు పట్టుకున్నందున రాయలసీమ అపూర్వమైన సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. జూన్‌లో మినహా మరే నెలలోనూ సాధారణ వర్షపాతం నమోదు కాకపోవడంతో పరిస్థితి మరింత తీవ్రమైంది. రాయలసీమలోని ఎనిమిది జిల్లాల్లో ఐదు జిల్లాల్లో 30-జూన్-2024 మరియు 30-జూలై-2024 మధ్య వర్షపాతం తక్కువగా నమోదైంది. ఇది తీవ్రమైన కరువు పరిస్థితులకు దారితీసింది.

సాధారణ వర్షపాతం నమోదయ్యే మూడు జిల్లాలు కూడా ఇప్పుడు భూగర్భ జలాల నిల్వలు బాగా తగ్గిపోవడంతో ఇబ్బందులు పడుతున్నాయి సహజ వాతావరణ చక్రంలో సుదీర్ఘ పొడి కాలం కారణంగా దాదాపు మొత్తం ప్రాంతాన్ని తీవ్రమైన కరువు పరిస్థితులు ఉన్నందున రాయలసీమ సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. కరువు అనేది విపత్తు, అవపాతం లేకపోవడం వల్ల నీటి కొరత ఏర్పడుతుంది. ప్రస్తుత కరువు రైతులు, పశువులు బాధిత వర్గాల మొత్తం జీవనోపాధిని తీవ్రంగా ప్రభావితం చేసింది.


రాయలసీమ ఉత్తరాంధ్ర లో కరువు కాటకాలతో రైతులు అల్లాడిపోతున్నారు. ఈ జిల్లాలలో ప్రధాన పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. జూన్‌లో కొద్దిపాటి వర్షాలు కురిసినా, ఆ తర్వాత వర్షాలు కురవకపోవడంతో పంట ఎండిపోయే ప్రమాదం ఉండడంతో రైతులు నిరాశకు లోనవుతున్నారు. రైతులు వ్యవసాయ కార్యకలాపాలకు రుతుపవనాలపై ఎక్కువగా ఆధార పడుతున్నారు. సక్రమంగా లేదా సరిపోని వర్షపాతం వ్యవసాయ షెడ్యూల్‌లకు అంతరాయం కలిగిస్తుంది, పంటదిగుబడి ఆదాయాన్ని గణనీయంగా ప్రభావితం చేస్తుంది.

అదనంగా, విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు యంత్రాల వంటి వ్యవసాయ ఇన్‌పుట్‌ల ఖర్చులు పెరగడం రైతులకు మరింత ఆర్థిక సవాళ్లను విసిరింది. ఈ విపత్కర పరిస్థితి పై స్పందించిన రాష్ట్ర ప్రభుత్వం బాధిత రైతులను ఆదుకునేందుకు సహాయక చర్యలు ప్రారంభించాలి. రైతులకు ఇన్పుట్ సబ్సిడీ, ఇంట్రెస్ట్ సబ్వెన్షన్, ప్రాంప్ట్ రీ పేమెంట్ ఇన్సెంటివ్ ఇచ్చి సత్వరమే పంట భీమా పైకం రైతుల ఖాతాలల్లోకి వేసి ఆదుకోవాలి.

**- డా. ముచ్చుకోట సురేష్ బాబు**
**(అధ్యక్షుడు, ప్రజాసైన్స్ వేదిక)**

# కాంగ్రెస్ తప్పును సవరించి నిధులు ఇస్తున్న బిజెపి

**ఏపీ బీజేపీ ముఖ్య అధికారప్రతినిధి లంకా దినకర్**



**మంగళగిరి,మహానాడు:**
తల్లి కాంగ్రెస్ చక్రవ్యూహ కబంధ హస్తాలలో రాష్ట్రం నలిగింది, పిల్ల కాంగ్రెస్ చక్రబంధనంతో రాష్ట్రం రెక్కలు విరిగాయి. కాంగ్రెస్ పార్టీ అశాస్త్రీయంగా రాష్ట్ర విభజన చేయుటమే కాకుండా, ఏపీ పునర్విభజన చట్టాన్ని అస్తవ్యస్తంగా తయారు వెనుక జై రామ్ రమేష్, చిదంబరం ఉన్నారు.

పోలవరం చెల్లని చెక్కు చేద్దామని కాంగ్రెస్ భావిస్తే, ఏడు మండలాలు ఏపీలో కలిపి ఇప్పటి వరకు 15 వేల కోట్ల రూపాయల నిధులు ఇచ్చి, పోలవరం పూర్తి చేసే భాధ్యత కేంద్రానిదని బడ్జెట్ 2024 - 25 లో కేంద్ర ఆర్థిక మంత్రి చెప్పారు. విభజన అనంతరం రాష్ట్ర రాజధాని ఇంత గందరగోళం కావడానికి కారణం ఏపీ పునర్విభజన చట్టం సెక్షన్ 5, 6, 94 లో స్పష్టంగా రాజధాని నిర్మాణం కోసం సహాయంలో కేంద్ర ప్రభుత్వ పాత్ర పరిమితం చేశారు, కంటి తుడుపు కమిటి తప్ప స్పష్టంగా రాష్ట్రానికి ఏమి ఇవ్వాలో తెలుపకుండా బ్లాక్ చెక్ ఇచ్చారు.

ప్రధాని నరేంద్ర మోడీ నేతత్వంలోనికి కేంద్ర ప్రభుత్వం రాజధాని నిర్మాణానికి 2,500 కోట్లు నిధులతోపాటు అవసరమైన మౌలిక సదుపాయాలు ఔటర్ రింగ్ రోడ్డు, స్మార్ట్ సిటీ కోసం 3000 కోట్లు నిధులు, భూములిచ్చిన రైతులకు క్యాపిటల్ గెయిన్స్ నుండి మినహాయింపు విలువ 25 వేల కోట్లు పైమాటే, అమరావతి రైల్ లైన్ కోసం 2,500 కోట్లు ప్రకటన, దాదాపు 50 కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు నిర్మించడానికి అడుగులు వేసింది. బడ్జెట్ 2024 - 25 లో కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాజధాని నిర్మాణం కోసం 15000 కోట్ల రూపాయిలు మల్టీ ఏజెన్సీల ద్వారా అందిస్తామన్న ప్రభావం విలువ 50 నుండి 60 వేల కోట్ల వరకు ఉండే అవకాశం ఉంది. రాజధాని నిర్మాణం చెల్లని చెక్కు చెయ్యాలని తల్లి కాంగ్రెస్ చూస్తే, జరిగే పురోగతిని పిల్ల కాంగ్రెస్ అధోగతి పట్టించింది.

ఏపీ పునర్విభజన చట్టం షెడ్యూలు 13 లో పేర్కొన్న వివిధ రకాల మౌలిక సదుపాయాలు సాధ్యాసాధ్యాల మీద ఆధారపడి నిర్మించమన్నారే గాని నిర్దిష్టంగా ఏ ప్రాజెక్టును సానుకూల ధోరణితో పూర్తి చేసే విధంగా చట్టం తయారు చేయలేదు. రాష్ట్రానికి విభజన అనంతరం రెవిన్యూ లోటు ఉంటుందని తెలిసినా, మౌలిక సదుపాయాల కల్పనకు నిధులు అవసరమని తెలిసినా కనీస నగదు నిల్వను ఏపీ కి ఉంచకుండా వచ్చే ప్రభుత్వం మీద అనిశ్చితిని తోశారు.

రాష్ట్ర విభజన చట్టం అశాస్త్రీయంగా తయారు చేయడంలో జైరాం రమేష్ పాత్ర ఎప్పటికీ మర్చిపోలేము, ఇప్పుడు నరేంద్ర మోడీ గారి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం సహకరిస్తున్న మొసలి కన్నీరు కారుస్తున్నారు.

రాష్ట్రంలో పారిశ్రామిక ప్రగతి కోసం మూడు ప్రాంతాల్లో కారిడార్లు ఏర్పాటు చేస్తే, 2019 - 24 మధ్య వాటిని సరిగ్గా వినియోగించుకోలేని దుస్థితి, 2024 - 25 బడ్జెట్ లో కోపర్తి, ఓర్వకల్లు పారిశ్రామిక నోడ్లకు కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. బడ్జెట్ 2024 - 25 విశ్లేషణలో అబద్దాలతో రాష్ట్రాల మధ్య విభేదాలు సృష్టించే ప్రయత్నం బాగా చేశారు. ఏపి, బీహార్‌కు మాత్రమే కేటాయింపులు అంటూ కాంగ్రెస్ మిత్ర పక్షాలు కర్ణాటక, కేరళ, తమిళనాడు, యూపీ, మహారాష్ట్ర, పశ్చిమ బెంగాల్ నుండి తప్పుడు ప్రచారం చేశారు. అదే ఏపీ మరియు బీహార్ లోని కాంగ్రెస్ మిత్రపక్షాలు బడ్జెట్‌లో ఇక్కడేమీ కేంద్రం చేయలేదని విమర్శించాయి. కాంగ్రెస్, కమ్యూనిస్ట్, అప్, సమాజ్ వాదీ, రాష్ట్రీయ జనతాదళ్ వంటి I.N.D.I.A. ఎలైన్స్ పార్టీలు రాష్ట్రానికి ఒక్కో రకమైన ప్రచారం ఒకే అంశం పైన వేరు వేరుగా స్పందించడంలో అతి పెద్ద రాజకీయ చక్రవ్యూహ కుట్ర దాగి ఉంది.

బడ్జెట్ 2024-25లో కేటాయించడం జరిగింది. అలాగే 1.50 లక్షల కోట్ల రూపాయిలను రాష్ట్రాలకు మూలధన వ్యయం కోసం 50 సంవత్సరాల వడ్డీ లేని రుణాలను కేటా యించడం జరిగింది, దీంతో వచ్చే ప్రయోజనంతో రాష్ట్రాల కేటాయింపులు కలిపి మొత్తం 15 లక్షల కోట్ల మూలధన వ్యయం అయ్యే అవకాశం ఉంది. ఈ మొత్తం వ్యయం వల్ల ఆస్తుల కల్పనలో పాటు ఉపాధి అవకాశాలు మెరుగు పడతాయి... మరి ఈ వ్యయం కేటాయింపులు దేశంలోని అన్ని రాష్ట్రాలకు అందుతాయో లేక ఏపీ మరియు బీహార్ రాష్ట్రాలకు మాత్రమేనా అనే విషయం రాహుల్ గాంధీ మరియు ఇండి కూటమి సభ్యులే చెప్పాలి. కేంద్ర పనులలో వాటా మరియు గ్రాంట్ ఇన్ ఎయిడ్ క్రింద కేంద్ర ప్రాజెక్టులు మరియు పథకాల క్రింద బడ్జెట్ 2024 - 25 అన్ని రాష్ట్రాలకు కలిపి 22.90 లక్షల కోట్ల రూపాయిలకు కేంద్ర ప్రభుత్వం కేటాయించింది ... మరి ఈ వాటా నిధులు కేటాయింపులు దేశంలోని అన్ని రాష్ట్రాలకు అందుతాయో లేక ఏపీ మరియు బీహార్ రాష్ట్రాలకు మాత్రమేనా అనే విషయం రాహుల్ గాంధీ మరియు ఇండి కూటమి సభ్యులే చెప్పాలి.

రైల్వే మరియు జాతీయ రహదారుల శాఖలు వివిధ రాష్ట్రాల కోసం చేసిన బడ్జెట్ కేటాయింపులు ఉదాహరణగా చూస్తే కాంగ్రెస్ మరియు దాని మిత్రపక్షాలు చేసే తప్పుడు ప్రచారాలు పటాపంచలు అవుతాయి. ఒక్కసారి గడచిన పది సంవత్సరాల మోడీ పాలనలో రోడ్, రైల్, వైద్య కళాశాలలు, మౌలికసదుపాయల కల్పన ద్వారా జరిగిన అభివృద్ధి, పేదలకు కూడు, గూడు, విద్య, వైద్యం, ఆరోగ్యం లో జరిగిన సంక్షేమం అంతకుముందు పది సంవత్సరాలతో పోల్చి చూస్తే దేశ ప్రగతి ఎలా జరుగుతుందో అర్థం అవుతుంది.

మహాభారతంలో పాండవుల పైన కౌరవులు చక్రవ్యూహం పన్నారు, నేడు దేశ, రాష్ట్ర అభివృద్ధి ఆపడానికి తల్లి, పిల్ల కాంగ్రెస్ లు చక్రవ్యూహం పన్నాయి. సంతుష్టీకరణ రాజకీయాల కోసం నిత్యం హిందువులను శత్రువులుగా చూసే రాహుల్ గాంధీ మహాభారతం, చక్రవ్యూహం అంటూ కొత్త పల్లవి ఎత్తారు. కౌరవులను పాండవులుగా పార్లమెంట్ లో మభ్య పెట్టె ప్రయత్నం రాహుల్ గాంధీ చేశారు, ప్రజలకు కౌరవులు ఎవరో పాండవులు ఎవరో తెలుసు, మూడుసార్లు మోడీని ఎన్డీఏ కూటమి ప్రధానిగా ప్రజలు ఎన్నుకున్నారు.

ఏరోజు ప్రధాని నరేంద్ర మోడీ కానీ, బీజేపీ కానీ పాలనలో కుల, మత, జాతి, లింగ, ప్రాంత వివక్ష చూడకుండా అంత్యోదయ స్ఫూర్తితో సంక్షేమ మరియు అభివృద్ధి పథకాలు అమలు చేశారు. వికసిత భారత్ కోసం మోడీ గారు, వికసిత్ ఆంధ్ర కోసం చంద్రబాబు నాయుడు గారు పరితపిస్తున్నారు. రాహుల్ గాంధీ కులాలు, మతాలు, ప్రాంతాల విభేదాలు సృష్టించి దేశాన్ని చక్రవ్యూహంలో బిగించి సర్వనాశనం చెయ్యాలని చేస్తున్న కుట్రను బీజేపీ కమల వ్యూహం ( పాశుపతాస్త్రం)తో ఛేదిస్తుంది.

అలాగే, రాజధాని లేని రాష్ట్రంగా చేసి ఇరిగేషన్ ప్రాజెక్టులేవీ పూర్తి చేయకుండా గడచిన అయిదు సంవత్సరాలు జగన్ ఏపి ని విషవలయంలో నెట్టాడు, ఇప్పుడు వికసిత ఆంధ్ర సంకల్పాన్ని చెడగొట్టాలనే ప్రయత్నంలో ఉన్నాడు. కేవలం అధికారం కోసం దేశ మరియు రాష్ట్ర వికాసాన్ని నాశనం చెయ్యాలనే తల్లి మరియు పిల్ల కాంగ్రెస్ తపనను డబుల్ ఇంజన్ సర్కార్ నిలువరించి వికసిత భారత్‌లో వికసిత్ ఆంధ్రను భాగస్వామ్యం చేస్తుంది.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ | గురువారం 01, ఆగస్టు 2024




## 'విశ్వం' నుంచి జర్నీ ఆఫ్ విశ్వం

మాచో స్టార్ గోపీచంద్, స్టైలిష్ డైరెక్టర్ శ్రీను వైట్ల అప్ కమింగ్ మూవీ విశ్వం. ప్రస్తుతం ఈ ప్రాజెక్ట్ ప్రొడక్షన్ చివరి దశలో ఉంది. మేకర్స్- ది జర్నీ ఆఫ్ విశ్వం అనే వీడియోతో ప్రమోషన్స్ ని కిక్ స్టార్ట్ చేశారు. ఆడియన్స్ లో ఎక్సయిట్మెంట్ ని క్రియేట్ చేస్తూ సినిమాలో ఎలాంటి ఎలిమెంట్స్ ఉంటాయో తెలియజేసేలా ఈ వీడియోని అద్భుతంగా డిజైన్ చేశారు. వండర్ ఫుల్ విజువల్స్, డైనమిక్ అండ్ స్టైలిష్ కొరియోగ్రఫీ చేసిన యాక్షన్ సన్నివేశాలు ఈ వీడియోలో వున్నాయి. ప్రేక్షకులను అలరించే ఇంపార్టెంట్ హ్యూమర్ సీక్వెన్ వుంది. అలాగే ప్రేక్షకులని సీట్ ఎడ్జ్ లో ఉంచే ఆడ్రినలిన్-పంపింగ్ మూమెంట్స్ వున్నాయి. శ్రీను వైట్ల మార్క్ హ్యూమర్, యాక్షన్, కామెడీ ని అద్భుతంగా బ్యాలెన్స్ చేస్తోంది. ప్రమోషనల్ వీడియోలో ప్రజెంట్ చేసిన విధంగా సినిమా విజువల్ గా అద్భుతమైన లొకేషన్స్ చిత్రీకరించారు. గోపీచంద్ యాక్టింగ్, స్టైలిష్ ఇంటెన్స్ రెండిట్లో అదరగొడతారు. తన క్యారెక్టర్ లో హ్యూమర్ ఎలిమెంట్ వున్నాయి. కావ్యా థాపర్ లీడింగ్ లేడీ గా పరిచయమైయింది. మొత్తంమీద, ది జర్నీ ఆఫ్ విశ్వం అద్భుతమైన లోకేషన్స్, హై-ఆక్టేన్ యాక్షన్, హిలేరియస్ హ్యూమర్ తో ఆడియన్స్ ఆకట్టుకుంది. ఈ హై-వోల్టేజ్ యాక్షన్ ఎంటర్టైనర్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, వేణు దోనేపూడి చిత్రాలయం స్టూడియోస్పై టిజి విశ్వ ప్రసాద్ నిర్మిస్తున్నారు.

## 'డబుల్ ఇస్మార్ట్' డబ్బింగ్ కంప్లీట్ చేసిన రామ్

హైలీ యాంటిసిపేటెడ్ పాన్ ఇండియా మూవీ 'డబుల్ ఇస్మార్ట్' లో ఉస్తాద్ రామ్ పోతినేని, సంజయ్ దత్‌ల డైనమిక్ క్లాష్ ను పవర్ ఫుల్ గా ప్రెజెంట్స్ చేస్తున్నారు డాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాథ్. ఆగస్టు 15న ఈ మూవీ విడుదల కానుంది. బ్లాక్‌బస్టర్ ఇస్మార్ట్ శంకర్‌కి సీక్వెల్ గా వస్తున్న ఈ మూవీ డబుల్ ఇంటెన్స్, గ్రాండియర్ గా వుండబోతుంది. ఈ మూవీకి రామ్ పోతినేని తన డబ్బింగ్‌ను పూర్తి చేశారు. ఈ సందర్భంగా మేకర్స్ డబ్బింగ్ సెషన్ నుంచి వీడియోను విడుదల చేశారు. కొత్తగా రిలీజ్ చేసిన క్లిప్‌లో, రామ్ తన క్యారెక్టర్ మాస్ అప్పీల్‌ను హైలైట్ చేసే పవర్ ఫుల్, ఇంపాక్ట్ ఫుల్ డైలాగ్‌ను చెప్పారు. 'మామ... మాస్క్ ఉంటె నీకు దొంగోడు మాత్రమే కనపడతడు... మాస్క్ లేకుంటే నీకు మిలిడెడు కనపడతడు ..."అంటూ రామ్ చెప్పిన డైలాగ్ అదిరిపోయింది. ఈ డైలాగ్ మూవీలో రామ్ హై-ఆక్టేన్, లార్జర్ దేన్-లైఫ్ క్యారెక్టర్ ని అద్భుతంగా ప్రజెంట్ చేస్తోంది. ఈ పాన్-ఇండియా చిత్రంలో బాలీవుడ్ స్టార్ సంజయ్ దత్ పవర్ ఫుల్ పాత్రలో నటిస్తున్నారు. పాటలు, టీజర్ థంపింగ్ రెస్పాన్స్ తో సినిమాపై హ్యూజ్ బజ్ క్రియేట్ చేశాయి.





## 'మిస్టర్ బచ్చన్' నుంచి థర్డ్ రొమాంటిక్ మెలోడీ

మాస్ మహారాజా రవితేజ, మాస్ డైరెక్టర్ హరీష్ శంకర్ హైలీ యాంటిసిపేటెడ్ మూవీ 'మిస్టర్ బచ్చన్' పై ఎక్సయిట్మెంట్ పెరుగుతోంది. షోరీల్, మొదటి రెండు సింగిల్స్, టీజర్ థంపింగ్ రెస్పాన్స్ తో హ్యూజ్ బజ్ క్రియేట్ చేశాయి. మేకర్స్ ఇప్పుడు మూవీ థర్డ్ సింగిల్- జిక్కీకి సంబంధించిన అప్‌డేట్‌తో వచ్చారు. లేటెస్ట్ పోస్టర్ సూచించినట్లుగా, థర్డ్ సింగిల్ జిక్కి మెలోడియస్ రొమాంటిక్ నెంబర్. పోస్టర్ రవితేజ, భాగ్యశ్రీ బోర్స్ మెస్మరైజింగ్ కెమిస్ట్రీని ప్రజెంట్ చేస్తోంది. ఈ సాంగ్ వారి ఆన్-స్క్రీన్ రొమాన్స్‌కు సెలబ్రేషన్ గా మాగ్నటిక్ పెర్ఫార్మన్స్ తో మెలోడీని బ్లెండ్ చేసేలా ఉండబోతోంది. ఈ చిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టిజి విశ్వ ప్రసాద్ గ్రాండ్‌గా నిర్మిస్తున్నారు. సినిమాటోగ్రాఫర్ అయాంక బోస్ అద్భుతమైన విజువల్స్ అందిస్తున్నారు .బ్రహ్మ కడలి ప్రొడక్షన్ డిజైన్ టాప్ క్లాస్ లో వుండబోతోంది. ఈ చిత్రానికి ఉజ్వల్ కులకర్ణి ఎడిటర్. మిస్టర్ బచ్చన్ ఆగస్టు 15న విడుదల కానుంది.

## 'గేమ్ ఛేంజర్'లో కియారా

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, సెన్సేషనల్ డైరెక్టర్ శంకర్ కాంబినేషన్‌లో రూపొందుతోన్న భారీ బడ్జెట్ చిత్రం 'గేమ్ చేంజర్'. ఈ మూవీ మీద ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్, జీ స్టూడియోస్ బ్యానర్స్‌పై దిల్ రాజు, శిరీష్ నిర్మిస్తోన్న ఈ సినిమాలో కియారా అద్వాని హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఇప్పటికే వదిలిన పోస్టర్స్, 'జరగండి జరగండి..' సాంగ్, వస్తోన్న అప్డేట్లతో గేమ్ ఛేంజర్‌పై మరింత హైప్ ఏర్పడింది. క్రిస్మస్ సందర్భంగా భారీ బడ్జెట్ పాన్ ఇండియా చిత్రాన్ని వరల్డ్ వైడ్‌గా రిలీజ్ చేస్తున్నారు. తాజాగా జూలై 31న కియారా అద్వానీ పుట్టినరోజు ఈ సందర్భంగా గేమ్ ఛేంజర్ నుంచి ఆమె లుక్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు మేకర్స్. చూపు తిప్పుకోవటం కష్టం అనేంతంగా కియారా గ్లామర్ లుక్ అభిమానులు, సినీ ప్రేక్షకులను కట్టి పడేస్తోంది. వినయ విధేయ రామ చిత్రంలో జోడీగా మెప్పించిన రామ్ చరణ్, కియారా అద్వానీ.. గేమ్ ఛేంజర్‌లో అలరించటానికి రెడీ అయ్యారు. ఈ క్యూట్ పెయిర్ సందడిని సిల్వర్ స్క్రీన్‌పై చూడాలనే ఉత్సాహం అందరిలోనూ కనిపిస్తోంది.
రీసెంట్‌గానే గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ తన పాత్రకు సంబంధించిన చిత్రీకరణను పూర్తి చేసేశారు. డైరెక్టర్ శంకర్ మిగిలిన చిత్రాన్ని పూర్తి చేసే పనిలో ఉన్నారు.



## 'అలనాటి రామచంద్రుడు' హానెస్ట్ లవ్ స్టోరీ

యంగ్ అండ్ ట్యాలెంటెడ్ కృష్ణ వంశీ, మోక్ష లీడ్ రోల్స్ లో నటిస్తున్న లవ్ ఎంటర్ టైనర్ 'అలనాటి రామచంద్రుడు'. చిలుకూరి ఆకాష్ రెడ్డి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని హైనివా క్రియేషన్స్ బ్యానర్‌పై హైమావతి, శ్రీరామ్ జడపోలు నిర్మిస్తున్నారు. ఈ సినిమా ప్రమోషనల్ కంటెంట్‌కి చాలా మంచి రెస్పాన్స్ వచ్చింది. టాప్ ప్రొడక్షన్ & డిస్ట్రిబ్యూషన్ సంస్థ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ ఈ చిత్రాన్ని ఆగస్ట్ 2న గ్రాండ్ గా విడుదల చేయనుంది. ఈ నేపథ్యంలో మూవీ యూనిట్ ప్రీరిలీజ్ ప్రెస్ మీట్ ని నిర్వహించారు. హీరో కృష్ణ వంశీ మాట్లాడుతూ..అందరికీ నమస్కారం. హైమావతి, శ్రీరామ్ జగదీశ్, విక్రమ్, డైరెక్టర్ ఆకాష్‌కి చాలా థాంక్స్. నాపై నమ్మకం ఉంచిన డైరెక్టర్ గారికి చాలా థాంక్స్. దిల్ రాజు గారు చాలా సపోర్ట్ చేశారు. ఆయనకి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు. ఇందులో నా పాత్ర పేరు సిద్ధు. తను రామచంద్రుడు లాంటి వాడే. చాలా ఇంట్రోవర్ట్. చాలా మంచి ఎమోషనల్ కోర్ వున్న సినిమా ఇది. ఆకాష్ గారు చాలా హానెస్ట్ గా తీశారు. ఆగస్ట్ 2న సినిమా విడుదలౌతుంది.



తప్పకుండా మీరంతా ఆదరిస్తారని కోరుకుంటున్నాను' అన్నారు.

### ఫ్యామిలీ ఆడియెన్స్ కోసం

## "బడ్డీ" టికెట్ రేట్లు తగ్గించాం

అల్లు శిరీష్ హీరోగా నటిస్తున్న లేటెస్ట్ మూవీ "బడ్డీ". గాయత్రి భరద్వాజ్, ప్రిషా రాజేశ్ సింగ్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని స్టూడియో గ్రీన్ ఫిలింస్ బ్యానర్ పై కేఈ జ్ఞానవేల్ రాజా, అధన జ్ఞానవేల్ రాజా నిర్మిస్తున్నారు. శామ్ ఆంటోన్ దర్శకత్వం వహిస్తున్నారు. నేహ జ్ఞానవేల్ రాజా కో ప్రొడ్యూసర్ గా వ్యవహరిస్తున్నారు. అడ్వెంచరస్ యాక్షన్ ఎంటర్ టైనర్ గా ఈ సినిమా తెరకెక్కింది. ఆగస్టు 2న "బడ్డీ" సినిమా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ రోజు "బడ్డీ" ప్రీ రిలీజ్ ప్రెస్ మీట్ ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దర్శకుడు శామ్ ఆంటోన్ మాట్లాడుతూ - "బడ్డీ" సినిమా ఆగస్టు 2న థియేటర్స్ లోకి వస్తోంది. ఈ సినిమా రిలీజ్ కు సంబంధించిన పనులన్నీ పూర్తయ్యాయి. మేము చేసే మూవీస్ కు మీడియా సపోర్ట్ ఎంత అవసరమో నాకు తెలుసు. మీ సపోర్ట్ మాకు కావాలి. నేను చేసిన ప్రతి మూవీ నిర్మాతను సంతృప్తి పరిచింది. "బడ్డీ" విషయంలో కూడా మా ప్రొడ్యూసర్ హ్యాపీగా ఉన్నారు. మా టీమ్ కూడా హ్యాపీగా ఉన్నారు. సినిమా సాధించబోయే సక్సెస్ తో పాటు నాకు ఇలా మా టీమ్ సంతోషంగా ఉండటమే కావాలి. "బడ్డీ"ని థియేటర్స్ లో చూస్తారని ఆశిస్తున్నా అన్నారు.




Published by **Bodepudi Venkata Subbarao Managing Director** on behalf of Mahanadu Media pvt ltd. **Editor: Marthi Subrahmanyam** Phone: 9705311144